


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శనివారం, 10 జనవరి 2026

పేజీలు 21


## అసాంఘిక కార్యకలాపాలకు
# పాల్పడితే పీచమనుస్తాం..

తాడిపత్రి పట్టణ సీఐ ఆరోహణరావు అల్టిమేటం..

మట్కా.. పేకాట.. గాంజా.. ఈవ్ టీజింగ్ పై ఉక్కుపాదం..

ఎంతటి వారైనా పద్ధతి మార్చుకోకపోతే పట్టణ బహిష్కరణ తప్పదు..



తాడిపత్రి మేజర్ న్యూస్

తాడిపత్రి పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారి పీచమనుస్తామని పట్టణ సీఐ ఆరోహణరావు స్పష్టం చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

04



## అధిక చార్జీల వసూలుపై
# ప్రైవేటు బస్సులకు

ఉప రవాణా కమిషనర్ హెచ్చరిక...

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో ఉప రవాణా కమిషనర్ వీర్రాజు ఆధ్వర్యంలో, జిల్లాలో గల ప్రైవేట్ ట్రావెల్ బస్సుల యజమానులతో సమావేశం. ఈ సమావేశంలో ఉప రవాణా కమిషనర్ వీర్రాజు మాట్లాడుతూ..ఈ సమావేశంలో సంక్రాంతి పండుగ సందర్భంగా వచ్చే అధిక డిమాండ్ నేపథ్యంలో అధిక ధరలు వసూలు చేయరాదని ఆదేశించారు. ఏపీఎస్ఆర్టీసీ నిర్దేశించిన ధరల కంటే 50 శాతం మాత్రమే గరిష్టంగా వసూలు చేసే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగినది. ప్రైవేట్ యజమానులు నిర్దేశించిన ధరల వివరాలను అభి బస్, రెడ్ బస్ వంటి యాప్ ల ద్వారా రవాణా శాఖ నిరంతరము పర్యవేక్షిస్తుందని, అధిక ధరలు నిర్దేశించిన ప్రైవేట్ బస్సు యాజమాన్యాలపై తగిన చర్యలు తీసుకోబడతాయని ఉప రవాణా కమిషనర్ తెలియజేశారు. కొత్తగా రిజిస్ట్రేషన్ కొరకు లేదా ట్రాన్సాక్షన్ చేసుకునే ట్రాన్స్పోర్ట్ వాహనాలకు వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ డివైస్లను అమర్చుకోవాలని తెలియజేయడం జరిగింది. అధిక ధరలు వసూలు చేసే బస్సు యజమానులపై రవాణా శాఖ దాడులు నిర్వహించి కేసులు పెడతామని తెలియజేశారు.ఈ సమావేశంలో ప్రాంతీయ రవాణా అధికారి సురేష్ నాయుడు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, బస్సు యజమానులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై దృష్టి సారించండి

ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యే సింధూర రెడ్డి

08

## ప్రారంభమైన మెగా సంక్రాంతి సందడి

చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవికుమార్ ఆధ్వర్యంలో మొదటి టికెట్ వేలం పాట..

08



## ప్రజా దర్బార్ కార్యక్రమంలో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే శ్రావణి శ్రీ

శింగనమల, మేజర్ న్యూస్ :

శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు.నియోజకవర్గ ప్రజల నుండి నేరుగా వారి సమస్యలను తెలుసుకొని అర్జీలను స్వీకరించారు.సమస్యలు వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నియోజవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రజా,రైతు సమస్యలు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలియజేశారు.గ్రామాలలో తాగునీటి సమస్యలేకుండా చూసుకోవడంతో పాటు రహదారుల నిర్మాణం కూడా చేపడతామని తెలియజేశారు.గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలియజేశారు.

## గ్రామానికి రోడ్డు
# సౌకర్యం అవసరం



**గుంతలులేని రోడ్లు నిర్మాణం కొరకు ప్రత్యేక చొరవ**

**రహదారి నిర్మాణం పనులకు భూమి పూజ**

**రూ.5.27 కోట్ల వ్యయంతో రహదారి పనులు**

**ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**

గాండ్లపెంట, మేజర్ న్యూస్:- మండలంలోని రెక్కమాను నుండి వెలిచెలమల వరకు తారురోడ్డు పనులకు, అనంతరం మండల కేంద్రంలో ఆర్డీటీ కార్యాలయంలో వద్ద సీసీ రోడ్డు నిర్మాణంకై శుక్రవారం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రూ.3 కోట్ల వ్యయంతో రెక్కమాను నుంచి వెలిచలమల వరకు ఆర్ అండ్ బి అధికారులు చేపట్టనున్న రహదారి నిర్మాణం పనులకు భూమి పూజ అనంతరం రెక్కమాను గ్రామంలో ఏర్పాటు చేసిన సిమెంట్ రోడ్డు పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం మండల కేంద్రంలోని కదిరి రాయచోటి రోడ్డుమార్గంలోని ఆర్డిటి కార్యాలయం వద్ద 2.7 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శిలాఫలకాన్ని కొబ్బరికాయలు కొట్టి,భూమి పూజ చేసి ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కు కాంట్రాక్టర్ కృష్ణమోహన్ నాయుడు, ఆర్ అండ్‌బి అధికారులు దుశ్యాలువ కప్పి పూలమాలలతో ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు.

**ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు అదనపు భవనాలు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో ఆరోగ్య కేంద్రం వైద్యులు మహేశ్వర మారుతి సిబ్బంది పాల్గొన్నారు.

03

## ఆలయ పునర్నిర్మాణ పనులను చేపట్టండి..

**దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీకి ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి**



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం పట్టణంలో వెలిసిన ప్రసిద్ధ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రహరి, ఇతర పునర్నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయించాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీకి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. విజయవాడలో శుక్రవారం సాయంత్రం ఆయన ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ హరి జవహర్ లాల్ ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలోనే అత్యంత ప్రాచీనమైన ఆలయాలలో ఒకటిగా ఖ్యాతి గడించిన ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని మన రాష్ట్ర ప్రజలే కాక, ఇతర రాష్ట్రాల భక్తులు కూడా వచ్చి స్వామి వారిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారనీ వివరించారు. ఆలయ ప్రాకార నిర్మాణం కోసం గతంలో తిరుమల తిరుపతి దేవస్థానం రూ.2.65కోట్లు మంజూరు చేసిందన్నారు. ఈ మేరకు 2024 జూన్ లో కాంట్రాక్టరుతో ఒప్పందం కుదిరిందన్నారు. ఇప్పటి వరకు ఫౌండేషన్, రెండు వరుసల ప్రాకారం పనులతో కలిపి సుమారు 40 శాతం పనులు పూర్తి అయ్యాయని వివరించారు. అయితే "శ్రీ వాణి పథకం" కింద గతంలో

మిగతా 3లో

## యాడికి మండలంలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు(పీఎస్పీ) క్షేత్రస్థాయి పరిశీలన



యాడికి, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రూప్ల నాయక్ వారు యాడికి మండలం కమలపాడు మరియు కుందనకోట గ్రామాల్లో గల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు(పీఎస్పీ) క్షేత్రస్థాయి పరిశీలన చేసి, యాడికి తహసిల్దార్ ఆదేశాలు మేరకు సర్వే పనులు మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం నందు ఏపీ జెన్కో డిఈలు ఆంజనేయులు, రవికుమార్, మండల సర్వేయర్ శేష సాయి మరియు గ్రామ సర్వేయర్ మౌలాలి, చంద్ర, సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పట్టాభి రామస్వామి బ్రహ్మోత్సవాలకు రూ.10,116లు విరాళం



శెట్టూరు, మేజర్ న్యూస్ : శ్రీ పట్టాభి రామస్వామి బ్రహ్మోత్సవాలకు మార్కెట్ యార్డు డైరెక్టర్ కుబేర యాదవ్ రూ.10,116లు సమర్పించారు. వీరికి శ్రీ పట్టాభి రామస్వామి సంపూర్ణ అనుగ్రహం కలగాలని దేవాలయం కమిటీ తరుపున ప్రార్థిస్తున్నామన్నారు.

## సన్రైజర్ పాఠశాలలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు... పాల్గొన్న ఎస్ఐ శివ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండల కేంద్రంలో సన్ రైజర్స్ స్కూల్ నందు నిర్వహించిన సంక్రాంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా ఎస్ఐ శివ రహదారి భద్రత నియమాలు వివరించడం జరిగింది. సన్ రైజర్స్ స్కూల్ నందు నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన 5 మంది మహిళల భర్తలకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా హెల్మెట్స్ అందచేసి రహదారి భద్రత నియమాలు వివరించడం జరిగింది. వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మద్యం సేవించి వాహనం నడపకండి, వేగ పరిమితిని పాటించండి, సీట్‌బెల్ట్ / హెల్మెట్ తప్పనిసరి, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి, మైనర్లకు వాహనం ఇవ్వకూడదన్నారు. ఈ కార్యక్రమంలో సన్రైజర్ పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంక్రాంతి పండుగ విశిష్టతను, రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు ఇంటికి చేరే సందర్భంలో సంక్రాంతి పండుగ జరుపుకుంటామని అదేవిధంగా రైతులకు వ్యవసాయంలో సహాయకారిగా ఉండే పశుసంపద ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో భాగంగానే విద్యార్థిని విద్యార్థులు తెలుగు తనం ఉట్టిపడేటట్టు ఉండే వారి వేషధారణ కార్యక్రమానికి మరింత శోభను తీసుకొచ్చింది. అదేవిధంగా రంగురంగుల ముగ్గులు రంగులు హరివిల్లు లాగా పాఠశాల ఆవరణం అలరించాయి. ఈ పండుగ వాతావరణం పాఠశాల ఆవరణలో కోలాహలాన్ని సంతోషాన్ని ఆనందోత్సాహాలను నింపింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వేముల శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయురాలు సుమ శ్రీనివాసులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని ఆనందోత్సవాలతో కార్యక్రమాన్ని ముగించారు.

# బెలుగుప్పలో సాధారణ మండల సర్వసభ్య సమావేశం

### పాల్గొన్న ఎంపీపీ అధికారులు నాయకులు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం ఎంపీపీ పెద్దన్న అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు పలు శాఖ అధికారులు మాట్లాడుతూ వేసవికాలం దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటామన్నారు. మండల వ్యాప్తంగా 14 టాయిలెట్లు మంజూరు, చేస్తారని, ఒక్కోదానికి మూడు లక్షలు నిధులు మంజూరు చేశారన్నారు. అలాగే మండల వ్యాప్తంగా ఖరీఫ్ లో రైతులు సాగుచేసిన కంది పంటను 17800 ఎకరాలు ఈ క్రాప్ నమోదు చేస్తున్నామని, రబీ సాగులో మండల వ్యాప్తంగా 38 25 ఎకరాలను ఈ క్రాప్ నమోదు చేశామన్నారు, మిగిలిన పప్పుశనగ ఈ క్రాప్ ను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు, మండలానికి 108 కొత్త వాహనం అందుబాటులోకి వచ్చిందని, పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయిందని, అల్ట్రా సౌండ్ మెషిన్ వచ్చి సంవత్సరం అయిందని గైకాల లిస్ట్ డాక్టర్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. మండలంలోని అంగన్వాడి సెంటర్లకు సొంత భవనాలు ఉండాలి అని మంత్రి చెప్పిన విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. అలాగే గత వైసిపి ప్రభుత్వంలో అంగన్వాడి సెంటర్లకు వచ్చిన ఐరన్ ఇతర సామాన్లు ప్రైవేట్ వ్యక్తులు దగ్గర ఉన్నాయని వాటిని స్వాధీనం చేసుకోవాలన్నారు. మండలంలో రమనేపల్లి గ్రామం వద్ద సుందరంగా నగరవనం తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని నాయకులు అధికారులకు తెలిపారు. ఫారెస్ట్ సమీపంలో గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్ల నుంచి అప్రూవల్ తీసుకొని రమనే పల్లి ఫారెస్ట్ సుందరంగా తయారుచేసి నగరవనము నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తో తెలిపి వీటికి నిధులను మంజూరు చేయిస్తామని నాయకులు తెలిపారు. స్త్రీ శక్తి లో నిలబడిన రుణాలు 36 లక్షలు రికవరీ చేశామని త్వరలోనే స్త్రీ శక్తి రుణాలు 8 కోట్లు మంజూరు అవుతాయని తెలిపారు. మండలంలోని రీ సర్వే ప్రారంభమైందని, రెండు గ్రామాల్లో పూర్తి కావడంతో మంత్రి కేశవ్




ఆధ్వర్యంలో పాసు పుస్తకాలను పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, రెండు గ్రామాల్లో దాదాపు పాస్ పుస్తకాలు పంపిణీ పూర్తయిందని పాస్ పుస్తకాలు సర్వేలో సమస్యలున్న తెలపాలని, కుటుంబ పెద్ద చనిపోతే పాస్ పుస్తకాన్ని కుటుంబంలో సభ్యులకి ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మార్వో తెలిపారు. సచివాలయ సిబ్బంది విధులకు సక్రమంగా హాజరై ప్రజల సమస్యలు తీర్చాలని తెలిపారు. సర్పంచులకు ఎంపీటీసీలకు ఎంపీపీ లకు ఐదు సంవత్సరాలే కాల పరిమితి ఉంటుందని, కానీ ఉద్యోగస్తులకు 40 సంవత్సరాలు వరకు అవకాశం ఉంటుందని మేము ప్రజలకు ఐదు సంవత్సరాలే సేవలు చేస్తామని, మీరు 40 సంవత్సరాలు ప్రజలకు సేవ చేసే అవకాశం ఉంటుందని నాయకులు తెలిపారు. ఉద్యోగస్తులకు కార్యాలయంలో గాని, ఉద్యోగ విషయంలో గాని ఏమైనా సమస్యలు ఉన్న నాయకులకు తెలిపినచో, మంత్రి గారికి చెప్పి సమస్యలు తీర్చే విధంగా చర్యలు తీసుకుంటామని, అధికారులు గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని, అప్పుడే గ్రామాలు, మండలాలు, నియోజవర్గాలు అభివృద్ధి బాట పడతాయన్నారు. ఫైబర్ నెట్ సమస్య సచివాలయంలో ఉందని, ఫైబర్ నెట్ కు కనెక్షన్ ఇప్పిస్తే సమస్య తీరుతుందని అధికారులకు నాయకులకు సిబ్బంది తెలిపారు, అధికారులు నాయకులు, నెలలోపు ఫైబర్ కనెక్షన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో టీ. లక్ష్మనారాయణ డిప్యూటీ ఎంపీడీవో ఏకాంబరేశ్వరయ్య, టిడిపి నాయకులు ప్రసాద్, మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, ఏవో కృష్ణా నాయక్, ఏవో పృథ్వి సాగర్, వైస్ ఎంపీపీ పుష్పావతి, ఏవో పృథ్వి సాగర్, ఆర్డబ్ల్యూఎస్ హర్షవర్ధన్ రెడ్డి, హౌసింగ్ ఏఈ గోపీచంద్ నాయక్, వెంకటరమణ, విద్యాశాఖ అధికారి హరికృష్ణ, ఏపీవో మురళీకృష్ణ సర్పంచులు రామిరెడ్డి, సాలిబాయి ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు భోజనాలు



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం అమ్మ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రతినెల 9వ తేదీన చెకప్ ల కోసం వస్తున్న గర్భిణీ స్త్రీలకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కుడేరు సిఐ రాజు రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ ప్రసాద్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐ రాజు మరియు రీ సర్వే డిప్యూటీ తాసిల్దారు ప్రసాద్ మాట్లాడుతూ... ఈ విధంగా గర్భిణీ స్త్రీలకు భోజనాలు పెట్టడం చాలా మంచి కార్యక్రమం అని అమ్మ హెల్పింగ్ హాండ్స్ సంస్థకు ఏమి సహాయ సహకారాలు కావాలి అన్న మేము తోడుగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇందుకు గాను అమ్మ హెల్పింగ్ హ్యాండ్ సంస్థ సభ్యులు సీఐ రాజు కు, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ కూ ధన్యవాదాలు తెలిపారు. అలాగే గర్భిణీ స్త్రీలు సంస్థ సభ్యులకు కడుపునిండా అన్నం పెట్టినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి ఉషారాణి మరియు అమ్మ హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## శ్రీరాధాస్వామి స్కూల్లో సంక్రాంతి సంబరాలు. పంచకట్టులో విద్యార్థులు, పిల్లలు



కుందుర్పి (మేజర్ న్యూస్) మండల కేంద్రశీలో శ్రీరాధా స్వామి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శుక్రవారం ముందుగా సంక్రాంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. హిందూ సంప్రదాయంగా నిర్వహించే సంక్రాంతిపండుగ ఈనెల14వ ప్రారంభం కానుంది. శనివారం నుండి సంక్రాంతి సెలవులు ప్రారంభం కావడంతోచివరి శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీలరాజు అధ్యక్షతన సంక్రాంతిసంబరాలు ఘనంగా ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా పాఠశాలను రంగురంగుల పూలతో కొబ్బరి ఆకులతో అందంగా అలంకరించారు. అంగరంగ వైభవంగాజరిగిన కార్యక్రమంలో తెలుగుతనాన్ని ఉట్టిపడేలా బాలికలందరును చీరకట్టు వస్త్రాదారనిలలోను, బాలురు పంచకట్టులో రావటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రంగు రంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి హరిదాసు సంకీర్తనతో అలరింపజేశారు. అనంతరం పెద్దఎత్తున భోగి మంటలు వేసి మంటలు చుట్టూవిద్యార్థులు ఉపాధ్యాయులు తిరుగుతూ ఉత్సాహంగా ఉల్లాసంగా సంక్రాంతిని జరుపుకున్నారు అనంతరం పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు భోగిపళ్ళుపోసి పండుగ చేసుకొన్నారు. ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లా డుతూ మనం జరుపుకొనే అత్యంత ముఖ్యమైన పండుగలో సంక్రాంతి అని పండుగ ప్రత్యేకతను పిల్లలకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రంగనాయకులు, హనుమంత రాయుడు,దిలీప్ కుమార్, యామిని, ఉమాదేవి, తేజస్విని, హరిత, ప్రతిభ,మౌనిక,వీరాదేవి,మీనాక్ష, కేరళ ఉపాధ్యాయులు ప్రణీతాడయల్, షేని డయల్ సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్భవతులు తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలి

### వైద్యాధికారి డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : గర్భవతులు తరచూ వైద్య పరీక్షలు చేయించుకుని, అవసరమైన మందులు వినియోగిస్తే, సురక్షతమైన ప్రసవంతో పాటు తల్లి శిశువు సంపూర్ణమైన ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని వైద్యాధికారి డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి తెలిపారు. వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వైద్యాధికారి డాక్టర్ తేజస్వి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ తేజస్వి తొలుత ఐరిస్క్ గర్భవతులను గుర్తించి గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి రక్త శాతం, బిపి పరీక్షలు చేశారు. అనంతరం గర్భవతులకు ఆరోగ్య విషయాలు, పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి సురక్షత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల 9వ గర్భిణీలందరికి ఉచితంగా సమగ్రమైన, నాణ్యమైన, ప్రసవ సంరక్షణ అందించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మదేవి, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్లు సుశీలమ్మ, నాగ శంకర్, హెల్త్ అసిస్టెంట్లు నాగరాజు, సంపత్ కుమార్, సీనియర్ ఏఎన్ఎం భ్రమరాంబ, ఏఎన్ఎం జ్యోతి, లక్ష్మ, భారతి, పద్మావతి, కోమలాదేవి, జయమ్మ, అరుణ జ్యోతి, వరలక్ష్మ, లక్ష్మకాంతమ్మ, ఎం ఎల్ హెచ్ పి లు సుధా మాధురి, రాజేశ్వరి, భారతి, లక్ష్మకాంతమ్మ, అనురాధ, బాల చౌడేశ్వరి, అమృత, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.





# పివికెకె ఐటీ పాలిటెక్నిక్ లో వైభవంగా సంక్రాంతి సంబరాలు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురము పివికెకె పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ పద్ధతిలో సంక్రాంతి పండుగను జరుపుకుంటూ, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో కళాశాల ప్రాంగణాన్ని పండుగ వాతావరణంతో నింపారు. ఈ వేడుకలలో భాగంగా ముగ్గుల పోటీలు, భోగి మంటలు, పిండి వంటకాల తయారీ, గాలిపటాలు, గ్రామీణ ఆటలు, సాంప్రదాయ నృత్యాలు తదితర కార్యక్రమాలను విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన, శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా. పల్లె వెంకట కృష్ణ కిషోర్ మాట్లాడుతూ.. నేటి యువత భారతీయ సంప్రదాయాలను మరచిపోకుండా పండుగల ప్రాముఖ్యతను గుర్తించి, వాటిని ఆచరణలో పెట్టాలని సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఐక్యత, సాంస్కృతిక విలువలు పెంపొందించడానికి దోహదపడతాయని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.యన్.యస్ వైభవ్ మాట్లాడుతూ.. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇటువంటి పండుగ వేడుకలు విద్యార్థుల మానసిక ఉల్లాసాన్ని పెంచి, విద్యాభ్యాసంలో మరింత ఉత్తమ ఫలితాలు సాధించేందుకు దోహదపడతాయని తెలిపారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంక్రాంతి వేడుకలను విజయవంతం గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధి కే. శ్రీకాంత్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మేనేజర్ బి.అనురాగ్ రెడ్డి , ఇ.సి. ఇ. విభాగాదిపతురాలు రోజా , ఉపాధ్యా యులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

# కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి - అధికారులు, నాయకులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వెంకటాద్రి పల్లి గ్రామం నందు నాఫెడ్ వారి ఆధ్వర్యంలో కందులు కొనుగోలు కేంద్రాన్ని మండల తహసిల్దార్ అనిల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్, నాఫెడ్ సిబ్బంది మరియు మండల కన్వీనర్ సునీల్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్ మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నాఫెడ్ మరియు మార్క్ఫెడ్ వారి సహకారంతో రైతుల నుండి కనీస మద్దతు ధరపై కందులను రూ.8000లకు కొనడం జరుగుతుందని తెలిపారు. మార్క్ఫెడ్ వారికి విక్రయించడం కొరకు రైతులు ఖచ్చితంగా వారి గ్రామానికి సంబంధించిన రైతు సేవ కేంద్రాల నందు పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. నాఫెడ్ వారికైతే కందులు కొనుగోలు కేంద్రం నందు పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. మార్క్ఫెడ్ ద్వారా అయితే ఎకరానికి గరిష్టంగా నాలుగు క్వింటాళ్లు మరియు నాఫెడ్ ద్వారా అయితే ఎకరానికి గరిష్టంగా 5 క్వింటాలను కొనుగోలు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిర్పి గ్రామ సర్పంచ్ భూపతి, మండల నాయకులు సునీల్, మురళి, జయరాములు, ఎర్రిస్వామి వీఆర్వో ఈశ్వర్ రెడ్డి, టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఈ పంట నమోదు వేగవంతం చేయాలి

## ఏడిఏ ఎస్ సత్యనారాయణ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఉరవకొండ వ్యవసాయ డివిజన్ పరిధిలోని రైతు సేవా కేంద్రం సిబ్బంది ఎలాం టి అలసత్వం ప్రదర్శిం చకుండా ఈ పంట నమోదు వేగవంతం చేయాలని ఏడిఏ ఎస్ సత్యనారాయణ సూచించారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని చిన్న ముష్టూర్, బూదగవి, చీకల గురికి గ్రామాల్లో ఈ పంట నమోదు కార్యక్రమాన్ని ఏడిఏ ఎస్ సత్యనారాయణ క్షత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ రబీ సీజన్లో భాగంగా ఉరవకొండ సబ్ డివిజన్ పరిధిలో 2.33,688 ఎకరాల్లో పలు రకాల పంటలను రైతులు సాగి చేసినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం రైతు సేవ కేంద్రం సిబ్బంది 8,951ఎకరాల్లో ఈ పంట నమోదు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఈ దఫా సీజన్లో ప్రభుత్వం నవీకరిం చిన ఈ పంట యాప్ లో రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. రైతు ఆన్లైన్ ద్వారా పంట నమోదు వివరాలు పరిశీలనతో పాటు ఫిర్యాదు చేసుకునే అవకాశం ఉన్నట్లు తెలిపారు. పంట వివరాల నమోదుకు ముందు, నమోదు రోజు, నమోదు తర్వాత ధ్రువీకరణతో సమాచారం రైతు మొబైల్ నెంబర్ కు ఎస్ఎంఎస్ ద్వారా పంపుతున్నట్లు చెప్పారు. పంట సాగు చిత్రాలను ఏఐ ద్వారా విశ్లేషణ జరుగుతుందన్నారు. వ్యవసాయ సిబ్బంది రైతులకు ఈ పంట యాప్ వలన కలిగే ప్రయోజనాలను రైతులకు అవగాహన కల్పించి, ఈ పంట నమోదు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏఈఓ భరత్ రాజు, ఆర్ ఎస్ కే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# 7 నెలల బిడ్డతో భర్త ఇంటి ఎదుట భార్య ఆందోళన!!

## అనంతపురంలో కలకలం రేపిన రాజహంస అపార్ట్మెంట్ ఘటన!!



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ అనంతపురం నగరంలో హృదయాన్ని కదిలించే సంఘటన చోటుచేసుకుంది. భర్త తనను ఇంట్లోకి రానివ్వడంలేదంటూ, ఏడునెలల పసిబిడ్డను ఎత్తుకుని మహిళ ఆందోళనకు దిగిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే : రెండేళ్ల క్రితం ఫ్రీలాన్సర్ ఉద్యోగిగా పని చేస్తున్న సాగర్తో రాణికి వివాహం జరిగింది. రాణి ప్రస్తుతం వ్యవసాయశాఖలో ఉద్యోగిగా పని చేస్తున్నారు. వివాహానంతరం దంపతులు ఆనందంగా జీవించారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ప్రసవం నిమిత్తం ఎనిమిది నెలల క్రితం రాణి పుట్టింటికి వెళ్లింది. అక్కడే బిడ్డకు జన్మనిచ్చిన రాణి, పసిబిడ్డతో కలిసి భర్త ఇంటికి వచ్చేసరికి అనూహ్య పరిణామం ఎదురైంది. భర్త సాగర్తో పాటు అతని తల్లిదండ్రులు ఇంట్లోకి రానివ్వకుండా అడ్డుకున్నారని రాణి ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో న్యాయం కావాలంటూ రాణి తన ఏడునెలల బిడ్డతో అనంతపురంలోని రాజహంస అపార్ట్మెంట్ ఎదుట నిరసనకు దిగింది. “నా భర్త నాకు కావాలి.. నా బిడ్డకు తండ్రి కావాలి” అంటూ రాణి కన్నీటితో చేసిన వేడుకోలు అక్కడున్న వారిని కలచివేసింది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రాణి, ఆమె కుటుంబ సభ్యులు, అలాగే సాగర్ కుటుంబంతో చర్చలు జరిపారు. సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన కుటుంబ విలువలు, మహిళా హక్కులపై చర్చకు దారితీసింది. ఏడునెలల బిడ్డతో తల్లి రోడ్డెక్కాల్సిన పరిస్థితి రావడం సమాజానికి అద్దంపడుతోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# పోషక విలువలపై గర్భవతులకు అవగాహన

## డాక్టర్ శివ శంకర్ నాయక్



విడపనకల్, మేజర్ న్యూస్ : గర్భవతులు పోషక విలువలతో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకోవడంతో పాటు తరచు ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటే సురక్షతమైన ప్రసవం జరిగి తల్లి బిడ్డ క్షమంగా ఉంటారని డాక్టర్ శివ శంకర్ నాయక్ తెలిపారు. మండలంలోని పాల్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రధానమంత్రి సురక్షత మాతృత్వ సంరక్షణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి హాజరైన 61మంది గర్భవతులను డాక్టర్ శివ శంకర్ నాయక్, డాక్టర్ సుస్మిత వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి సురక్షత మాతృత్వ అభియాన్ పథకం యొక్క ప్రయోజనాలను వివరించారు. గర్భవతులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పించారు. గర్భవతులకు వారి సహాయకులకు పాల్తూరు సుకుమార్ పోషక విలువలు కలిగిన భోజనాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి త్యాగరాజు, సూపర్వైజర్లు సుధాకర్, యశోదమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ ఈశ్వర్ నాయక్, హెల్త్ అసిస్టెంట్ (మేల్) నాగరాజు, ఫార్మసిస్ట్ రామాంజనమ్మ, ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయ పునర్నిర్మాణ పనులను చేపట్టండి..

▸▸ మొదటి పేజీ తరువాయి

చేపట్టిన పనులను సాంకేతిక కారణాలతో ప్రభుత్వం నిలిపివేసిందని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడక ముందే ఈ ఆలయ పనులు ప్రారంభమైనందున, సదరు ఉత్తర్వులు దీనికి వర్తించబోవన్నారు. వినియోగ ధృవీకరణ పత్రం, ఎం బుక్, అడ్వాన్స్ స్టాంప్ రసీదు ఇప్పటికే సంబంధిత అధికారులకు సమర్పించబడ్డాయని తెలియజేశారు. ఈ ఆలయానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యత, ప్రజల భక్తి విశ్వాసాలను దృష్టిలో ఉంచుకుని ప్రాకారం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ,వెంటనే పనులు కొనసాగించేలా చూడాలని ఎమ్మెల్యే విన్నవించారు.

# శివదీక్ష పరులకు గురుస్వామి బొంబాయి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి పట్టణంలోని స్థానిక (పాత శివాలయం) శ్రీ పార్వతీ సమేత భోగ లింగేశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారం నుంచి మహాశివరాత్రి పర్వదినం వరకు శివదీక్షపరులకు గురు స్వామి బొంబాయి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కావున గమనించి శివదీక్ష పరులు ప్రతి ఒక్కరూ ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఆ పార్వతీ సమేత భోగలింగేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలని మనసారా కోరుకుంటున్నామని యాడికి శివదీక్ష మండలి తెలిపారు.

# గ్రామానికి రోడ్డు సౌకర్యం అవసరం

▸▸ మొదటి పేజీ తరువాయి

## ప్రజాదర్బార్ లో పాల్గొన్న ఎమ్మెల్యే



స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నందు శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజాదర్బార్ లో ప్రజలు పలు సమస్యలపై అందించిన అర్జీలను స్వీకరించి, సమస్యలను సత్వరమే సంబంధిత అధికారులు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ.ఈ సంజీవయ్య, డీఈ గిరి, తహశీల్దార్ బాబురావు, ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, తెదేపా మండల కన్వీనర్లు ప్రసాద్, శ్రీరాములు నాయుడు, తెదేపా మహిళా నాయకురాలు పర్వీన్ బాను, బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కేశవరెడ్డి, సర్పంచులు సుధాకర్, రహమతుల్లా ,శివప్ప నాయుడు, సిద్ధార్థ రెడ్డి ,చంద్ర,సింగిల్ విండో అధ్యక్షుడు రామాంజుల రెడ్డి, మాజీ మండల కన్వీనర్ కొండయ్య, మాజీ ఎంపీపీ గంగరాజు, మాజీ సర్పంచ్ కాకర్ల రవీంద్రారెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ ఆసిఫ్, నరసింహులు (చిన్నోడు) ,దొనకొండ ఆనంద్, అక్రమ్ భాష,బోర్ వెల్స్ రవి, రెడ్డి నాయక్, డీలర్ బాబు, సికిందర్, జేఈలు గౌతమి, మధులత, చెందిన పలువురు తెదేపా నాయకులు, కార్య కర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అందుబాటులో జక్కల చెరువు-వేములపాడు రైల్వే సెక్షన్ లో ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థ...

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో మరో రెండుసెక్షన్లలో ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థను శుక్రవారం నుంచి అందుబాటులోకి తెచ్చినట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. రైళ్లరాకపోకలు, సమయ పాలనలకు అంతరాయం ఏర్పడకుండా,రైల్వేశాఖ ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థను దశలవారీగా విస్తరిస్తుంది. ఇందులో భాగంగా ముంబై–చెన్నై–ముంబై ప్రధాన రైలుమార్గంలోని గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో జక్కల చెరువు–రాయలచెరువు మధ్య 11.64 కిలోమీటర్లు అలాగే రాయలచెరువు - వేములపాడు మధ్య 5.36 కిలోమీటర్ల సెక్షన్లలో మొత్తం 26 కిలోమీటర్లలో శుక్రవారం నుంచి ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థను గుంతకల్లు రైల్వే డివిజన్ అందుబాటులోకి తెచ్చింది.

# బొమ్మనహాల్ ఎంపీపీగా తొలి సంతకం



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండల ప్రజాపరిషత్ ఎంపీపీగా ముల్లంగి నాగవేణి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. బొమ్మనహాల్ ఎంపీపీగా తొలి సంతకం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పీచమనుస్తం...

▸▸ మొదటి పేజీ తరువాయి




తాడిపత్రి పట్టణ పరిధిలో ఎవరైనా ఎంతటి వారైనా.. మట్కా.. పేకాట.. గాంజా.. ఈవ్ టీజింగ్ లకు పాల్పడినా.. ప్రోత్సహించిన ఉక్కు పాదం మోపుతామన్నారు. గత మూడు నెలల కాలంలో 20 మట్కా కేసులు, ఆరు పెద్ద గ్యాంబ్లింగ్ కేసులలో రూ. 15 లక్షల వరకు నగదు, పెద్ద సంఖ్యలో సెల్ఫోన్లను సీజ్ చేయడం జరిగిందన్నారు. పట్టణ డిఎస్పి, జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే రౌడీషీట్ ఓపెన్ చేయడం జరుగుతుందని, పద్ధతి మార్చుకొని పక్షంలో పట్టణ బహిష్కరణ తప్పదని సిఐ ఆరోహణరావు అల్టిమేటం ఇచ్చారు. పట్టణ ప్రజలు పోలీసులకు సహకరించి, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారం ఇస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని సూచించారు. సంక్రాంతి సెలవులలో ఇతర ఊర్లకు వెళ్లేవారు ముందస్తు సమాచారం ఇస్తే వారి నివాస ప్రాంతాల్లో గస్తీ ముమ్మరం చేస్తామన్నారు.

## లిటిల్ రోజెస్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణంలో లిటిల్ రోజెస్ పాఠశాల యందు జరుపుకొన్న సంక్రాంతి సంబరాలు కార్యక్రమానికి లిటిల్ రోజెస్ పాఠశాల కరస్పాండెంట్ అలేఖ్య మరియు ఫౌండర్స్ అయిన రమేష్ బాబు, శశికళ ముఖ్య అతిథులుగా రావడం జరిగింది. పాఠశాల హెడ్మాస్టర్స్ దిపేస్ మరియు స్వాతి ఫౌండర్ రమేష్ బాబు తదితరులు మాట్లాడుతూ ఈ పండుగ తెలుగు ప్రజల ఆచారాలు, సంప్రదాయాలు విలువలను తెలియపరిచేదిగా ఉంటుందని, ఈ పండుగ ముఖ్యంగా రంగురంగుల ముగ్గులతో గ్రామాలకు మరియు పట్టణాలకు కొత్త కళను తెస్తుందన్నారు. భోగి మంటలలో మన ఇళ్లలోనే పనికిరాని వస్తువులు వేసి ఎలా కాల్చేస్తామో అలా మనలోని చెడు భావాలను, ఆలోచనలను తొలగించుకొని మంచి ఆలోచనలతో ముందుకెళ్లాలని తెలియపరిచారు. కనుమ ఇది పంటల పండుగ రైతులకు వ్యవసాయంలో పశువులు చాలా శ్రమిస్తాయి, వాటికి ప్రత్యేక పూజలు నిర్వహించే పండుగ, ఈ పండుగ బంధుమిత్రులతో కొత్త అల్లుళ్లతో ఆహ్వానించి పిండి వంటలు బట్టలు పంచుకొంటారన్నారు. ఈ కార్యక్రమంలో స్వాతి, భాను, కృష్ణవేణి, వేదవతి, గీత, జ్యోతి సుధారాణి, గోవిందప్ప, నాగార్జున, ప్రియాంక, షర్మిల, లలిత, హేమలత, జేరిన, మమత, శోభ, శ్రీనివాసులు, రాధా, అనిత, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశాం

### బొమ్మనహాల్ మండల సర్వసభ సమావేశంలో తహసిల్దార్




**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రెవెన్యూ సంబంధిత సమస్యలను వీలైనంత వరకూ తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ఈ నెల 2 నుండి 9 వరకూ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశామని తహసిల్దార్ సి మునివేలు తెలిపారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నూతన ఎంపీపీ ముల్లంగి నాగవేణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖ అధికారులు ఎంపీడీవో విజయభాస్కర్, విద్యుత్ శాఖ ఏఈ లక్ష్మరెడ్డి, వైద్యాధికారి శ్రీలక్ష్మ, విద్యాధికారి మల్లికార్జున మాట్లాడు తూ వారి శాఖకు సంబంధించిన ప్రభుత్వ పథకాలపై సభ్యులకు వివరించారు. ఎంపీడీవో మాట్లాడుతూ బొమ్మనల్ మండలానికి రూ.50లక్షలు సిమెంట్ రోడ్లకు నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయ దుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, మండల కన్వీనర్ బలరాం రెడ్డి, టిడిపి నాయకులు ముల్లంగి నారాయణస్వామి, సింగల్ విండో చైర్మన్ కొత్తపల్లి మల్లికార్జున, ఎంపీటీసీలు సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో... ముందస్తు సంక్రాంతి సంబరాలు

### ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షరాలు దగ్గుపాటి సౌభాగ్య



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగకు ముందే ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంబరాలు మొదలయ్యాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ డి ఆదినారాయణ అధ్యక్షతన, ఎన్ఎస్ఎస్, మహిళా సాధికారత సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు వేడుకగా నిర్వహించారు. వేడుకలకు బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షరాలు దగ్గుపాటి సౌభాగ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దగ్గుపాటి సౌభాగ్య మాట్లాడుతూ భారత దేశంలో హిందూ పండుగలో అత్యంత ప్రాధాన్యత కలిగిన పండుగ సంక్రాంతి అని గుర్తు చేశారు. ఉత్తరాయణ పుణ్యకాలంలో మార్గశిర, పుష్య కాలంలో సంక్రాంతి పండుగ జరుపుకోవడం తెలుగువారి ఆనవాయితీగా వస్తోందన్నారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించిన రోజున మకర సంక్రాంతి అని, ఈ పండుగను మూడు రోజులపాటు తెలుగు సంస్కృతి ఉట్టిపడే విధంగా జరుపుకుంటారని తెలిపారు. అలాగే రైతులు ఆనందోత్సాహాలతో సంక్రాంతి పండుగ జరుపుకుంటారని, తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను, వినోదాలు, విలాసాలతో ఆధ్యాత్మిక శోభను సంక్రాంతి పండుగ తెలియజేస్తుందని పేర్కొన్నారు. కళాశాల విద్యార్థినీ విద్యార్థులు తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా వేదిక, కళాశాల ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించగా వారు గ్రామీణ వాతావరణాన్ని తలపించేలా రంగు రంగుల రంగువల్లను వేసి తమ సత్తా చాటారు. గెలుపొందిన విజేతలకు బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షరాలు దగ్గుబాటి సౌభాగ్య తన చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ముందస్తు సంక్రాంతి వేడుకల్లో భాగంగా అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో పాల్గొని గొబ్బెమ్మలు, గోబీ మంటలు, ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో హిందీ అధ్యాపకులు డాక్టర్ జి. కృష్ణవేణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ బి. వెంకటరాముడు, ఎం. పరమేష్, అర్థశాస్త్ర ఉపన్యాసకులు డాక్టర్ అయ్యన్న, ఫిజిక్స్ అధ్యాపకులు రాజేష్, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు సిరాజ్ అలీఖాన్, డాక్టర్ రాజశేఖర్, కామర్స్ అధ్యాపకులు నీలి వెంకటేశులు, డాక్టర్ రమేష్ బాబు, ప్రశాంత్, రామాంజనేయులు, ప్రభాకర్, నాగేందర్ రెడ్డి, సీతారాం గుప్తా, గాయత్రి, నారాయణస్వామి, నాగేంద్ర, రమేష్, ఇతర అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం చూపరాదు

### జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** సచివాలయ సేవలు మెరుగుదలకు క్షేత్రస్థాయి పనితీరు కీలకం అని ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం చూపరాదని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ పథకాల అమలు, సేవలలో మెరుగుదల, సానుకూల ప్రజాభిప్రాయాన్ని పెంచడం తదితర అంశాలలో ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది, మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. వివిధ ప్రభుత్వ పథకాల అమలు, పౌర సేవలలో అత్యంత పారదర్శకంగా ప్రజలకు సంతృప్తికర స్థాయిలో అందజేయాలన్నారు. ఇతర జిల్లాల కంటే మన జిల్లా ర్యాంకింగ్ మెరుగుదలకు క్షేత్రస్థాయి పనితీరు అత్యంత కీలకమన్నారు. ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్, పీజీఆర్ఎస్ ఫిర్యాదులు, సిబ్బంది ప్రవర్తన తదితర అంశాల ఆధారంగా జిల్లాలకు ర్యాంకులు కేటాయిస్తున్నారన్నారు. సచివాలయ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతి అధికారి పూర్తి బాధ్యతతో పనిచేయాలన్నారు. సోమవారం కలెక్టరేట్ స్థాయిలో 300కి పైగా పీజీఆర్ఎస్ ఫిర్యాదులు రావడం జరుగుతోందన్నారు. ప్రజలు జిల్లా కేంద్రానికి వచ్చే అవసరం లేకుండా మండల, సచివాలయ స్థాయిలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు సచివాలయాల్లో పీజీఆర్ఎస్ నిర్వహించాలన్నారు. ఈ అంశాన్ని స్వయంగా పర్యవేక్షణ చేయాలని ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లను ఆదేశించారు. లేపాక్ష మండలం చోలసముద్రం, పుట్టపర్తి మండలం ఇర్రగారాజుపల్లి సచివాలయాల పనితీరు సరిగా లేదని తన దృష్టికి వచ్చిందని ఇక్కడ పనితీరును మెరుగుపరుచుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరూ



తప్పనిసరిగా ఉదయం, సాయంత్రం బయోమెట్రిక్ హాజరు వేయాలన్నారు. జిల్లాలో సచివాలయ సిబ్బంది ప్రవర్తనపై కూడా ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజాభిప్రాయం తీసుకోవడం జరుగుతోందన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, సచివాలయంలో పని వేళల్లో అందుబాటులో ఉండాలన్నారు.

**అధిక వసూళ్లపై చర్యలు:**

ఏదేని సేవల కోసం ప్రభుత్వం నిర్దేశించిన నిర్ణీత ఫీజులనే వసూలు చేయాలన్నారు. కొన్నిచోట్ల అధిక మొత్తాలు వసూలు చేస్తున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయని, ఎక్కడైనా డిజిటల్ అసిస్టెంట్లు అధికంగా ఫీజు వసూలు చేసినట్టు దృష్టికి వస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పూర్తిగా లబ్ధిదారుల ఇంటి వద్దే జరగాలన్నారు. ప్రతిరోజు చెత్త సేకరణ జరగాలన్నారు. గ్రామాల్లో వారానికి రెండుసార్లు ఇంటింటా చెత్త సేకరణ తప్పనిసరిగా జరగాలని ఆదేశించారు. గృహ నిర్మాణంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు లేఅవుట్లను క్రమం తప్పకుండా సందర్శించి త్వరితగతిన లబ్ధిదారులు ఇల్లు పూర్తి చేసుకునేలా కృషి చేయాలన్నారు. ఈ-కేవైసీ, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (ఖఖీూ)లో జిల్లా పనితీరు మెరుగుపరచాల్సి ఉందని పేర్కొంటూ, పెండింగ్ ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. కౌశలం సర్వేను వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. వచ్చే నెల నుంచి జిల్లా పనితీరు గణనీయంగా మెరుగుపడాలని, అన్ని అంశాలలో జిల్లా అభివృద్ధిలో ముందు వరుసలో ఉండేలా అంకితభావంతో సమన్వయంగా కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.





## పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమోఘం

### స్వచ్ఛాంధ్రకు మొదటి సైనికులు వారే - మంత్రి సవిత

**సంక్రాంతి పండుగ సందర్భంగా పంచాయతీ కార్మికులకు కానుకలు అందచేసిన మంత్రి సవిత**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమైనవని, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర మంత్రి సవిత పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పెనుకొండ క్యాంపు కార్యాలయంలో గోరంట్ల పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక కానుకలను మంత్రి సవిత అందజేసారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాత్రి--పగలు తేడా లేకుండా, ఎండ--వానలు లెక్కచేయకుండా నగరాలు, పట్టణాలు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలకు ఎంత చెప్పుకున్నా తక్కువే. స్వచ్ఛత పాటించే వారు నిజమైన దేశభక్తులు. పారిశుద్ధ్యం కేవలం ఉద్యోగం కాదు, అది ఒక పవిత్ర సేవ అని అన్నారు. విజయవాడలో వరదల సమయంలో పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలు మరువలేనివని గుర్తు చేసిన మంత్రి, ఆ కష్ట సమయంలో వారు చూపిన అంకితభావాన్ని నేను ప్రత్యక్షంగా చూశాను. వారిని గౌరవించాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉంది అని తెలిపారు. స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్రలో పారిశుద్ధ్య కార్మికులే తొలి సైనికులు స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో పారిశుద్ధ్య కార్మికులే మొదటి సైనికులని మంత్రి సవిత స్పష్టం చేశారు. నగరాలు, గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయి, పర్యాటకం అభివృద్ధి చెందుతుంది. రాష్ట్ర అభివృద్ధి పారిశుద్ధ్య కార్మికుల కృషిపైనే ఆధారపడి ఉందని అన్నారు. పారిశుద్ధ్య కార్మికుల భద్రతకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కోటి రూపాయల ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టడం వారి సేవలకు సరైన గుర్తింపని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీపీఓ సమత ఆర్డీవో ఆనందరావు, గోరంట్ల నాయకులు జిల్లా కార్యదర్శి నరేష్, హస్త కళల రాష్ట్ర డైరెక్టర్ సోము శేఖర్, మైనార్టీ నాయకుడు అజ్మతుల్లా, గిరిధర్ గౌడ్, పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్షులు బెల్లల చెరువు చంద్ర, మనోహర్, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నాగరాజు, ఉమ శంకర్, రాజారెడ్డి తదితరులు, పాల్గొన్నారు.



## ఈద్గాలో బోర్ వేయించిన ఎమ్మెల్యే కందికుంట కృతజ్ఞతలు

**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి పట్టణంలోని ఈద్గాలో నమాజ్ కు మరి ఎవరైనా చనిపోతే అంత్యక్రియలకు వచ్చిన వారు కాళ్లు చేతులు కడుక్కోవడానికి నీటి సౌకర్యం లేదని ముస్లిం ఈద్గా కమిటీ, కొంతమంది ముస్లిం మత పెద్దలు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కి సమస్యను తెలిపారు. తక్షణమే బోరు వేయించి సమస్యను పరిష్కరించిన కందికుంట వెంకటప్రసాద్ ముస్లిం కమిటీ తరఫున మత పెద్దలందరూ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటీ సభ్యులు మాజీ ఎంపీ కర్నూల్ నిజాం, సీఎండీ ఫారుక్, మండి నజీర్,అబ్దుల్ రబ్, కదిరి తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, కౌన్సిలర్ ఇస్మాయిల్, మహబూబ్ బాషా, ఖాసీం, మాజీ కౌన్సిలర్ జిలాన్, తెలుగుదేశం పార్టీ నాయకులు బాహావుద్దిన్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సల్మాన్, కైఫ్ హైదర్, టిఎన్టి యుసి ఖాతాబ్, నౌషాద్, సులేమాన్, పిచ్చిలి శంకర, రాజశేఖర్, విశ్వనాథ్, కరాటే అలీ, అతహార, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయంలో హుండీ లెక్కింపు..



**లేపాక్షి మేజర్ న్యూస్ :-** మండల కేంద్రమైన లేపాక్షి గ్రామంలో వెలసిన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్ష దుర్గా పాప నాశేశ్వర వీరభద్ర స్వామి ఆలయంలో శుక్రవారం ఉండి లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం పర్యవేక్షణ అధికారి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 7 నెలల తర్వాత ఉండి నందు రూ.8,16,064 నగదు వచ్చినట్లు తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో నరసింహమూర్తి, ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్, ఆయన మిత్రులు దుర్గ నాని, పురావస్త శాఖ అధికారి రాము , దేవాదాయశాఖ సిబ్బంది మల్లీ, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో
## ఉన్నత స్థాయికి చేరుకోవాలి

- సీఐ సునీత



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి ఉన్నత చదువుల ద్వారా సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కృషి చేయాలని, ప్రస్తుత సమాజం పట్ల, మంచి,చెడుల పట్ల విచక్షణ, తమకు రక్షణ కల్పించే చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని శుక్రవారం మండల పరిధిలోని ఎనుములవారిపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ముదిగుబ్బ రూరల్ సీఐ సునీత తెలిపారు. అగాంతకులు, పరిచయస్తులు తమ పట్ల వ్యవహరించే వైఖరిని నిశితంగా గమనించాలని, అసభ్యంగా ప్రవర్తించిన హద్దులు మీరినా పెద్దలకు తెలియజేయాలన్నారు, పాఠశాలల వద్ద, గ్రామాల వద్ద, రహదారిలలో ఎవరైనా ఆకతాయిలు అస భ్యంగా ప్రవర్తించిన, సైగలు చేసిన పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు, బాల్య వివాహాలు, ఫోక్స్ చట్టం, గృహింస నిరోధానికి ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలు, మహిళల రక్షణకు ప్రభుత్వం కల్పిస్తున్న చర్యలు, సైబర్ క్రైమ్, సెల్ఫోన్ వినియోగం వలన కలిగే దుష్పరిణామాలు గురించి, గృహ హింస, ట్రాఫిక్ నిబంధనల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తమపట్ల, ఇతరుల పట్ల గాని ఎవరైనా అభ్యంతరకర రీతిలో ప్రవర్తించినా, వేధించిన , బాల్య వివాహాలకు పాల్పడుతున్న తమ దృష్టికి తమ దృష్టికి తేవాలన్నారు. జీవితాలను దెబ్బతీసే ప్రలోభాలకు ఆకర్షణలకు గురికాకుండా క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. విద్యార్థులు గాని మహిళలు గాని ఎటువంటి అఘాయి త్యాలకు గురి అవుతున్న పోలీసులు రక్షణ కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పట్నం ఎస్సై హర్షద్, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రభుత్వ గోకులాలతో
## పశువులకు పూర్తి రక్షణ

- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,
మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** రైతుల సంక్షమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పెమనకుంటపల్లిలో శుక్రవారం రైతు శంకర్ నాయక్ రూ.2.30 లక్షలతో నిర్మించిన ప్రభుత్వ మినీ గోకులం షెడ్ ను, కురువమాల కు చెందిన ఓబులేసు పల్లె పండుగ -2లో భాగం గా మంజూరైన మినీ గోకులం షెడ్ నిర్మాణానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిలు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ మినీ గోకులం ద్వారా పశువులకు రక్షణ లభిస్తుందన్నారు. రైతుల సంక్షమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 300 మినీ గోకులాలు రైతులకు మంజూరు చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి ఏటా రూ.20 వేలు వారి ఖాతా ల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేస్తోందని తెలిపారు. అదేవిధంగా పశువులకు నీటి దాహార్తి తీర్చడానికి సుమారు 300 నీటి తొట్టెలు మంజూరయ్యాయని తెలిపారు. రైతులకు డ్రిప్ , స్ప్రింకర్లు , పిచికారి మందులు, పిచికారి చేసే డ్రోన్లు, వ్యవసాయ పరికరాలు రాయితీతో అందిస్తోందని తెలిపారు. ఇది రైతుల సంక్షమ ప్రభుత్వమని, ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల పక్షపాతి అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ మైలే శివశంకర్, నల్లమాడ సింగిల్ విండో అధ్యక్షులు రమణా రెడ్డి, ఏపిడి రమేష్ బాబు, ఎంపీడీఓ ఏఓ శ్రీనివాస్ రెడ్డి, టీడీపీ నాయకులు డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, మంజునాథ్ రెడ్డి, పుట్ల రవీంద్ర, కొండ్రెడ్డి బయారెడ్డి ,అరవింద్, నాగేనాయక్, ఎం శంకర, రవీంద్ర నాయక్ , స్థానిక ప్రజాప్రతినిధులు కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఆదిమూర్తి నగర్ చైతన్య పాఠశాలలో
## ఘనంగా సంక్రాంతి సంబరాలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం ఆదిమూర్తి నగర్ శ్రీ చైతన్య పాఠశాల తొమ్మిదవ బ్రాంచ్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు జరిగాయి. కార్యక్రమానికి ఏజీఎం సుబ్బారెడ్డి విచ్చేశారు. ఆయన సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేస్తూ ముఖ్యంగా మూడు రోజులు జరుపుకుంటామని తెలియజేశారు. భోగి సంక్రాంతి కనుమ పల్లెల్లో రైతులు కొత్త ధాన్యాలు వచ్చిన కారణంగా వారి పశువులను అలంకరించి కోడిపందాలను నిర్వహించారు. పతంగులను ఎగురవేయడం ఇలా అనేక కార్యక్రమాలను నిర్వహించుకుంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పిల్లలు రకరకాల హరిదాసు రైతులు మొదలైన అనేక వేషధారణలతో అందరిని అలరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శాంత, డీన్ గంగాధర్, ప్రైమరీ ఇంచార్జ దీప, ప్రీ ప్రైమరీ ఇంచార్జ బతులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## పిల్లలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం

### జిల్లా వైద్యాధికారి ఫైరోజా భేగం



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫైరోజా బేగం పేర్కొన్నారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్బీఎస్కే) ద్వారా ఉచిత వైద్య పరీక్షలు, చికిత్సలు నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. ఆర్బీఎస్కే ఇన్చార్జ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ (ఎన్సీడీ) సునీల్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జిల్లావ్యాప్తంగా అమలవుతోందన్నారు. జిల్లాలో మొత్తం 2,822అంగన్వాడీ కేంద్రాలు ఉండగా, వీటిలోని 1,42,049మంది పిల్లలకు గాను 1,28,730 మంది పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించామన్నారు. జిల్లాలోని 2058 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1,60,040 మంది విద్యార్థులకు గాను 1,19,212 మంది విద్యార్థులకు ఆరోగ్య స్క్రీనింగ్ పూర్తయ్యిందన్నారు. ఏఎన్ఎంలు, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు (ఎంఎల లిహెచ్పీలు), వైద్య సిబ్బంది అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, గురుకులాలు, సంక్షమ వసతి గృహాలు, భవిత కేంద్రాల్లో విద్యార్థుల వద్దకే వెళ్లి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. పుట్టుకతో వచ్చే లోపాలు, బాల్యంలో వచ్చే వ్యాధులు, పోషకాహార లోపాలు, ఎదుగుదల లోపాలు (4డీలు) కలిపి ఇప్పటి వరకు మొత్తం 541 కేసులను గుర్తించామని ఫైరోజా భేగం తెలిపారు. గుర్తించిన పిల్లలందరినీ స్క్రీనింగ్ అనంతరం ఆర్బీఎస్కే -డీఈఐసీ ఓపీ ద్వారా నమోదు చేసి, అవసరమైన వారికి సంపూర్ణంగా చికిత్సలు అందిస్తున్నామన్నారు. పుట్టుకతో వచ్చే లోపాల కారణంగా శస్త్రచికిత్స అవసరమైన పిల్లలకు ఎన్టీఆర్ విద్యా సేవ పథకం ద్వారా పూర్తిగా ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించామన్నారు. పిల్లల కుటుంబాలపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ప్రభుత్వం పూర్తి వైద్య సహాయం అందిస్తోందన్నారు. ఆర్బీఎస్కే చైల్డ్ ట్రాన్స్పోర్ట్ వాహన సేవల ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి పిల్లలను డీఈఐసీ కేంద్రానికి సురక్షితంగా తీసుకువచ్చి, చికిత్స పూర్తైన అనంతరం వారి గ్రామాలకు ఉచితంగా తిరిగి చేరవేయడం జరుగుతోందన్నారు. రవాణా సౌకర్యం వల్ల తల్లిదండ్రులకు ఎలాంటి ఖర్చు లేకుండా పిల్లలకు నిరంతర వైద్య సేవలు అందుతున్నాయన్నారు. స్క్రీనింగ్లో ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం (డీఈఐసీ) ద్వారా నిరంతర పర్యవేక్షణలో ఉంచి చికిత్సలు కొనసాగిస్తున్నామని తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రుల అప్రమత్తత ఎంతో కీలకమని ఆర్బీఎస్కే బృందం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరూ పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో
## సంక్రాంతి సంబరాలు

- ఎస్సై సుమతికి సన్మానం



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో భారతదేశ సంస్కృతి పట్ల పిల్లలలో అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని, విద్యార్థులకు నిత్యం చదువులతో పాటు ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల మన సంస్కృతి పట్ల అవగాహన ఏర్పడే అవకాశం ఉందని ప్రధానోపాధ్యాయులు తెలియ జేశారు. విద్యార్థులకు భోగి మంటలు వేసి, ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రత్యేక బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఐ సుమతికి పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణ నాయక్ , ఉపాధ్యాయులు శ్రీనాథ్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, చిన్నప్పయ్య, మురాద్ షావలి, ముంతాజ్ అలీ, ప్రసన్న లక్ష్మ, వివేకానంద రెడ్డి, హరి ప్రసాద్, రాజశేఖర్, ఉమామహేశ్వర, తాహెర్ వలి, నాగ శేషు, శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ

గోరంట్ల, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన రైతులకు కొత్తగా మంజూరు చేసిన పట్టాదార్ పాసు పుస్తకాలు రెవిన్యూ అధికారులు టిడిపి నాయకులు సమక్షంలో గ్రామసభ ఏర్పాటు చేసి పట్టాదార్ పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర బీసీ సంక్షమ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి యస్ సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయతీ పరిధిలోని రాగిమేకలపల్లి, ఓబులాపురం గ్రామాల్లో రీసర్వే కు సంబందించిన పాసుబుక్స్ ఏర్పాటు చేసిన గ్రామ సభ ద్వారా నూతన పాసు పుస్తకాలను ఆర్డీఓ ఆనంద్ కుమార్ స్థానిక తహసీల్దార్ మారుతి, రెవిన్యూ సిబ్బంది సమక్షంలో రైతులకు పాపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, హస్త కళల రాష్ట్ర డైరెక్టర్ సోముశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్, గోరంట్ల సర్పంచ్ సరోజ నాగేనాయిక్, బిజెపి మండల కన్వీనర్ లక్ష్మనారాయణ, సుబ్బరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బెల్లాల్ చెరువు చంద్ర, క్లస్టర్ ఇన్ఛార్జ్ నరేష్ యాదవ్, ఉమాశంకర్, హరీష్ రెడ్డి, మనోహర్, అంజినేయులు, యూనిట్ ఇంచార్జ మూర్తి, క్లస్టర్ ఇంచార్జ్ రోహిత్, గంగంపల్లి సుబహన్, నవీన్, ప్రతాప్ నాయుడు, శ్రీశైలం సీన తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షమమే ప్రభుత్వ లక్ష్యం

### మండల టిడిపి నాయకులు



రామగిరి మేజర్ న్యూస్ : రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ గారి ఆదేశాల మేరకు ఈ పాస్ బుక్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలం కుంటిమద్ది పంచాయతీ ఎస్.బి హళ్లి గ్రామం నందు రైతులకు వారి ఫోటో మరియు రాజముద్రతొ ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది ఈ యొక్క పాసుబుక్కులను తీసుకున్న ప్రతి ఒక్క రైతు సంతోషంతో మాన్యశ్రీ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు గారికి మరియు ప్రత్యేకంగా పరిటాల సునీతమ్మ గారికి కృతజ్ఞతలు తెలుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సురేష్ గారు, మాజీ ఎంపీపీ రంగయ్య గారు, జిల్లా ఉపాధ్యక్షులు పరంధామ యాదవ్ గారు, మండల ఎంపీపీ సాయి లీల గారు, సింగల్ విండో అధ్యక్షులు ముత్యాలప్ప, మండల నాయకుడు శ్రీధర్ నాయుడు, మారుతి ప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షులు జయచంద్ర తెలుగు యువత అధ్యక్షులు బ్రహ్మ, స్టోర్ డీలర్ అంజి, సుకన్య, ఆయకట్టు ప్రెసిడెంట్ హర్షవర్ధన్, సుదిగుంటపల్లి కేశవ, ఫీల్డ్ అసిస్టెంట్ విజయ్ కుమార్, మల్లెల ఆంజనేయులు, మాజీ సర్పంచ్ ఇటుక నల్లప్ప, స్టోర్ డీలర్లు రఘురాములు, ఆనంద్, క్రిష్ణగిరి రాజా, కమతం కిష్టప్ప, తిరుపాల్, మంద నరేష్, కాటిమయ్య, చలపతి,మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మరియు రెవిన్యూ సిబ్బంది గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.

## తన వ్యవసాయక్షత్రం నుంచి కందిని మార్కెట్ కు తరలించిన ఎమ్మెల్యే

### సొంత వ్యవసాయం క్షత్రంలో కంది దిగుబడులకు పూజలు

రామగిరి మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే సునీత రామగిరి మండలం వెంకటాపురంలోని తన సొంత వ్యవసాయ క్షత్రానికి వెళ్లారు. అక్కడ కందిపంటను కోసి మార్కెట్ కు తరలించేందుకు సిద్ధంగా ఉంచగా పూజలు నిర్వహించి మార్కెట్ కు తరలించారు. కందిపంటలో ఈసారి ఆశించిన మేర దిగుబడులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల్ని రైతులు వినియోగించుకొని వారు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు పొందాలని సూచించారు.



# విద్యార్థులు, తల్లిదండ్రుల ఆనందానికి నిదర్శనం

### రిషి విద్యాలయ సంక్రాంతి సంబరాలు

ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్ : రిషి విద్యాలయ లో సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంప్రదాయ పద్ధతిలో భోగి మంటలు వేయడం, పాలు పొంగించడం వంటి కార్యక్రమాలు విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో నిర్వహించారు. చిన్నపిల్లలకు భోగి పండ్లు వేయడం ద్వారా పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచారు. ప్రజల కోసం రంగోలి పోటీలు, విద్యార్థుల కోసం గాలిపటాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రత్యేక అతిథిగా హాజరైన ప్రేరణాత్మక వక్త కృష్ణ గారు విద్యార్థులను ఉద్దేశించి ఇచ్చిన ప్రేరణాత్మక ప్రసంగం అందరినీ ఉత్తేజపరిచింది. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సంక్రాంతి నృత్యాలు



ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులందరికీ భోజన ఏర్పాట్లు చేయగా, అందరూ కలిసి ఆనందంగా భోజనం చేశారు. ఈ వేడుకలను వీక్షంచిన తల్లిదండ్రులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీన్ భాస్కర్ రెడ్డి, సీఏఓ రవీంద్ర ,ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్ , వైస్ ప్రిన్సిపాల్ కల్యాణి , ఏఓ రంగారెడ్డి విద్యార్థులు, సిబ్బంది మరియు తల్లిదండ్రులందరికీ హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంప్రదాయం, సంస్కృతి, ఆనందాన్ని ఏకం చేసిన ఈ సంక్రాంతి వేడుకలు అందరికీ మధుర జ్ఞాపకంగా నిలిచాయి.

## మహేష్ హత్య కేసులో ఐదు మంది అరెస్ట్..

### విభేదాల మూలంగానే హత్య : డిఎస్పి విజయ్ కుమార్.

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మాదినేని మహేష్ హత్య కేసులో ఐదు మందిని అరెస్టు చేసినట్టు పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం డిఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పుట్టపర్తి అర్బన్ సీఐ శివాంజనేయులు, కొత్తచెరువు అప్ గ్రేడ్ సీఐ మారుతి శంకర్ తో కలిసి డిఎస్పీ మాట్లాడుతూ కొత్తచెరువు మండలంలోని తిప్పాబట్లపల్లి గ్రామానికి చెందిన మాదినేని మహేష్ ను ఈనెల 1వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత ఐదు మంది దారుణంగా కొట్టి చంపి వేశారన్నారు. కొత్తచెరువు మండలంలోని తలమర్ల గ్రామానికి చెందిన మారుతి రెడ్డి, మృతుడు మహేష్, మరో ముద్దాయి లోకేష్ తదితరులు గతంలో కలిసి ఉండే వారిని, పలు ఆర్థిక లావాదేవీలు కూడా చేశారన్నారు. కొంతకాలం క్రితం మహేష్ కు లోకేష్, మారుతీ రెడ్డి తదితరులకు విభేదాలు వచ్చాయని, అందులో భాగంగా కొద్దిరోజుల క్రితం మహేష్ లోకేష్ పై దాడి చేయగా, లోకేష్ ఫిర్యాదు మేరకు మహేష్ పై కొత్తచెరువు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మహేష్ పై లోకేష్ ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించడంతో వారి మధ్య విభేదాలు మరింత ముదిరాయన్నారు. ఇదిలా ఉండగా ఒకటో తేదీ అర్ధరాత్రి



దాటిన తర్వాత మహేష్ సత్య సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సమీపంలో గల మారుతి రెడ్డి గెస్ట్ హౌస్ వద్దకు వెళ్లి వాగ్వాదానికి దిగాడన్నారు. మహేష్ మారుతి రెడ్డి గెస్ట్ హౌస్ లో ఉన్న లోకేష్ తో పాటు వంశీ కిషోర్, మారుతీ రెడ్డి, బాలమిత్ర, అభిషేక్ తదితరులపై ఘర్షణకు దిగగా వారు కొట్టడానికి వెంబడించడంతో హంద్రీనీవా కాలువ వద్ద మహేష్ వీరికి దొరికారన్నారు. మారుతి రెడ్డి తో పాటు వంశీ కిషోర్, లోకేష్ మహేష్ ను దారుణంగా కొట్టగా బాలమిత్ర, అభిషేక్ లు సహకరించారన్నారు. మహేష్ ను దారుణంగా కొట్టి హతమార్చిన అనంతరం మృతదేహాన్ని దుప్పట్లతో కట్టి హంద్రీనీవా కాలువలో పడి వేశారన్నారు. మృతుడికి చెందిన ఎలక్ట్రిక్ బైక్ ను సైతం కాలువలో పడవేశారన్నారు. ఈ ఘటనపై ఐదు మందిపై కేసు నమోదు చేశామని డిఎస్పి తెలిపారు.

## ఎన్ఎస్ఆర్ జడ్పీ పాఠశాలలో ముగ్గుల పోటీలు



లేపాక్ష మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన లేపాక్ష లోని ఎన్ఎస్ఆర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యతోపాటు ఆటల్లో కూడా రాణించాలని తెలిపారు, గ్రామాల్లో సంక్రాంతి పండుగ ఎలా చేసుకునేవారని కూడా వారికి వివరించారు పాఠశాలలోని 8 9 తరగతి విద్యార్థులుఈ పోటీల్లో పాల్గొన్నారు, విద్యార్థులు సంక్రాంతి పండుగ ఉట్టిపడేలా ముగ్గులు వేసి అందరినీ ఆకట్టుకున్నారు ,పోటీల్లో గెలపొందిన విద్యార్థులకు బహుమతులుగా పెన్నులు పుస్తకాలు అందించారు.

## బిజెపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిసిన ధర్మవరం రామకృష్ణారెడ్డి



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం భాజపా యువ నాయకుడు రామకృష్ణారెడ్డి న్యూఢిల్లీలోని భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యాలయంలో బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ నితిన్ నవీన్ జీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. భాజపా పార్టీకి సంబంధించిన నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హిందూ ఫిలాసఫీ పుస్తకంతో పాటు హైందవజాతిని ఆధ్యాత్మిక సాధనతో మేల్కొల్పిన యువకిశోరం స్వామి వివేకానంద చిత్రపటాన్ని నితిన్ నవీన్ జీకి బహూకరించారు. ఈ సందర్భంగా నితిన్ నవీన్ జీ మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం శ్రమించాలని, కష్టపడే తత్వమే వ్యక్తిని మరియు పార్టీని ఉన్నతంగా ఎదగనిస్తుందని తెలిపారు. తిరుపతి వెంకటేశ్వరుడు, శ్రీశైలం మల్లికార్జునుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ నితిన్ నవీన్ జీపై నిలిచి, ఆయన పార్టీని మరింత ఉన్నత శిఖరాలకు నడిపించాలని రామకృష్ణారెడ్డి ఆకాంక్షంచారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



చెన్నై కొత్తపల్లి :(మేజర్ న్యూస్) స్థానిక మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చెన్నై కొత్తపల్లి తాలూకా యూనిట్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు.స్థానిక మండల తహశీల్దార్ సురేష్ కుమార్ ఈ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ జి ఈ ఏ జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, తాలూకా అధ్యక్షుడు శ్రీనివాసులు, మరియు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రవి నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తహశీల్దార్ సురేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులందరూ సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి సంఘం బలోపేతానికి, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి శ్యామలమ్మ, వైస్ ప్రెసిడెంట్ అనిత, జాయింట్ సెక్రటరీలు మహేష్, శ్రీలక్ష్మ, పార్వతి, రాధిక, వెంకటలక్ష్మ, అసోసియేట్ ప్రెసిడెంట్ జగదీష్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఓబులాపురం లో రాజ ముద్ర పాసు పుస్తకాల పంపిణీ



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ఓబులాపురం పంచాయతీలో శుక్రవారం రాజముద్ర పాస్ పుస్తకాల పంపిణీ నిర్వహించారు.. పార్టీ మండల అధ్యక్షుడు కాదలూరు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాజమద్ర పుస్తకాలు పంపిణీ చేపట్టారు.. ఈ కార్యక్రమంలో దొడగట్ట మాజీ సర్పంచ్ రామాంజనేయులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు మళ్ళికేతి తాయప్ప, మాజీ సర్పంచ్ సత్యప్పా గారి వెంకటేశులు, మండల ప్రధాన కార్యదర్శి బిబిఆర్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, వీఆర్వో బాలాజీ నాయక్, పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

## హెల్త్ యూనిట్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట





**తలుపుల, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బంది కి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రజా హెల్త్ క్లినిక్ సెంటర్ ను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగానే ఎమ్మెల్యే రాఖీ సందర్భంగా వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ఎమ్మెల్యే కందికుంట పై పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని వివరించారు. గ్రామస్థాయిలో ప్రతి ఆస్పత్రిలో మెరుగైన అందించేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. వైద్యులు రోగుల పట్ల ప్రేమాభిమానాలతో పలకరించి వైద్య సేవలు అందించాలని, గ్రామస్థాయిలోనే రోగి కోలుకొనేలా చూడాల్సిన బాధ్యత వైద్యులపై ఉంటుందన్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయం నందు గల గాంధీ బజార్ లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రెడ్డి శేఖర్, ఎంపీడీవో నసీమా, డాక్టర్ అఫ్తాఫ్, డాక్టర్ అశ్రిత, టిడిపి మండల కన్వీనర్ మేడా శంకర్, కో కన్వీనర్ వీర భార్గవ్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, రాజారెడ్డి, ముబారక్, జయచంద్ర, దేరంగుల గంగరాజు, శ్రీశైలం రమణ, అలీ, అశోక్, నరేష్, ఇతర నాయకులు, అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్న వారిలో ఉన్నారు.

## మైసూర్ నగిరమ్మ దేవాలయంలో

# భజన కార్యక్రమాలు..

### గుడిని తరలించవద్దని భక్తుల డిమాండ్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలోని కళ్యాణ్ దుర్గం అంతర్ రాష్ట్ర జాతీయ రహదారిపై వెలసియున్న మైసూరు నరిగమ్మ ఆలయాన్ని అక్కడే ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ నరిగమ్మ ఆలయంలో కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలోని తిమ్మనసముద్రం గ్రామానికి చెందిన బ్యాకుల శ్రీరాములు బ్యాకుల రామాంజనేయులు, భాష,వారి ఆధ్వర్యంలో గ్రామానికి చెందినవారు పెద్ద ఎత్తున పాల్గొని భజన కార్యక్రమం నిర్వహించారు. దశాబ్దాలుగా కళ్యాణ్ దుర్గం రోడ్డులో నరిగమ్మ ఆలయం పూజలు అందుకుంటుందని రామాంజనేయులు, శ్రీరాములు పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు దురుద్దేశపూర్వకంగా ఆలయాన్ని తొలగించాలన్న ఆలోచన విరమించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నరిగమ్మ ఆలయంలో పెద్ద ఎత్తున భజనలతో హోరెత్తించారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఆలయాన్ని మాత్రం ఇక్కడి నుంచి కదిపించే ప్రసక్తే లేదని ఇక్కడే శాశ్వతంగా ఆలయం నిర్మించాలని తిమ్మనసముద్రం గ్రామస్తులైన బ్యాకుల శ్రీరాములు, బ్యాకుల రామాంజనేయులు, అధికారులకు విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీత జోక్యం చేసుకొని భక్తుల మనోభావాల అభీష్టం మేరకు ఆలయాన్ని శాశ్వతంగా యధాస్థితి కొనసాగించేలా చర్యలు చేపట్టాలని నరిగమ్మ అమ్మవారు అధికారులకు ఆ విధంగా మనసు మార్చుకునేలా చూడాలని భజనలు చేసినట్లు తెలిపారు.

## పశువులకు కరువైన వైద్యం



**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల పశు వైద్యాధికారుల నిర్లక్ష్యం కారణంగా పాడి పశువులకు వైద్యం అందలేదని బిజెపి నాయకులు పశు వైద్య సిబ్బందిపై మండిపడ్డారు. శుక్రవారం బిజెపి మండల అధ్యక్షుడు వేమ నారాయణ, ఇతర నాయకులు గ్రామాల్లోని పశువైద్య సిబ్బంది పనితీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లోని పశువులు, గొర్రెలు మేకలు తదితర అనారోగ్యం పాడిన పడుతున్నాయి. పశు కాపర్లు పశు వైద్య సిబ్బంది ఉన్నా కూడా ప్రైవేట్ సిబ్బంది ఆశ్రయించాల్సి వస్తుందని వాపోయారు. రైతులు అప్పులు చేసి బ్యాంకుల్లో బంగారం తాకట్టు పెట్టి పశువుల కొనుగోలు చేసి పాల వ్యాపారం జీవనం సాగిస్తున్నారని, అలాంటి పశువులు వ్యాధుల బారిన పడి మృతి చెందుతున్నాయని దీంతో రైతులు వేల రూపాయలు నష్టపోవాల్సి వస్తుందని వాపోయారు. ఈ విషయమే ఇన్చార్జి పశు వైద్యాధికారి రవి నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం సబ్సిడీ ధరతో పంపిణీ చేస్తున్న దాన సైతం సక్రమంగా పాడి రైతులకు అందించలేదని ఆయన పేర్కొన్నారు. సిబ్బంది పనితీరు ఇలాగే ఉంటే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మేకల శ్రీనివాసులు ఉన్నారు.

## హాస్టల్ వార్డెన్,ఏఎన్ఎం ఖాళీ పోస్టులకు మహిళ అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోండి

**అగళి మేజర్ న్యూస్:** అగళి కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టుకు అదే విధంగా అగలి మోడల్ స్కూల్ లో బాలికల హాస్టల్ లో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్ట్ కు అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఈనెల 11వ తేదీ ఆదివారంలోపు అర్హులైన మహిళా అభ్యర్థులు తమ దరఖాస్తులను సత్య సాయి జిల్లా బుక్కపట్నంలోని ఎస్ ఎస్ ఏ సమగ్ర శిక్ష జిల్లా కార్యాలయం బుక్కపట్నం కార్యాలయంలో ఆఫ్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందని అధికార వర్గాల నుండి విశ్వాసనీయ సమాచారం మేరకు తెలిసింది.ఇందులో భాగంగా రొళ్ళ మండలం ఆవినకుంట గ్రామంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఒకేషనల్ ఇన్స్ట్రక్చర్ పోస్ట్ -1, ఏఎన్ఎం పోస్టు -1, హెడ్ కుక్ పోస్ట్ -1,ఖాళీగా ఉన్నది.అదే విధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడిబండ గ్రామంలో వార్డెన్ పోస్ట్-1, పార్ట్ టైం టీచర్ పోస్ట్ -1, చౌకీ దార్ పోస్ట్ -1, హెడ్ కుక్ పోస్ట్ -1, అసిస్టెంట్ కుక్ పోస్టులు -2, ఖాళీగా ఉన్నాయి మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడకశిర గ్రామంలో పార్ట్ టైం టీచర్ పోస్ట్-1, చౌకిధర్ పోస్ట్ -1,హెడ్ కుక్ పోస్ట్-1, అసిస్టెంట్ కుక్ పోస్టులు -2 ఖాళీగా ఉన్నట్లు సమాచారం. దరఖాస్తు చేసుకోవడానికి అర్హులైన మహిళా అభ్యర్థులు వయస్సు 18 ఏళ్ల నుండి 45 సంవత్సరంల లోపు ఉండాలి. విద్యా అర్హత, మెరిట్, రోస్టర్, కులం,అనుభవం తదితర పరిశీలించి జిల్లా స్థాయిలో ఏర్పాటు చేయబడిన జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఒక కమిటీ ద్వారా 1:1 పద్ధతిలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు ఈనెల 23, 24 వ తేదీ ఉంటుందని సమాచారం.

# ప్రజలతోనే మా పయనం

### – మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ప్రజా సేవ చేయాలనే తలంపుతో రాజకీయ అరంగేట్రం చేశానని, అప్పటి నుండి నితరంతం ప్రజల్లోనే ఉంటున్నాని, నా ఊపిరి ఉన్నంత వరకు ప్రజలతోనే నా పయనమని మాజీ ఎమ్మెల్యే, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయదుర్గంలో పర్యటించిన ఆయన భాజపా నాయకులు, కార్యకర్తలు, మిత్రులు మరియు అభిమానులతో చిట్ చాట్ చేశారు. నన్ను నమ్మిన ప్రజలను, కార్యకర్తలను ఎన్నటికీ మరచిపోనని, అవసరమైనప్పుడు తనవంతుగా సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. స్థానిక ఎన్నికలు 2027కు వాయిదా పడినందున ఇప్పుడు రాజకీయాల గురించి మాట్లాడడం లేదన్నారు. అయితే రాష్ట్రంతో పాటు రాయదుర్గం నియోజకవర్గంలో బీజేపీని బలోపేతం చేయడమే తన కర్తవ్యమన్నారు. తాను ఎవరి గురించి విమర్శలు చేయబోనని, నాపై ఆరోపణలు చేస్తే మాత్రం సహించేది లేదని, అవతలి వ్యక్తుల క్రియకు నా ప్రతిక్రియ మాత్రం ఘాటుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ శ్రీనివాస్ యాదవ్, కౌన్సిలర్లు డిష్ గోవిందు, పెద్ద వన్నూరప్ప, షబ్బీర్, ఐనాపురం మంజునాథ, ముస్తాక్, డాక్టర్ మల్లి, ఏటూరి మహేష్, లారీ బుజ్జి, వీరాపురం బొమ్మంతరాజు, మల్లాపురం శివారెడ్డి, చదం గొల్లలదొడ్డి తిప్పేస్వామి, రేకులకుంట శివారెడ్డి, జకాతి కిష్ట, ఓబ నాగరాజు, వైజాగ్ రవి, 30వ వార్డు సత్తి, మాజీ కౌన్సిలర్ ముచ్చిగ నాగరాజు, శ్రీనివాసులు, వాల్మీకి పవన్, 13వ వార్డు హనుమంతరాయుడు, జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం తగదు



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో 441 మంది ఊపాధ్యాయులకు సాంకేతిక లోపాల మధ్య ఈనెల 7న ఫేషియల్ అటెండెన్స్ సాయంత్రం (అవుట్ టైం) పూట వేయలేదని నోటీసులు, సంజాయిషి కోరడం అత్యంత బాధాకరం.యాప్‌లు, అటెండెన్స్ సిస్టమ్ సరిగా పనిచేయడం లేదు.ముందు వాటిని సవరించాలి, ఉపాధ్యాయులను కాదు. పనిచేస్తున్న ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేయవద్దని, ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులు భయపెట్టే చర్యలు తక్షణమే నిలిపివేయాలి.షోకాజ్ నోటీసులు, సంజాయిషీ వెంటనే ఉపసంహరించుకోవాలి అని పిఎస్ హెచ్ ఎమ్ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు పి మహబూబ్ షరీఫ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బండారు సూర్యనారాయణ, కార్యదర్శులు రవీంద్ర నాయక్, అనితారెడ్డి, గంగయ్యలు డిమాండ్ చేశారు.

## విశ్రాంత ఉద్యోగి కిష్టప్ప మృతి



**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి డిపో నందు అసిస్టెంట్ డిపో క్లర్క్ గా, అనంతపురం నందు తనిఖీ అధికారిగా విశేష సేవలు అందించి అందరి అందరి అభిమానం పొంది, ఏపీఎస్ ఆర్టీసీలో పదవీ విరమణ చెందిన కుటాగుళ్ళకు చెందిన కిష్టప్పశుక్రవారం మృతి చెందారు. కిష్టప్ప పార్థివదేహాన్ని కదిరి డిపో రిటైర్డ్ ఉద్యోగుల సంక్షమ సంఘం నాయకులు తిరుపాలు, నరసింగరావు, హరి మోహన్, రమణ స్వామి, రమణారెడ్డి, బాల ముని,నారాయణ, పాపన్న, తదితరులు సందర్శించి నివాళులుర్పించారు. ఈ సందర్భంగా సంక్షమ సంఘం నుండి రూ.5వేలు గౌరవాధ్యక్షుడు వాల్మీకి పవన్ కుమార్ రెడ్డి రూ. 5వేలు, మొత్తం పదివేల రూపాయలు దహన సంస్కారాల కోసం కిష్టప్ప కుమారుడు, సిపిఐ నేత మనోహర్ కి అందజేశారు. 10 రోజుల క్రితం కిష్టప్ప భార్య కూడా చనిపోయింది. కిష్టప్ప కు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె



**నల్లమాడ, మేజర్ న్యూస్:** మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పురుషోత్తం గురువారం కొత్తచెరువు నందు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శుక్రవారం మృతుడి కుటుంబాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని, సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగానే మృతుడి తండ్రి శ్రీరాములు ఓదార్చి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆపై ఎమ్మెల్యే సింధూర రెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు, ఏపీడీ రమేష్ బాబు, ఎంపీడీవో కార్యాలయం ఏవో శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ పట్టాభి రామస్వామి బ్రహ్మోత్సవాలకు 10116/- వితరణ



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** పట్టణం లో అత్యంత వైభవంగా జరిగే శ్రీ పట్టాభిరామ స్వామి బ్రహ్మోత్సవాలకు, భగవంతుని సేవే పరమ ధర్మమని భావించి, నీ స్వార్థ సేవాభావంతో కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జి. కుబేర్ నీ స్వార్థ సేవాభావంతో కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జి. కుబేర యాదవ్ 10116/- రూపాయలు ట్రస్ట్ కు సమర్పించారు. అలాగే చెర్లోపల్లి లో అయ్యప్ప స్వాములులకు, శివ స్వాములకు అన్నదాన కార్యక్రమానికి 15000/- రూపాయలు, చిన్నంపల్లి కరి బసవేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి, 17000/- రూపాయలు సమర్పించారు. భక్తితో చేసిన ఈ చిన్న సేవా భగవంతుని కృపగా మారుతుంది, అనడానికి ఈ సేవ కార్యక్రమం నిదర్శనం. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం, దేవునికి చేసే గొప్ప పూజతో సమానం అలాంటి మహత్తర సేవను స్వయంగా ముందుండి నిర్వహించినందుకు కుబేర యాదవ్ సేవా మనసుకు మనమందరం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుదాం. ఇలాంటి సేవకార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా నిలిచి, మన సమాజంలో భక్తి, సేవ, ఐక్యత మరింత పెరగాలని కోరుకుందాం. శ్రీ పట్టాభిరామ స్వామి ఆశీస్సులతో కుబేర యాదవ్, వారి కుటుంబానికి, ఆయురారోగ్యాలు, కుటుంబ శ్రేయస్సు సదా కలగాలని ఆ స్వామి వారిని ప్రార్థిద్దాం.ఈ నగదు ను ట్రస్ట్ సభ్యులు సునీల్ ప్రదీప్ స్వాములకు సమర్పించారు.

# ప్రజా సమస్యలపై దృష్టి సారించండి



## ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యే సింధూర రెడ్డి

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలపై కార్యాలయాల చుట్టూ అదేపనిగా తిప్పుకొని విసిగించవద్దని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వ అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని ఐటిఐ ప్రాంగణంలో పుట్టపర్తి నియోజకవర్గంలో ఓబులదేవరచెరువు, నల్లమాడ, అమడగూరు మండలాల ప్రజలతో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. ప్రజలు జిల్లాస్థాయికి నియోజకవర్గ స్థాయిలో ప్రజలకు వచ్చి పోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని భావించి నియోజకవర్గ స్థాయి లో ప్రతి శుక్రవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా గ్రీవెన్స్ ను ఈ మూడు మండలాలకు సంబంధించిన పుట్టపర్తిలో ఆ మూడు మండలాలకు సంబంధించి ఓడిచెరువులో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఏమైనా సమస్యపై అధికారుల వద్దకు వస్తే తక్షణమే వాటి పరిష్కారానికి ప్రభుత్వ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ప్రజాసేవ యే పరమావధిగా పనిచేసే అధికారులకు భవిష్యత్తులో వారికి అన్ని విధాలుగా తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. గతంలో ప్రజా గ్రీవెన్స్ లో వచ్చిన అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా తక్షణం ప్రజలకు న్యాయ పరిష్కారం చేయాలని సూచించారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నేత రాష్ట్ర విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రత్యేకంగా ప్రజా గ్రీవెన్స్ పై ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. అంటీ కాకుండా జిల్లా స్థాయిలో కలెక్టర్ జిల్లా యంత్రాంగం ప్రతి సోమవారం ప్రజా గ్రీవెన్స్ నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యేలు మంత్రులు ప్రతి శుక్రవారం ఆయా నియోజకవర్గాల్లో ప్రజా దర్బార్ ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో రెవిన్యూ సమస్యలు , విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, ఉపాధి హామీ బిల్లులు డ్రిప్పు , స్ప్రింకర్లు, నూతన పింఛన్లు, గృహాలు తదితర సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అర్జీలు అందజేశారు. ప్రజా గ్రీవెన్స్ కు వచ్చిన ప్రజలు ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓడి చెరువు మండల టిడిపి కన్వీనర్ జయచంద్ర, అమడగూరు మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, నల్లమాడ మండల కన్వీనర్ మైలే శంకర్, మాజీ జడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, చెరువు సంఘం అధ్యక్షులు బొడ్డు జయన్న ,ఓడిచెరువు మండల సహకార సొసైటీ అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాషా, శివారెడ్డి, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ వైస్ ప్రెసిడెంట్ ప్రేమనాథరెడ్డి డైరెక్టర్లు నిజాం వలి, నంజప్ప, కంచి సురేష్, బుద్దల ప్రవీణ గోపీనాథ్ రెడ్డి, మస్తానమ్మ, తహశీల్దార్లు శ్రీనివాసరెడ్డి,రామనాథ్ రెడ్డి, ఎంపీడీవోలు శివప్రసాద్ రెడ్డి , మునెప్ప, సెరికల్చర్ ఏడి వెంకటరమణ నాయక్, ఏవో గజ్జల శ్రీనివాస్ రెడ్డి, సీఐ భాస్కర్ గౌడ్ ,ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి, ఎపిడి రమేష్ బాబు, ఏపీఓలు, సిబ్బంది ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు ఎంపీటీసీ శ్రీనివాసులు , కూటమి పార్టీల నాయకులు అంజినప్ప,శ్రీనివాస్ నాయక్ ,ఓబుల్ రెడ్డి , లక్ష్మనారాయణ రెడ్డి , కొత్త సుధాకర్ రెడ్డి, గంటా శ్రీనివాస్ ,సౌదీ నాగరాజు, రామంజుల నాయుడు కుమార్ రాయల్, నాగేందర్ రెడ్డి, గ్రామ పంచాయ తీకార్యదర్శులు ,సచివాలయ ఉద్యోగులు, ఐసీడీఎస్ ,వెలుగు ,వ్యవసాయం ,గ్రామీణాభివృద్ధి , ఆర్డబ్ల్యూ ఎస్ శాఖ ఇతర శాఖల అధికారులు , ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# ప్రారంభమైన మెగా సంక్రాంతి సందడి

**వి మెగా త్రివేణి థియేటర్లో చిరు అభిమానుల కోలాహలం**

**చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవికుమార్ ఆధ్వర్యంలో మొదటి టికెట్ వేలం పాట..**

**మూడు భారీ క్రేన్లతో మెగాస్టార్ చిరంజీవి పోస్టర్లు ఆవిష్కరణ**

**ముఖ్య అతిథిగా హాజరైన జనసేన జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ టీసీ వరుణ్**




**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** మెగాస్టార్ చిరంజీవి నటించిన ఫ్యామిలీ ఎంటర్టైనర్ మన శంకర వరప్రసాద్ చిత్రం విడుదలకు సిద్ధం కావడంతో మెగా సంక్రాంతి ముందుగానే ప్రారంభమైంది. చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవికుమార్ ఆధ్వర్యంలో వి మెగా త్రివేణి థియేటర్ కాంప్లెక్స్ లో చిరు అభిమానులు సందడి చేశారు. మూడు భారీ క్రేన్లతో మెగాస్టార్ చిరంజీవి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మన శంకర వరప్రసాద్ చిత్రం తొలి టికెట్ వేలంపాట నిర్వహించగా.. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసి వరుణ్ హాజరయ్యారు. ఈ వేలంపాటలో మొదటి టికెట్ ను తేజస్ రాయల్ రూ. 1,15,000 లక్షలకు సొంతం చేసుకున్నారు. రెండవ టికెట్ రామ్ చరణ్ ఫాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, నూర్ భాషా కార్పొరేషన్ డైరెక్టర్ ఇమామ్ హుస్సేన్ రూ. 30 వేలకు సొంతం చేసుకున్నారు. మూడవ టికెట్ జనసేన నాయకులు ధరజ్ భాష రూ. 10 వేలకు కైవసం చేసుకున్నారు. ఇప్పటికే సినిమా పై మెగా అర్చనలు ఉండడంతో తమ అభిమాన నటుడు చిరంజీవికి దిష్టి తగలకూడదన్న ఉద్దేశంతో మహిళలు గుమ్మడికాయలతో దిష్టి తీశారు. డీజే పెట్టి చిరు పాటలకు అభిమానులు చిందులు వేశారు. కార్యక్రమంలో సీనియర్ మెగా అభిమానులు, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పంట నష్టపరిహారం చెల్లించండి

**గవిశిద్దేశ్వర స్టీల్ ప్లాంట్ బాధిత రైతుల ఆందోళన**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి, స్టీల్ ప్లాంట్ నుండి వచ్చే దుమ్ముదూళి వల్ల పంటలు సక్రమంగా పెరగక, పెరిగినా దిగుబడులు రాకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని. మాకు వంట నష్టపరిహారం చెల్లించాలంటూ మండలంలోని రాయంపల్లి గ్రామం వద్ద ఉన్న గవిశిద్దేశ్వర స్టీల్ ప్లాంట్ వద్ద బాధిత రైతులు శుక్రవారం ఆంధోళన చేపట్టారు. పరిశ్రమ వెదజల్లుతున్న కాలుష్యం, దుమ్ము దూళి వల్ల ఆశించిన మేర పంటల దిగుబడి రావడం లేదని రైతులు గురుసిద్దస్వామి, గోవింద, మోహన్, సుధీర్, నాగరాజు, శశిధర్, కిష్టప్ప, రాజు, భీమ వాపోయారు. మాకు న్యాయం చేయకపోతే వచ్చే సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేపడతామని వారు పరిశ్రమ యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి 15 ఏళ్లు గడుస్తున్నా రైతులకు ఎటువంటి నష్టపరిహారం చెల్లించలేదని వారు ఆరోపించారు. గట్టిగా ప్రశ్నిస్తే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని మండిపడ్డారు. రైతుల ఆందోళన గురించి తెలుసుకున్న అర్బన్ ఎస్ఐ ప్రసాద్ ఫ్యాక్టరీ వద్దకు చేరుకున్నారు. రైతులకు న్యాయం చేస్తామని యాజమాన్యం తో చెప్పించడంతో రైతులు ఆందోళన విరమించారు.



# రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా నివారించడానికి తనవంతు కృషి చేస్తామని గుంతకల్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నీలం వెంకట రాజాబాబు ప్రతిజ్ఞ చేయించారు. శుక్రవారం గుంతకల్లు ఆర్టీవో కార్యాలయానికి డ్రైవింగ్ లైసెన్స్, లర్నర్ లైసెన్స్ కోసం, ఇతర పనుల నిమిత్తం వచ్చిన వారందరితో రహదారి భద్రత తనవంతుగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని పలువురుతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా రహదారి నాగరికతకు చిహ్నమని, ప్రయాణం ప్రగతికి సంకేతమని, సాంకేతిక యుగ వారసులమైన మనకు ప్రయాణం ఒక తప్పనిసరి అవసరమని అన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, ట్రాఫిక్ పోలీసులను గౌరవిస్తూ, వాహనాలను వినియోగించడం మన కర్తవ్యమని, కాబట్టి జీబ్రాక్రాసింగ్ వద్ద మాత్రమే రోడ్డు దాటడం, బస్సు ఆగినప్పుడు మాత్రమే ఎక్కడం శ్రేయస్సుకరమని తెలిపారు. ప్రాణం ఎంతో విలువైనదని, హెల్మెట్, సీటెబెల్ట్ లేకుండా మితిమీరిన వేగంతో, నిర్లక్ష్యంతో, అవగాహనా రాహిత్యంతో వాహనాలు నడపడం ప్రమాదం అని దిద్దుకోలేని తప్పు చేసినవారం అవుతామని పేర్కొన్నారు. తగిన వయస్సు లేకుండా, లైసెన్స్ లేకుండా, సెల్ఫోనులో మాట్లాడుతూ, మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపడం జీవితాలను నాశనం చేస్తుందని, రహదారులు నీడ నిచ్చే చెట్లతో మెరిసిపోవాలె తప్ప రక్తపు మరకలతో తడిసిపోకూడదని విజ్ఞతతో వ్యవహరిస్తానని ఆత్మసాక్షగా ప్రమాణం చేస్తున్నానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్టివో కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దొంగల హల్చల్..
# ఆందోళనలో రైతన్నలు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** శుక్రవారం తెల్లవారుజామున ముదిగుబ్బ పాత ఊరికి కూతవేటు దూరంలో నలుగురు రైతులకు చెందిన వ్యవసాయ తోటల లోని విద్యుత్ కేబుల్ లను ఒకే సమయంలో దొంగలు ఎత్తుకెళ్లడంతో రైతులు భయాందోళనలు వ్యక్తం చేశారు. పట్టణ శివారులోని బాసినేని హేమేంద్ర అనే రైతుకు చెందిన సుమారు 15 మీటర్లు, హనీఫ్ అనే రైతుకు చెందిన 40 మీటర్లు, గోనుగుంట్ల కిష్టప్ప అనే రైతుకు చెందిన 18 మీటర్లు, సురేంద్ర నాయక్ అనే రైతుకు చెందిన 20 మీటర్లు, బాబు నాయక్ అనే రైతుకు చెందిన 20 మీటర్ల విద్యుత్ కేబు ల్ లను ఒకే సమయం లో దొంగలు ఎత్తుకెళ్లడంతో గమనించిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా బాధిత రైతు కేంద్ర మాట్లాడుతూ తన రెండు ఎకరాల పొలం లో టమోటా, హనీ ఏడు ఎకరాలలో వేరుశనగ, కిష్టప్ప మూడు ఎకరాలలో వేరుశనగ, సురేంద్ర నాయక్ 2 ఎకరాలలో వేరుశనగ బాబు నాయక్ తన మూడు ఎకరాలలో వేరుశనగ కళింగర పంట సాగు చేశామన్నారు. గురువారం రాత్రి సాగు చేసిన పంటకు నీటి తడులు అందించి అనంతరం ఇంటికి వెళ్ళామని, శుక్రవారం తెల్లవారుజామున తోట వద్దకు వెళ్లగా విద్యుత్తు మోటార్లకు చెందిన విద్యుత్ కేబులు చోరీకి గురి అయినట్లు గుర్తించామన్నారు. సాగు ద్వారా నష్టపోతున్న తాము విద్యుత్ మోటార్ల కింద వేలాది రూపాయలు వ్యయం చేసి పంటలను సాగుచేశామని అనుకోని ఉపద్రవంలా విద్యుత్ కేబుల్ చోరీకి గురి కావడంతో సాగు చేసిన పంట దెబ్బతినే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ మూడు దఫాలుగా దొంగలు పడి విద్యుత్ కేబుల్ లో ఎత్తుకెళ్లారని నిరంతరం ఈ ప్రక్రియ సాగుతుండడంతో వాటిని అరికట్టలేక ఇబ్బందులకు గురి అవుతున్నామన్నారు. ఈ సంఘటనలో నలుగురు రైతులకు చెందిన సుమారు 100 మీటర్ల విద్యుత్ కేబుల్ లను దొంగలు తస్కరించడం జరిగిందన్నారు. పట్టణ శివారులోని పొలాలకు రక్షణ లేకపోవడంతో దూరప్రాంతాలలో రైతులు భయాందోళనలు వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## సీసీ రోడ్ల ఆక్రమణలపై ప్రజా గ్రీవెన్స్ లో
# ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ఫిర్యాదు



**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని జౌకలకొత్తపల్లి పంచాయతీ ఇద్దేవాండ్లపల్లిలో సీసీ ప్రధాన రోడ్లపై అక్రమణలపై గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆక్రమణలపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎస్. శ్రీనివాసులు, మహేష్, రాము, సురేష్, వెంకటరమణ, శంకరప్ప ,నారాయణప్ప మాట్లాడుతూ గ్రామంలో కొందరు వ్యక్తులు సీసీ రోడ్లను ఆక్రమించిన కట్టడాలు నిర్మించడం తో రోడ్ల వెడల్పు తగ్గిపోయి వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీసీ రోడ్లపై అక్రమణల కారణంగా గ్రామ అభివృద్ధి పనులు నిలిచిపోవడం తో పాటు ప్రజా రవాణాకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అలాగే గ్రామంలోని రామాలయం దేవాలయం పునర్నిర్మాణ పనులను చేపట్టనున్న నేపథ్యంలో నిర్మాణానికి అవసరమైన సామగ్రి రవాణా కూడా రోడ్ల సమస్య వల్ల కష్టతరంగా మారే పరిస్థితి ఏర్పడుతుంది అని పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చొరవ తో గ్రామ రామాలయం దేవాలయ అభివృద్ధి కోసం తిరుమల తిరుపతి దేవస్థానాల టీటీడీ అధికారులతో చర్చించి సుమారు రూ.15 లక్షల నిధులు మంజూరు చేయించేందుకు హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో నెలకొన్న రోడ్ల సమస్యతో పాటు దేవాలయ అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులు సమగ్రంగా స్పందించి తక్షణమే చర్యలు చేపట్టాలని గ్రామస్తులు ఎమ్మెల్యేకి విన్నవించారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సంబంధిత అధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## బ్లూమూన్ పాఠశాలలో
# సంక్రాంతి సంబరాలు

**- ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందించిన చైర్మన్ శివశంకర్**
**- సాంప్రదాయ దుస్తులతో వేడుకలో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు**




**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణ సమీపంలోని అనంతపురం రోడ్డు గంగమ్మమోరి వద్దనున్న బ్లూమూన్ ఇంగ్లీష్ మీడియం ఇంటర్నేషనల్ పాఠశాల నందు శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు విద్యాసంస్థల చైర్మన్ మంచి శివశంకర్, కో చైర్ పర్సన్ శ్రీదేవి ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. సందర్భంగా పాఠశాల ఆవరణలో జరిగిన ఈ వేడుకల్లో చైర్మన్ తో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు సాంప్రదాయ వస్త్రాదరణ ధరించి పాల్గొనడం జరిగింది. భోగిమంటలతో పాటు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగానే ముగ్గుల పోటీల విజేతలకు చైర్మన్ మంచి శివశంకర్ బహుమతులు అందజేశారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని.. అలాగే ప్రతి విద్యార్థి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులకు కావాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షస్తున్నట్లు చైర్మన్ పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగానే విద్యార్థులు సాంస్కృతిక నృత్య ప్రదర్శన తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ లు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను
# వెంటనే అమలు చేయాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్**



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలో కదిరి గేట్ నందుగల నేతన్న విగ్రహం దగ్గర ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర క్యాలెండర్ ను చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ క్యాలెండర్ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ ఏ డి వో లు, సుబ్బా నాయుడు, శీను నాయక్, చేతివృత్తుదారుల రాష్ట్ర అధ్యక్షలు జింక చలపతి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమా యాదవ్ మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం అధికారం లో కి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్న కూడా చేనేత కార్మికులకు ఇచ్చినటువంటి హామీలను ఇంతవరకు ఏ ఒక్కటి కూడా నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతూ సమయాన్ని వృధా చేస్తున్నారే తప్ప ప్రజలకు మంచి జరిగే విధంగా పనిచేయడం లేదని ఆయన అన్నారు. చేనేత పరిశ్రమ చేనేత కార్మికుల మీద ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతోంది. అదేవిదంగా ఆగస్టు 7వ తేదీ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు, నేతన్న భరోసా కింద 25,000 వేల రూపాయలు, చేనేత కార్మికులకు 200 యూనిట్ల సబ్సిడీ కరెంటును, మరియు చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్న వారి కుటుంబాలకు ఎక్స్గ్రేషియా 10 లక్షల రూపాయలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షలు వెంకటస్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు,పట్టణ నాయకులు శ్రీధర్, నల్లగుండ్ల శివ, చెన్నం పల్లి శ్రీనివాసులు, రాజా, కొండ, మల్లికార్జున, సోమెందపల్లి నారాయణస్వామి, శ్రీనివాసులు, మరియు మహిళా సమైక్య లీడర్స్,లలితమ్మ లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రెయిన్బో పాఠశాలలో
# ముందస్తు సంక్రాంతి సంబరాలు



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** స్థానిక రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయ సింహా రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి ముందుగా విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని పాఠశాల ప్రాంగణాన్ని రకరకాల రంగుల రంగవల్లికలతో ముస్తాబు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రు లకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానోపాధ్యాయులు ప్రధానం చేయడం జరిగింది. సంప్రదాయ వస్త్రాధారణతో పిల్లలందరూ పాఠశాలకు విచ్చేసి సంక్రాంతి పండుగ విశిష్టతను తెలిపే పలు రకాల సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముగించిన తల్లిదండ్రులు, పిల్లల్ని, ఉపాధ్యాయులు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అభినందించడం జరిగింది.

## హరీష్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు




**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎం ఎస్ కిరణ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలు అంతరించకుండా విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్న ట్లు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలకు మంచి జరిగి, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఆయన ముందుగా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే సందర్భంలో తల్లిదండ్రులకు, విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి దాదాపు రూ.12 వేలు విలువ చేసే బహుమతులు వారికి అందజేశారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో బోగి మంటలు వేశారు. అక్కడే స్వీట్ పొంగల్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. కాగా 1వ తరగతి చదువుతున్న అతికుర్రహ్మాన్ వేసిన హరిదాసు వేషధారణ చూపరులను ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి విద్యామందిర్‌లో
# ముందస్తు సంక్రాంతి వేడుకలు



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొక్కంటి క్రాస్‌లోని శ్రీ సరస్వతి విద్యామందిర్ హైస్కూల్‌లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం పిల్లల సందడితో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. రంగురంగుల ముగ్గు లతో విద్యార్థులు పాఠశాల ప్రాంగణాన్ని అలంకరించగా, భోగి మంటలు, ఆటపాటలు, సాంప్రదాయ కార్యక్రమాలతో చిన్నారులు అందరినీ ఆకట్టుకున్నారు. సంప్రదాయ వస్త్రధారణతో విద్యార్థులు పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సనత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని, సంక్రాంతి పండుగ ప్రాముఖ్యత, భారతీయ సంస్కృతి విలువలను పిల్లలకు వివరించారు. పండుగలు మన సంప్రదాయాలను కాపాడుతూ, కుటుంబ బంధాలు మరింత బలపరుస్తాయని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ పి.జి. నరేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పండుగ ఉత్సాహంతో నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థుల కు మధుర జ్ఞాపకంగా నిలిచాయి.





# తాగునీటి సమస్య పరిష్కరించిన రామచంద్రప్ప...

**రామచంద్రప్పకు కృతజ్ఞతలు తెలిపిన స్కూల్ సిబ్బంది, ప్రజలు**

**మా గ్రామ అభివృద్ధి నా ధ్యేయం.. కురుబ రామచంద్రప్ప**

కళ్యాణదుర్గం మేజర్ న్యూస్ : విద్యార్థుల తాగునీటి సమస్యను పరిష్కరించి, మానవత్వం చాటుకున్న గుండిగానపల్లి రామచంద్రప్పకు గ్రామ ప్రజలు విద్యార్థులు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. బ్రహ్మసముద్రం మండలం పరిధిలోని గుండి గానపల్లి గ్రామంలో హైస్కూల్లో తాగునీటి సమస్యతో విద్యార్థులు చాలా రోజుల నుంచి ఇబ్బంది పడుతున్న సమస్యను, తన సొంత నిధులతో దాదాపుగా 45 వేల రూపాయలు ఖర్చు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించి విద్యార్థుల దాహాన్ని తీర్చాడని, గ్రామ ప్రజలు ఉపాధ్యాయులు రామచంద్రప్ప కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా రామచంద్రప్ప మాట్లాడుతూ... ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రతి గ్రామానికి పార్టీలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధిని చూసి, ఎమ్మెల్యే సురేందర్ బాబుకు ఆకర్షిణితునై మా గ్రామ అభివృద్ధికి నా సొంత నిధులను ఖర్చు చేసి గ్రామ అభివృద్ధి కృషి చేయాలని సంకల్పంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేని ఆదర్శంగా తీసుకొని మా గ్రామాన్ని తీర్చిదిద్దడానికి శక్తివంచనీయ లేకుండా గ్రామ అభివృద్ధికి నా సొంత నిధులతో పాటు ఎమ్మెల్యే సహాయ సహకారాలతో గుండి గానపల్లి గ్రామాన్ని తీర్చిదిద్దుతానని రామచంద్రప్ప పేర్కొన్నారు. అనంతరం రామచంద్రపుకు గ్రామ ప్రజలు హై స్కూల్ ఉపాధ్యాయులు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కురబ స్టేట్ డైరెక్టర్ నీల స్వామి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నాగిరెడ్డి, బ్రహ్మసముద్రం మండలం డీలర్ సంఘం అధ్యక్షుడు కురి మల్లికార్జున, బొజ్జన్న గౌడ్, తిప్పే స్వామి, డీలర్ కేశవ్ ఉపాధ్యాయులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# ఉరవకొండలో జై భీమ్ రావ్ భారత్ పార్టీ, మండల నూతన కమిటీ ఎన్నిక

**జిల్లా కో కన్వీనర్ కురుబ నారాయణ**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జెబిపి) వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ నాయకత్వాన్ని బలపరుస్తూ, పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఉరవకొండ మండల నూతన కమిటీని ఎంపిక చేశారు. అనంతపురం జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ ఆదేశాల మేరకు, జిల్లా కో-కన్వీనర్ కురుబ నారాయణ ఆధ్వర్యంలో ఈ ఎంపిక ప్రక్రియ జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులకు కురుబ నారాయణ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం జెబిపి నిరంతరం కృషి చేస్తుందని, నూతన కమిటీ సభ్యులు పార్టీ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. నూతన మండల కమిటీ సభ్యుల వివరాలను వెల్లడించారు. మండల అధ్యక్షులు గా అనీఫ్, మండల ఉపాధ్యక్షులు బోయ మధు, మండల ప్రధాన కార్యదర్శి బెస్త సునీల్ కుమార్, మండల కార్యదర్శి షేక్ వన్నూర్, మండల కోశాధికారి బెస్త నరేష్, మండల ప్రచార కార్యదర్శి బెస్త సుధాకర్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ, మహిళా అధ్యక్షురాలు మైమున, కార్యకర్తలు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో మండల వ్యాప్తంగా పార్టీని మరింత పటిష్టం చేస్తామని నూతన సభ్యులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.



# సంక్రాంతి పండుగ ఆనందానికి సంతోషానికి ప్రతీక...

**సన్ రైజర్స్ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు**

**విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు**

**గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం**

**ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎస్ఐ శివ**

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ ఆనందానికి సంతోషానికి ప్రతీక అని యస్ఐ శివ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన బెళు గుప్ప సన్ రైజర్స్ పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ మారెన్న అధ్యక్షతన ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందస్తు సంక్రాంతి వేడుకల సందర్భంగా పాఠశాలలో పచ్చటి పైర్లు, ఎద్దుల బండ్లు, ధాన్య రాసులు,కోడి పుంజులు, హరిదాసు, ముత్యాల ముగ్గులతో పల్లెటూరి వాతావరణన్ని కళ్ళకు కట్టినట్లుగా చూపారు. సాంప్రదాయబద్ధంగా చిన్నారులకు భోగి పళ్ళు పోసి హారతులు ఇచ్చారు. విద్యార్థుల తల్లులకు ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముందస్తు సంక్రాంతి వేడుకల కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఎస్ఐ శివ, ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్ఐ శివ మాట్లాడుతూ సంక్రాంతి మకర సంక్రాంతి (మకర సంక్రాంతి) అనేది సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే రోజున జరుపుకునే ఒక ముఖ్యమైన పంటల పండుగ. ఇది ఉత్తరాయణం ప్రారంభాన్ని సూచిస్తుంది. రైతులు పంటల కోసం ప్రకృతికి కృతజ్ఞతలు తెలుపుతారన్నారు. ముఖ్యంగా మహిళలు ఇంటిముందు ముగ్గులు భోగి మంటలు పిండివంటలతో సంబరాలు చేసుకుంటారు. సూర్యుడు మకర రాశిలోకి మారడం దాని ప్రధాన అంశం ఇది ఆరు నెలలు ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభాన్ని సూచిస్తుందన్నారు. రైతులు తమ పంటల కోత మరియు నూర్ పీడీలు పూర్తి అయిన సందర్భంగా



పశువులను పూజిస్తూ సంక్రాంతిని జరుపుకుంటారన్నారు. ప్రకృతి పశువులకు కృతజ్ఞతలు చెప్పుకునే పండుగ ఈ పండుగను భోగి మకర సంక్రాంతి కనుమ ముక్కనుమగా నాలుగు రోజులుగా జరుపుకుంటారన్నారు. సన్ రైజర్స్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు చిన్ననాటి నుంచే సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థుల తల్లులకు నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం చిన్నారులు సంక్రాంతి సంబరాల్లో భాగంగా చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివ, కరస్పాండెంట్ మారెన్న, డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు ప్రమీల, విమల,రజిత లక్ష్మ, భువనేశ్వరితో పాటు వీణా టీచర్, ఉపాధ్యాయ బృందం సంధ్య, శైలజ, భారతి, రషీద, ఎర్రి స్వామి, నాగవేణి, శిరీష, నవీన, మాల శ్రీ, అంజలి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

**శిరిడి సాయి స్కూల్ కరస్పాండెంట్ ముత్యాలప్ప**

రామగిరి మేజర్ న్యూస్ : సమాజ క్షమం కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను గౌరవించుకోవడం మన అందరి బాధ్యత అని రామగిరి శిరిడి సాయి విద్యానికేతన్ అధినేత శ్రీ ముత్యాలప్ప అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శుక్రవారం పాఠశాల ఆవరణలో పారిశుద్ధ్య కార్మికులకు ఘనంగా సన్మానం చేసి, నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజాన్ని రోగాల బారి నుండి రక్షస్తూ, పరిసరాల పరిశుభ్రత కోసం కష్టపడే కార్మికులకు తమ వంతుగా చిన్న సాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. పండుగ పూట వారి ముఖాల్లో చిరునవ్వు చూడటమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

కార్యక్రమ విశేషాలు: లి ఘన సన్మానం: కార్మికులను శాలువాలతో సత్కరించి గౌరవించారు. లి వస్త్రదానం: పండుగ కానుకగా అందరికీ కొత్త బట్టలను అందజేశారు. లి అభినందనలు: విద్యాబోధనతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న పాఠశాల యాజమాన్యాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు కార్మికులు పాల్గొన్నారు.

# మృతి చెందిన టిడిపి కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మారుతీ నాయుడు

శింగనమల,మేజర్ న్యూస్ :

శింగనమల మండలం కల్లుమడి గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి కార్యకర్త పత్ర సురేష్ విద్యుత్ షాక్ తో మృతి చెందగా విషయం తెలుసుకున్న టిడిపి పార్టీ మండల కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు సురేష్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాలర్పించారు.



అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురేష్ కుటుంబానాకి టిడిపి పార్టీ అండగా వుంటుందని భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ప్రెసిడెంట్ గుర్రం లక్ష్మనారాయణ,టిడిపి నాయకులు చితంబరిదొర, ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షత మాతృత్వ అభయాన పథకం కార్యక్రమం

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పీఎంఎస్ఎంఎ) ప్రధానమంత్రి సురక్షత మాతృత్వ అభయాన పథకం భాగంగా డా టి ప్రియాంక ఆధ్వర్యంలో ప్రతి నెల హైరిస్క్ గర్భవతులను గుర్తించి, శుక్రవారం గర్భిణీ స్త్రీలను పరీక్షంచి వారికి రక్త శాతం, బిపి పరీక్షలు చేయడం, గర్భిణీ స్త్రీలకు, అంగన్వాడి కేంద్రంలో ఇచ్చు పౌష్టికా హారం, మంచి ఆకుకూరలు తీసుకోవాలని ఆరోగ్య సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. గర్భిణీ స్త్రీలు, బాలింతలు మాత శిశు మరణాలు జరగకుండా చూసుకోవాలని తలలకు తెలిపారు. నిమోనియా ఊపిరితిత్తులు ప్రాణాంతక వ్యాధులపై అవగాహన కల్పించి వ్యాధి ఎలా నివారించాలి తెలిపారు. మీ బిడ్డకు సకాలంలో టీకాలు వేయించండి, పరిశుభ్రతపై క్రమం తప్పకుండా చేతులు కడుకోవాలని, ఎన్ సి డిసి డి ఓ 4 లో క్యాన్సర్ స్క్రీనింగ్లు బ్రెస్ట్ క్యాన్సర్, సర్వేకల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్ క్యాన్సర్లపై పరీక్ష నిర్వహించి లక్షణాలు గుర్తించి అలాంటి కేసులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరుగుతుందని తెలిపారు. లేట్ పాటిల్ చంద్రశేఖర్ రెడ్డి కుమారుడు పాటిల్ కొండారెడ్డి ఆధ్వర్యంలో 100మంది గర్భిణీ స్త్రీలకు ఉచిత భోజనము నిర్వహించారు, ఈ కార్యక్రమంలో డా టి ప్రియాంక, హెల్త్ సూపర్వైజర్స్ కె వెంకటరమణ, పద్మావతి సిహెచ్ఓ, పిహెచ్ఎన్ సరోజ, ల్యాబ్ టెక్నీషియన్ నవీన్, ఫార్మర్ సిస్టర్ రాంబాబు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## దీక్షత పాఠశాలలో వైభవంగా సంక్రాంతి సంబరాలు:

### పాఠశాల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కరస్పాండెంట్ చంద్రశేఖర్ రెడ్డి



రామగిరి మేజర్ న్యూస్ మండల పరిధిలోని పేరూరు 'దీక్షత పాఠశాల'లో సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. పండుగ వాతావరణం ఉట్టిపడేలా పాఠశాల ఆవరణను రంగవల్లులు, తోరణాలతో సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు టిడిపిపార్టీనాయకులు కూడా పాల్గొని క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులకు చదువుతో పాటు మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పాఠశాలలో ఇటువంటి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ మన రైతులకు, తెలుగు లోగిళ్లకు ఇచ్చే ప్రాముఖ్యతను ఆయన వివరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తుల్లో హాజరై సందడి చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన కోలాటాలు, సంక్రాంతి పాటలు అలరించాయి. ముఖ్య అతిథులు: ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని నాయకులు కొనియాడారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఆపిలేపల్లిలో ముందస్తు సంక్రాంతి సంబరాలు.



కుందుర్పి మేజర్ న్యూస్ మండలపరిధిలోని అప్పిలేపల్లి ప్రభుత్వ పాఠశాలలోశుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరా లను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా పలువురు విద్యార్థులకు హరిదాసుల వేషాలు వేయించి భోగిమంటల చుట్టూ తిరుగుతూ సంతోషంగా పాటలు పాడుతూ సంబరాలు చేసుకున్నారు.అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు భోగి పండ్లుపోసి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు హనుమంత రాయుడు,నాగేశ్వరి,సురేష్, లోకేష్,రాజా పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ హాస్పిటల్‌లో మహిళా కార్మిక నాయకురాలిపై దాడి

### ఏజెన్సీ రౌడీగిరిని తీవ్రంగా ఖండిస్తున్నాం

అనంతపురం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఉద్యమ హెచ్చరిక సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి రాంగోపాల్ అనంతపురం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికురాలు, యూనియన్ అధ్యక్షురాలు నల్లమ్మపై పద్మావతి హౌస్‌కీపింగ్ ఏజెన్సీ యాజమాన్యం రౌడీలతో చేయించిన దాడిని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ రాంభూపాల్ తీవ్రంగా ఖండించారు. ఈరోజు ఉదయం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నల్లమ్మను ఆయన పరామర్శించారు. ఆయన వెంట సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.వి. నాయుడు, జిల్లా కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్, నగర కార్యదర్శి ఎస్. ముత్తుజ, జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి. రాంభూపాల్ మాట్లాడుతూ: గత 20 సంవత్సరాలుగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో శాశ్వత పనులు చేస్తున్న శానిటేషన్ కార్మికులను రెగ్యులర్ చేయకుండా, చాలీచాలని వేతనాలతో దోపిడీ చేస్తూ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. మూడు నెలల క్రితం ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న పద్మావతి ఏజెన్సీ లేబర్ చట్టాలను తుంగలో తొక్కుతూ, 50 సంవత్సరాలు పైబడిన కార్మికులను తొలగించే కుట్రకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ దౌర్జన్యానికి వ్యతిరేకంగా గత రెండు నెలలుగా కార్మికులు విజ్ఞప్తులు, ఆందోళనలు, రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. కార్మికుల డిమాండ్లకు సమాధానం చెప్పలేని ఏజెన్సీ యాజమాన్యం రౌడీగిరి ప్రదర్శిస్తూ, రెండు రోజుల క్రితం మహిళా నాయకురాలు నల్లమ్మపై అత్యంత పాశవికంగా దాడి చేయించిందని తెలిపారు. మహిళపై తాకరానిచోట దాడి చేయడం, అశ్లీలంగా దూషించడం అత్యంత అనాగరిక చర్య అని తీవ్రంగా ఖండించారు.

ఇంతటి ఘోర ఘటన జరిగినప్పటికీ, హాస్పిటల్ సూపర్డెంట్ మహిళ అయి



ఉండి కూడా స్పందించకపోవడం తీవ్రంగా ఖండనీయమన్నారు. పైగా ప్రైవేటు ఏజెన్సీ యాజమాన్యం తరఫున మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు. రెండు రోజులుగా చికిత్స పొందుతున్న మహిళా కార్మికురాలిని పరామర్శించకపోవడం మానవత్వహీనతకు నిదర్శనమన్నారు.

మహిళా నాయకురాలిపై దాడికి పాల్పడ్డ ఏజెన్సీ నిర్వాహకులు భాస్కర్ నాయుడు తదితరులు, రాజకీయ పలుకుబడి ఉందని చెప్పుకుంటూ, దాడికి గురైన మహిళ కుటుంబ సభ్యులపై కౌంటర్ కేసులు పెట్టేందుకు పోలీసుల సహకారంతో కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని లెక్కచేయకుండా ఏజెన్సీ యాజమాన్యం వ్యవహరించడం చట్టాన్ని అవమానపరచడమేనని స్పష్టం చేస్తూ తీవ్ర హెచ్చరిక చేశారు.

**తక్షణమే :** దాడికి పాల్పడ్డ నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- నల్లమ్మకు పూర్తి రక్షణ, న్యాయం కల్పించాలి
- కోర్టు ఆదేశాల ప్రకారం బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి
- 50 సంవత్సరాలు పైబడిన కార్మికుల తొలగింపు ప్రయత్నాలు తక్షణం ఆపాలి..లేకపోతే సీపీఎం, సీఐటీయూ సహా అన్ని ప్రజా సంఘాలు, ప్రజాసంఘాలు కలిసికట్టుగా జిల్లావ్యాప్తంగా తీవ్రమైన ఉద్యమాలు చేపడతామని వి .రాంభూపాల్ గట్టి హెచ్చరిక చేశారు. ఇది కార్మికుల సహన పరీక్ష కాదు -- పోరాటానికి స్పష్టమైన సంకేతం! కార్మికులపై దాడులు ఆపండి -- దోపిడీకి చెక్ పెట్టండి. మహిళా కార్మికురాలికి న్యాయం చేయాలి.

## గడువులోపే సరుకు రవాణా లక్ష్యన్ని ఛేదించిన గుంతకల్లు రైల్వే డివిజన్..

### -దాదాపు వేయిమంది కార్మికులకు పదోన్నతులు...

### -రైల్వే యంత్రాంగం నిబద్ధతకు నిదర్శనం...

### -ఎంప్లాయిస్ సంఘ్...

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ సరుకు రవాణా లక్ష్యన్ని నిర్ణీత కాలవ్యవధి లోపటే ఛేదించడంతో పాటు దాదాపు వేయి మంది రైల్వే సిబ్బందికి డిసెంబర్ ఆఖరు నాటికి పదోన్నతులు కల్పించడం చారిత్రాత్మకమని రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ గుంతకల్లు డివిజనల్ కార్యదర్శి కె.ప్రభాకర్ అన్నారు. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ నాటికి కేవలం 250 రోజుల్లోనే 10 మిలియన్ టన్నుల సరుకు రవాణాచేయడం ద్వారా గుంతకల్లు డివిజన్ ఫ్రైట్ లోడింగ్ లో టాప్ రికార్డుగా నిలిచిందన్నారు. గుంతకల్లు డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డి ఆర్ ఎం సుధాకర్ ల అధ్వర్యంలో రైల్వే డివిజన్ అభివృద్ధి పయనం వైపు వెళ్తుందని ఆయన అన్నారు. వివిధ విభాగాలలోని నాన్-సెలక్షన్ క్యాడర్ కు సిబ్బందికి డిసెంబర్ ఆఖరు నాటికి దాదాపు వెయ్యి మందికి పదోన్నతులు కల్పించడం అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది సమిష్టి కృషికి నిదర్శనమన్నారు. గత ఏడాదిలో డివిజన్ సరుకు రవాణాను డిసెంబర్ నాటికి 320 రోజులలో చేయగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేవలం 250 రోజుల్లోనే ఛేదించడం డివిజన్ పనితీరుకు నిదర్శనమన్నారు. సిబ్బంది



అంకితభావం,కృషి, నిబద్ధతలకు అద్దం పడుతుందన్నారు. 2025 డిసెంబర్ 31 నాటికి అన్ని విభాగాలకు చెందిన దాదాపు మంది సిబ్బందికి పదోన్నతులు మంజూరు చేసినందుకు డి ఆర్ ఎం గుప్తాకు, రైల్వే యాజమాన్యానికి ఎంప్లాయిస్ సంఘ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డి ఆర్ ఎం గుప్తా మాట్లాడుతూ, అన్ని విభాగాల సిబ్బంది సమిష్టి కృషి, ముందుచూపు, అంకితభావమే గుంతకల్లు డివిజన్ చరిత్రలో ఈఅరుదైన విజయానికి కారణమన్నారు. అలాగే "భద్రతే మొదటి ప్రాధాన్యం, భద్రతే తదుపరి, భద్రతే అంతిమం" అని స్పష్టంగా పేర్కొంటూ, ప్రతి రైల్వే ఉద్యోగి భద్రతా అవగాహనతో విధులు నిర్వర్తించాలని కోరారు. ఈసందర్భంగా సంఘ్ డి ఎస్ కే.ప్రభాకర్ తోపాటు వివిధ బ్రాంచిలకు చెందిన ప్రతినిధులు టి ఆర్ కే.జోసెఫ్, బాలక్రిష్ణ,జి.ఎన్.ప్రకాష్ బాబు, మల్లిఖార్జున,అమృత్ రాజ్, లక్ష్మనారాయణ, ఏ.ప్రసాద్,చౌడేశ్వరరావు షమీర్,జహీర్ అక్రమ్ లతోపాటు ఎంప్లాయిస్ సంఘ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుడికల్ పీఠాధ్యాక్షులు ను గజమాలతో సన్మానం చేసిన ఎమ్మెల్సీ







కళ్యాణదుర్గం మేజర్ న్యూస్ : గుడికల్ దర్గా పీఠాధ్యాక్షులు శ్రీ సద్గురు ఘాజీ హుస్సేన్ పీరా స్వాముల వారిని ఎమ్మెల్సీ శివరాం రెడ్డి గజామాలతో సన్మానం చేశారు. గుంతకల్ రూరల్ పరిధిలోని కొనకొండ్ల గ్రామంలో శ్రీ సద్గురు అల్లీపిరా స్వాముల వారి ఆరాధన కార్యక్రమం కొనకొండ్ల గ్రామ భక్తాదులలో ఘనంగా నిర్వహించారు. శ్రీ సద్గురు ఘాజీ హుస్సేన్ పీరా స్వాముల వారి విచారణ కార్యక్రమానికి మూడు రాష్ట్రాల నుండి భక్తాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారి దర్శించుకోవడానికి ఎమ్మెల్సీ శివరాంరెడ్డి అల్లిపీరా స్వామి మందిరంలో స్వామివారికి గజమాలతో సత్కరించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శివరాం రెడ్డి మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం ప్రతి గ్రామంలో స్వామివారి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయని, మతాలకు అతీతంగా ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని స్వామి గారు బోధిస్తున్నారని, స్వామివారి విచారణ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనడం, మా గ్రామానికి, స్వామివారి రాకతో శుభశకునమని ఎమ్మెల్సీ శివరామిరెడ్డి పేర్కొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లాలో పరిటాల శ్రీరామ్‌కు జన నీరాజనం





## జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు హాజరైన శ్రీరామ్

**ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), నెట్టెం రఘురామ్ తో కలిసి విగ్రహావిష్కరణ**

**హెలీకాప్టర్ తో పూల వర్షం కురిపిస్తూ అభిమానం చాటుకున్న నేతలు**

**కార్లు, బైక్ ర్యాలీలతో సందడి వాతావరణం**

**శ్రీరామ్ కు అడుగుడునా ఘన స్వాగతం, పూల వర్షం**

**ఎన్టీఆర్ అమ్ములపాదిలో నుంచి వచ్చిన బ్రహ్మాస్త్రం పరిటాల రవి.. శ్రీరామ్**

**యువగళం పాదయాత్ర కాదని.. అది ఒక తిరుగుబాటు అన్న శ్రీరామ్**

ధర్మవరం, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ జిల్లా పర్యటనలో ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ కు అభిమానులు నీరాజనాలు పలికారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో వత్సవాయి మండలం దబ్బాకుపల్లిలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం మేరకు పరిటాల శ్రీరామ్ హాజరయ్యారు. ముందుగా శ్రీరామ్ కు చిలకల్లు టోల్గేట్ దగ్గర నుంచే భారీ స్వాగతాలు కనిపించాయి. కార్లు, ద్విచక్ర వాహనాల ర్యాలీతో భారీ జన సందోహం కనిపించింది. జగ్గయ్యపేటలో పాటిబండ్ల ప్రభాకర్ నివాసంలో అభిమానులు, శ్రేయోభిలాషులు, మహిళలతో సమావేశమై అక్కడే అల్పాహారం చేశారు. అక్కడి నుంచి ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) నివాసానికి వెళ్లగా.. వేలాది మంది అభిమానులు, కార్యకర్తలు ఆయన వెంట తరలివచ్చారు. ఎమ్మెల్యేతో పాటు ఆయన కుటుంబసభ్యులు శ్రీరామ్ కు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ సాగింది. ఎమ్మెల్యే రాజగోపాల్ (తాతయ్య), నెట్టెం రఘురామ్ తో కలిసి టి.డి.జనార్దన్ స్వగ్రామం లింగాలకు వెళ్లారు. అక్కడ ఎన్టీఆర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మక్కపేటలో కూడా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ముందుకు సాగారు. విజయవాడ – హైదరాబాద్ జాతీయ రహదారిలోని చిల్లకల్లు సెంటర్ లో వద్దే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేయగా.. అక్కడ అభిమానులు హెలికాప్టర్ నుంచి పూల వర్షం కురిపించారు. ర్యాలీ మొదలైనప్పటి నుంచి వేలాది మంది శ్రీరామ్ వెంట కదిలారు. ఎక్కడ చూసినా జై ఎన్టీఆర్, జై చంద్రబాబు, జై లోకేష్, జై పరిటాల, జై శ్రీరామ్ అన్న నినాదాలు వినిపించాయి. ఆ తర్వాత భారీగా తరలివచ్చిన అభిమానులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అక్కడ హెలికాప్టర్ తో పూల వర్షం కురిపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీరామ్ మాట్లాడుతూ జగ్గయ్య పేటలో మీరు చూపించిన అభిమానాన్ని జీవితాంతం గుర్తు పెట్టుకుంటానని అన్నారు. రాష్ట్ర భవిష్యత్ లో, యువత భవిష్యత్ లో మార్పుకు నాంది పలికిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఆరోజు రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల నుంచి పుట్టిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. శ్రీరాముడు అయోధ్య నుంచి అరణ్యంలోకి వచ్చాకనే దేవుడయ్యాడన్నారు. దేవుడు ఎలా ఉంటారో తెలియని వారికి తన సినిమాల ద్వారా ఎన్టీఆర్ చూపించారన్నారు. అలాగే ఆయన ప్రజల్లోకి వచ్చి నిజమైన దేవుడయ్యారన్నారు. ఆయన ప్రజా జీవితంలోకి రాగానే.. ఎన్నో ఆటంకాలు సృష్టించారన్నారు. కుల్లు, కుతంత్రాలు తెలియని వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఆ లక్షణాలు బాలక్రిష్ణ రూపంలో కనిపిస్తుందన్నారు. ఎన్నో మాటలు, నిందలు పడ్డారని అయినా ఏ సమస్య వచ్చినా అనుభవంగా భావించి ముందుకెళ్లారని అన్నారు. నందమూరి తారకరామారావు అమ్ములపొదిలో అనుభవాలు మాత్రమే ఉంటాయనుకుంటే పొరపాటని.. అందులో పరిటాల రవి లాంటి బ్రహ్మాస్త్రాలు కూడా ఉన్నాయన్నారు. పరిటాల రవికి రాజకీయ భిక్ష పెట్టడమే కాదు.. ప్రాణ భిక్ష కూడా పెట్టారన్నారు. పరిటాల రవి ఎన్టీఆర్ ను తన తండ్రిగా భావించి.. చివరి వరకు నిలబడ్డారన్నారు. ఆ రోజు పరిటాల రవి ప్రాణం కాపాడి మా కుటుంబానికి మాత్రమే మేలు చేయలేదని.. ప్రజల కోసం మా ప్రాంతాన్నే కాపాడారన్నారు. పరిటాల రవికి ప్రాణం పోసి.. అనంతపురం జిల్లాను కాపాడుకున్నారన్నారు. పేదవాడికి కష్టం ఉందంటే వినిపించే పేరు ఎన్టీఆర్ అన్నారు. ఆరోజు రాష్ట్రంలో ప్రజల్లో ఉన్న రక్తానికి వేడి తగ్గిన సమయంలో ఎన్టీఆర్ ఒక ఉత్తేజాన్ని నింపారన్నారు. 1983 జనవరి 9వ తేది రాష్ట్రానికి పట్టిన దరిద్రాన్ని పారద్రోలిన రోజన్నారు. ఆ రోజు ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా సంతకం చేసి.. ఉమ్మడి రాష్ట్ర దిశ, దశను మార్చారన్నారు. ఆ తర్వాత గత ఐదేళ్లలో అప్పటి పరిస్థితులు కనిపించాయన్నారు. రాష్ట్రంలో జరిగిన అరాచకపాలన చూసి మమ్మల్ని కాపాడే వారు లేరా అని భయపడుతూ, ఆందోళనతో ప్రజలు బ్రతికారన్నారు. ఇలాంటి సమయంలో ప్రజల నుంచి వచ్చిన నాయకుడే నారా లోకేష్ అన్నారు. యువగళం అనేది పాదయాత్ర కాదు.. అది ఒక తిరుగుబాటు అన్నారు. ఎన్టీఆర్ ఆ రోజు ప్రజల రక్తంలో ఎలా వేడి పుట్టించారో.. అలాగే యువగళంతో లోకేష్ ప్రజల్ని ముందుకొచ్చేలా చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి వైపు నడిపిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మరోసారి గత పరిస్థితులు రాకుండా నారా లోకేష్ నాయకత్వంలో మనం ముందుకు నడుద్దామని శ్రీరామ్ పిలుపునిచ్చారు....నిజమైన దేవుడయ్యారన్నారు. ఆయన ప్రజా జీవితంలోకి రాగానే.. ఎన్నో ఆటంకాలు సృష్టించారన్నారు. కుల్లు, కుతంత్రాలు తెలియని వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఆ లక్షణాలు బాలక్రిష్ణ రూపంలో కనిపిస్తుందన్నారు. ఎన్నో మాటలు, నిందలు పడ్డారని అయినా ఏ సమస్య వచ్చినా అనుభవంగా భావించి ముందుకెళ్లారని అన్నారు. నందమూరి తారకరామారావు అమ్ములపొదిలో అనుభవాలు మాత్రమే ఉంటాయనుకుంటే పొరపాటని.. అందులో పరిటాల రవి లాంటి బ్రహ్మాస్త్రాలు కూడా ఉన్నాయన్నారు. పరిటాల రవికి రాజకీయ భిక్ష పెట్టడమే కాదు.. ప్రాణ భిక్ష కూడా పెట్టారన్నారు. పరిటాల రవి ఎన్టీఆర్ ను తన తండ్రిగా భావించి.. చివరి వరకు నిలబడ్డారన్నారు. ఆ రోజు పరిటాల రవి ప్రాణం కాపాడి మా కుటుంబానికి మాత్రమే మేలు చేయలేదని.. ప్రజల కోసం మా ప్రాంతాన్నే కాపాడారన్నారు. పరిటాల రవికి ప్రాణం పోసి.. అనంతపురం జిల్లాను కాపాడుకున్నారన్నారు. పేదవాడికి కష్టం ఉందంటే వినిపించే పేరు ఎన్టీఆర్ అన్నారు. ఆరోజు రాష్ట్రంలో ప్రజల్లో ఉన్న రక్తానికి వేడి తగ్గిన సమయంలో ఎన్టీఆర్ ఒక ఉత్తేజాన్ని నింపారన్నారు. 1983 జనవరి 9వ తేది రాష్ట్రానికి పట్టిన దరిద్రాన్ని పారద్రోలిన రోజన్నారు. ఆ రోజు ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా సంతకం చేసి.. ఉమ్మడి రాష్ట్ర దిశ, దశను మార్చారన్నారు. ఆ తర్వాత గత ఐదేళ్లలో అప్పటి పరిస్థితులు కనిపించాయన్నారు. రాష్ట్రంలో జరిగిన అరాచకపాలన చూసి మమ్మల్ని కాపాడే వారు లేరా అని భయపడుతూ, ఆందోళనతో ప్రజలు బ్రతికారన్నారు. ఇలాంటి సమయంలో ప్రజల నుంచి వచ్చిన నాయకుడే నారా లోకేష్ అన్నారు. యువగళం అనేది పాదయాత్ర కాదు.. అది ఒక తిరుగుబాటు అన్నారు. ఎన్టీఆర్ ఆ రోజు ప్రజల రక్తంలో ఎలా వేడి పుట్టించారో.. అలాగే యువగళంతో లోకేష్ ప్రజల్ని ముందుకొచ్చేలా చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి వైపు నడిపిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మరోసారి గత పరిస్థితులు రాకుండా నారా లోకేష్ నాయకత్వంలో మనం ముందుకు నడుద్దామని శ్రీరామ్ పిలుపునిచ్చారు.



## గర్భవతులకు పౌష్టికాహారం పై అవగాహన

ఉరవకొండ, మేజర్ న్యూస్ : గర్భవతులు రక్తహీనత నిర్మూలనకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి గర్భవతులకు పౌష్టికాహారం ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. గర్భవతులు తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని, తాజా ఆకుకూరలు, కూరగాయలతో కూడిన ఆహారాన్ని భోజనంగా తీసుకోవాలని తెలిపారు. మాజీ సర్పంచ్ నెట్టెం రమణ ఆధ్వర్యంలో గర్భవతులు వారి నాయకులకు ఉచిత భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్. ఎండి షఫీ, సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, స్టాఫ్ నర్సులు జినాతునిసా, సునీత, ఫార్మసీ ఆఫీసర్ మంగమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ విజయ్ ప్రసాద్, ఏఎన్ఎం, సి హెచ్ ఓ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పయ్యావుల శ్రీనివాసులను కలిసిన జనసేన పార్టీ ఇంచార్జ్ గౌతమ్ కుమార్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్ శుక్రవారం రాష్ట్రమంత్రి పయ్యావుల కేశవ్ సోదరులు, తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతపురంలోని ఆయన స్వగృహంలో కలిసిన గౌతమ్ కుమార్ పయ్యావుల శ్రీనివాసులకు నూతన సంవత్సర ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పయ్యావుల శ్రీనివాసులను శాలువతో పుష్పగుచ్చం అందించి సత్కరించారు. అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా జనసేన పార్టీ కి సంబంధించి పలు అంశాలపై చర్చించారు. పయ్యావుల శ్రీనివాసులు గౌతమ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపి, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షమ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

## బాధిత చిన్నారికి రక్తం అందించిన దాత

**రక్తదాత నల్లపరెడ్డికి కృతజ్ఞత తెలిపిన బాధిత తల్లిదండ్రులు**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : అవసరమైన రక్తం లేక అనారోగ్యంతో ఆపదలో ఉన్న ఓ బాధిత చిన్నారికి శు క్రవారం అరుదైన బి నెగిటివ్ రక్తాన్ని అందించి బాధిత తల్లిదండ్రుల నుంచి ప్రశంసలు అందుకున్నారు రక్తదాత నల్లపరెడ్డి. నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామానికి చెందిన మమత, వన్నూరు స్వామి దంపతుల ఏడాది కుమారుడు అనారోగ్యంతో వైద్య పరీక్షల కోసం ప్రైవేట్ వైద్యశాలకు వెళ్లారు. వైద్యులు పరీక్షించి అత్యంత అరుదైన బి నెగటివ్ రక్తదాత నుంచి సేకరించిన ఫ్రెష్ బ్లడ్ మాత్రమే ఎక్కించాలని తల్లిదండ్రులకు సూచించారు. వారు రక్తం కోసం బయట పలుచోట్ల ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. అందిన సమాచారం మేరకు రక్తం కోసం ఆపద్బాంధవ ట్రస్ట్ వ్యవస్థాపకులు వేల్పుల మురళి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన అనంతపురానికి చెందిన రక్తదాత నల్లపరెడ్డిని హుటాహుటిన జిల్లా కేంద్రంలోని రెడ్ క్రాస్ రక్తనిధికి పంపి అవసరమైన రక్తాన్ని అందించి సహకరించారు. ఏడాది చిన్నారికి రక్తాన్ని అందించి తన మానవత్వాన్ని చాటుకున్న రక్తదాత నల్లపరెడ్డిని, ఆపద్బాంధవ ట్రస్ట్ చైర్మన్ వేల్పుల మురళికి బాధిత తల్లిదండ్రులు ధన్యవాదములు తెలిపారు.

# ఏ.ఆర్ పోలీసులకు ఫైరింగ్ సాధన!!

## మొబలైజేషన్‌లో నైపుణ్యాల పదును!!



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్. జిల్లాలో శాంతి భద్రతలను మరింత పటిష్టం చేసే దిశగా అనంతపురం జిల్లా పోలీసు శాఖ కీలక అడుగు వేసింది. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు మొబలైజేషన్ కార్యక్రమంలో భాగంగా ఏ.ఆర్ (ఆర్మ్‌డ్ రిజర్వ్) పోలీసు బలగాలకు ఫైరింగ్ సాధన శిక్షణను నిర్వహించారు. ఈ కార్యక్రమం మన్నీల ఫైరింగ్ రేంజ్ మైదానంలో ఘనంగా జరిగింది. ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ శిక్షణలో పోలీసు సిబ్బందికి ఆయుధాల వినియోగం, లక్ష్య సాధన, భద్రతా నియమాలు వంటి అంశాలపై ప్రాయోగిక అవగాహన కల్పించారు. విధి నిర్వహణలో ఎదురయ్యే అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఇటువంటి ఫైరింగ్ సాధన ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ఆధునిక సవాళ్లకు అనుగుణంగా పోలీసు బలగాల వృత్తి నైపుణ్యాలను మరింత మెరుగుపరచడమే ఈ శిక్షణ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించి పోలీసు సిబ్బందిని మరింత అప్రమత్తంగా, సమర్థంగా తీర్చిదిద్దుతామని జిల్లా పోలీసు అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పవన్ కుమార్‌తో పాటు పలువురు ఏ.ఆర్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ పాఠశాలలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ పాఠశాలలో శుక్రవారం రోజు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్మన్ అనంత రాముడు, వైస్ చైర్మన్ రమేష్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. తెలుగు వారు ఎంతో వైభవంగా జరుపుకునే పండుగలలో సంక్రాంతి ఒకటని, ఇది తెలుగుదనానికి ప్రతీక అయిన పర్వం అని పేర్కొన్నారు. అనంతరం వైస్ చైర్మన్ మాట్లాడుతూ.. సంక్రాంతి శుభవేళ తెలుగు సంస్కృతి వివిధ రూపాలలో ప్రత్యక్షమవుతుందని, సజీవ చైతన్యంతో, మనోహరంగా తొనికిసలాడుతుందని తెలియజేశారు. అనంతరం సాంప్రదాయ పద్ధతిలో చిన్నారుల వేషధారణలు, డూడూ బసవన్నల చేత సన్నాయి మేళం, గంగిరెద్దుల ద్వారా సీతారాముల కళ్యాణం, తెలుగుదనం ఉట్టిపడేలా కోలాట నృత్యం, గురువయ్యల నృత్యం, గొబ్బెమ్మ పాటలకు పిల్లలు లయబద్ధంగా నృత్యం చేశారు. పిల్లలు గాలిపటాలను ఎగరవేయటం వంటి కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. అనంతరం చైర్మన్ దంపతులు పిల్లలకు భోగి పళ్ళు పోసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో పాఠశాల సీఏఓ నరసింహారావు, ప్రధానోపాధ్యాయురాలు శాలిని,ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తాళ్లకేర గ్రామంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ ప్రారంభోత్సవానికి

## హాజరుకానున్న ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు

## ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ కాలువ సన్నన్న



గుమ్మగట్ట,మేజర్ న్యూస్: శనివారం ఉదయం 10:00 లకు గుమ్మగట్ట మండల కేంద్రంలో తాళ్లకేర గ్రామంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన ప్రియతమ నేత రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తనయుడు యువనేత కాలవ భరత్ హాజరు కానున్నట్లు టిడిపి మండల కన్వీనర్ కాలువ సన్నన్న ఒక ప్రకటనలో తెలిపారు. కావున వివిధ గ్రామ ప్రజలు మండల నాయకులు పార్టీ అభిమానులు యువత అనుబంధ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.





# ఎంపీపీగా ముల్లంగి నాగవేణి బాధ్యతలు స్వీకరణ

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండల ప్రజా పరిషత్ ఎంపిపి గా ముల్లంగి నాగమణి శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మండల వ్యాప్తంగా వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి, జనసేన నాయకులు ఆమెను శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, బొమ్మనహాళ్ మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బలరాం రెడ్డి, ఎంపీపీ భర్త ముల్లంగి నారాయణస్వామి, తుంగభద్ర ప్రాజెక్టు ఉపాధ్యక్షులు కేశవరెడ్డి, టిడిపి నాయకులు నాగరాజు స్వామి, దిలీప్, లేపాక్ష, కాసిం, కంచప్ప కావలి రాము, దర్గా హొన్నూర్ మాజీ సర్పంచ్ కేశప్ప, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రతినిధి హెచ్ ఆనంద్, సీనియర్ టిడిపి నాయకుడు వి ఎల్, రామాంజనేయులు, మాజీ ఎంపీపీ షణ్ముఖయ్య, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఇది ఇలా ఉండగా మండల రెవెన్యూ అధికారి సి, మునివేలు, ఎంపీడీవో విజయభాస్కర్, ఎంఈఓ మల్లికార్జున, ట్రాన్స్కో ఏఈ లక్ష్మరెడ్డి, వైద్యాధికారి శ్రీలక్ష్మ, పశు వైద్య అధికారి వెంకట్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ గీత, ఉపాధి హామీ ఎపిఓ, ఐకెపి ఎపిఓ గంగన్న, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖ అధికారులు నూతన ఎంపీపీకి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం ఆవరణమంతా అధికారులు, ప్రజా ప్రతినిధులు సందడి ఏర్పడింది. ప్రమాణ స్వీకారంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై నబి రసూల్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఆకట్టుకునే అభివృద్ధి శకటాలు, ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయాలి

## జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్




పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఈ నెల 26న నిర్వహించనున్న 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు.77వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, పరేడ్ మైదానంలో చేపట్టాల్సిన సన్నాహకాలపై శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీ సతీష్ కుమార్‌తో కలిసి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకావిష్కరణ, వేదిక ఏర్పాట్లు, అలంకరణ పనులను సుందరంగా చేపట్టాలన్నారు. వేడుకలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులు, అతిథులను ఆహ్వానించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో జిల్లాలో సాధించిన ప్రగతిని ప్రతిబింబించేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయాలని పలు శాఖల అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల్లో విశిష్ట సేవలు అందించిన అధికారులు, సిబ్బంది, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు ప్రతిపాదిత జాబితాను నిర్ణీత గడువు లోపు సమర్పించాలన్నారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం పోలీసుల మార్చ్‌ఫాస్ట్‌లో ఎన్సీసీ కేడెట్లను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని పోలీస్ శాఖ తరపున చేపట్టాల్సిన అన్ని భద్రతా, పరేడ్ ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేస్తామన్నారు.



# సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయండి

**-మహిళలు ముగ్గుల పోటీల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలి**

**-గౌరీ ప్రసనేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు**

రాప్తాడు మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 15వ తేదీన చిన్మయ నగర్ లో గౌరీ ప్రసనేశ్వర స్వామి (శివాలయం ) ఆలయం వద్ద ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు మహిళలు సంక్రాంతి ముగ్గుల పోటీల్లో పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఆలయం వద్ద సంక్రాంతి ముగ్గుల పోటీల్లో భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని ఈ పోటీల్లో మొదట గెలుపొందిన 5 మందికి ఆకర్షణీయమైన బహుమతులు అందజేస్తామని అదేవిధంగా ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ప్రసన్నపల్లి పంచాయతీలోని మహిళలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాజుల తిమ్మారెడ్డి, కొండారెడ్డి, పరంధామరెడ్డి, విజయ కుమార్ రెడ్డి, సుబ్బరంగయ్య, లింగమూర్తి,సుంకిరెడ్డి,సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా సంక్రాంతి ప్రీ ఫెస్టివల్ వేడుకలు

తాడిపత్రి, మేజర్ న్యూస్: పట్టణంలోని సంజీవనగర్ 0 రోడ్ నందు ఉన్నపెంగ్విన్ మాంటిస్సోరి స్కూల్ ఌ ట్యూషన్ సెంటర్స్ నందు శుక్రవారం సంక్రాంతి ప్రీ ఫెస్టివల్ వేడుకలు అంగరంగ వైభవం గా జరుపుకున్నారు.ఇందులో భాగంగా హరిదాసు వేషధారణలో విద్యార్థి వేదాంత్ హరి అందరికీ ఆకట్టుకున్నాడు. హరిలోరంగహరి అంటూ మా స్కూల్ విద్యార్థులతో ముచ్చటపెట్టి,అందరినీ ఆనందపరిచాడు.సంప్రదాయ దుస్తులతో వచ్చిన విద్యార్థులు ఒకరికొకరు సంక్రాంతి శుభాకాంక్షలు తో మిఠాయిలు పంచుకున్నారు.పెంగ్విన్ మాంటిస్సోరి స్కూల్ మరియు ట్యూషన్ సెంటర్స్ విద్యార్థుల తల్లులతో ముగ్గులపోటీలను నిర్వహించారు.ఇందులో మొదటి విజేతగా విజయలక్ష్మ,రెండవ విజేతగా డామరి దేవి,మూడవ విజేతగా తేజస్విని నిలిచారు.సంప్రదాయాల గురించి పాఠశాల ప్రిన్సిపాల్ డా. జిలాన్ మాట్లాడుతూ సంక్రాంతి ఒక పండగే కాదు ఇందులో రైతు యొక్క మొదట పంట ఇంటికి వచ్చి, రైతు యొక్క సంతోషం కు ఒక చిహ్నం గా సంక్రాంతి పండగ ఆనందం జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అనామికపాల్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ హరి నానుబాల ,మరియు ఉపాధ్యనిబృందం మరియు పెద్దఎత్తున తల్లితండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని లక్ష్యంతో ఎస్టీయూ రూపొందించిన స్టడీ మెటీరియల్ ను శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తూర్పు నడింపల్లి నందు ఎస్ టి యు సంఘం నాయకులు విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటిన మంచి మార్కులు సాధించాలని తెలిపారు. సబ్జెక్ట్ నిపుణులతో బ్లూప్రింట్ ఆధారంగా రూపొందించిన స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగకరమైన తెలిపారు. ఉపాధ్యాయులకు సర్వీస్ చేస్తూ మంచి పేరు సంపాదించిన ఎస్టి యు సంఘం, సేవా భావంతో పిల్లలకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించడం ఆనందించదగ్గ పరిణామమని అందుకే ఆ సంఘ నాయకులు పాఠశాల తరఫున అభినందిస్తున్నామని తెలిపారు. ఈ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకుని పబ్లిక్ పరీక్షల్లో ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రామాంజినేయులు, మురళి,మాధవాచారి, జయ ప్రతాప్, మహేశ్వర్ రెడ్డి, ఆనంద్, మోహన్, రాణా ప్రతాప్, నజారుద్దీన్, సీతారత్నం, సుహాసిని, శశికళ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ టోర్నమెంటుకు బండికిష్టప్ప విరాళం



రాయదుర్గం , మేజర్ న్యూస్: ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ కబడ్డీ బృందానికి వాల్మీకి సంక్షమ సేవా సమితి అధ్యక్షులు బండి కిష్టప్ప తనవంతుగా విరాళం అందజేశారు. రాయదుర్గం పట్టణంలోని లక్ష్మి బజార్ లో ఉన్న హనుమాన్ టెక్స్ టైల్స్ భవనంలో వాల్మీకి సంక్షమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, సభ్యులతో కలిసి వాల్మీకి సంక్షమ సేవా సమితి తరపున శుక్రవారం ఆయన రూ. 10100 లు విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబడ్డీ క్రీడలో రాణించి విజయం సాధించి, రాయదుర్గం కు మంచి పేరు తేవాలని కబడ్డీ బృందం సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షమ సేవాసమితి యూత్ సభ్యులు హరీష్ కుమార్, నరేంద్ర, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు అజయ్ టైలర్ రఘు, పై తోట శ్రీనివాసులు, రుద్ర, ప్రశాంత్, న్యాయవాది సూర్యజాన్సన్ పాల్గొన్నారు.

## బచ్పన్ ప్లే స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ అనంతపురం రాంనగర్ బచ్పన్ ప్లే స్కూల్ లో సంక్రాంతి ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు సంక్రాంతి పండగ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. సంప్రదాయ దుస్తులు, హరిదాసు కీర్తనలు మరియు భోగి మంటలు వేసి వేడుకలు జరుపుకున్నారు. చైర్మన్ శాలి దాదా గాంధీ, ప్రిన్సిపాల్ పొన్నపురెడ్డి లక్ష్మి సరిత, ఉపాధ్యాయనిలు పాల్గొన్నారు.



## తాడిమర్రిలో ఘనంగా హిందూ సమ్మేళనం

### హిందూ ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

తాడిమర్రి, మేజర్ న్యూస్ :- శ్రీ సత్యసాయి జిల్లా తాడిమర్రి మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ కోదండ రామ స్వామి దేవాలయంలో శుక్రవారం హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో "హిందూ సమ్మేళనం" కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. బిజెపి మండల అధ్యక్షుడు దేవర రాము సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హిందూ బంధువులు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విభాగ్ బౌద్ధిక ప్రముఖ్ శివ కిషోర్ , సత్య సహకార వాహక శరత్ బాబు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజంలో హిందూ ధర్మం యొక్క గొప్పతనాన్ని చాటిచెప్పాల్సిన అవసరం ఉందని, ప్రతి హిందువు తన బాధ్యతగా ధర్మ పరిరక్షణకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. కులమతాలకు అతీతంగా



హిందువులందరూ ఐకమత్యంతో ఉన్నప్పుడే ధర్మాన్ని కాపాడుకోగలమని వారు స్పష్టం చేశారు. యువతకు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత పెద్దలపై ఉందని గుర్తు చేశారు. దేవర రాము కృషికి అభినందనలు కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించిన బిజెపి మండల అధ్యక్షుడు దేవర రాము మాట్లాడుతూ, కోదండ రామ స్వామి ఆశీస్సులతో గ్రామంలో ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని అన్నారు. రాబోయే రోజుల్లో హిందూ సమాజాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. హిందూ ధర్మం ఎదుర్కొంటున్న సవాళ్లు, వాటి పరిష్కారాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి సభ్యులు, బిజెపి కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ సమ్మేళనం తాడిమర్రి మండలంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపింది. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగింది.



## అతివేగం ప్రమాదకరం..

– లేజర్ స్పీడ్ గన్ సహాయంతో కేసులు నమోదు

తాడిపత్రి, మేజర్ న్యూస్: అతివేగం ప్రమాదకరమని తాడిపత్రి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ 2 రాజగోపాల్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మసోత్సవాలు లో భాగంగా శుక్రవారం ముచ్చుకోట, పెద్దపప్పూరు పరిధిలో ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. అతివేగంతో వెళు న్న వాహనాలకు లేజర్ స్పీడ్ గన్ యంత్రం ద్వారా చలానాలు విధించినట్లు తెలిపారు. లైసెన్స్, ఇన్సూరెన్స్, వాహన పత్రాలు వెంట ఉండాలని తెలిపారు. పలు రకాల వాహనదారులకు వేగం పరిమితిని సూచించినట్లు తెలిపారు. ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాన్ని బ్లాక్ స్పాట్ గా గుర్తించినట్లు తెలిపారు.

## పదోన్నతి పై వెళుతున్న వారికి ఘనంగా సన్మానం





అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న గంగా మయి, అరుణ అనే నర్సింగ్ సిబ్బంది పదోన్నతి పై కర్నూలు పి హెచ్ ఎన్ కు వెళుతున్న నేపథ్యంలో నర్సింగ్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. గ్రేడ్ 2 నర్సింగ్ హోదా రావడంతో గంగా మయి అనంతపురం నుంచి కర్నూలు క్యాన్సర్ ఆసుపత్రికి పదోన్నతి పై వెళు తున్నారు. దీంతో ఆమెను ఘనంగా సన్మానించారు. అనంతపురం ఆసుపత్రిలో వారు చేసిన సేవలు ఎనలేని వని కొనియాడారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నుంచి ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళుతుండగా వారికి పదోన్నతి లభించడం చాలా గర్వకారణమని అక్కడ వారి విధులను ఎంతో బాధ్యతగా నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ అసోసియేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### అంబేద్కర్ సర్కిల్లో

## విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో నిరసన

హిందూపురం మేజర్ న్యూస్:

విశాఖపట్నంలో విద్యార్థి యువజన సంఘాల నాయకుల పై పెట్టిన రౌడీషీట్ ను ఎత్తివేయాలని,ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని స్థానిక పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లో విద్యార్థి సంఘం నాయకులు శు క్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి యువజన సంఘాల, వైయస్సార్ యువజన సంఘం, పి డి ఎస్ యు, ఏఐఎస్ఎఫ్, వైయస్సార్సీ విద్యార్థి విభాగం. ఎన్ ఎస్ యు ఐ. నాయకులు మనోజ్ కుమార్, బాబావలి ,నరసింహమూర్తి, కదిరిష్ ,భరత్, చంద్ర మాట్లాడుతూ ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను అమలు చేయమని, పోరాటాలు నిర్వహిస్తున్న విద్యార్థి యువజన సంఘాల నాయకుల పైన అక్రమ కేసులు పెట్టి రౌడీషీట్లను ఓపెన్ చేయండి తీవ్రంగా ఖండిస్తున్నామని, ఎన్నికల సందర్భంలో పెండింగ్లో ఉన్న 6400 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేస్తామని, పీజీ చదువుతున్న విద్యార్థులకు శాపంగా మారిన 77 జీవోను రద్దు చేస్తామని ,చదువుకొని ఉన్న నిరుద్యోగులకి ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని ఇలా అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా విద్యార్థి యువజన పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాలు నిర్వహిస్తే వారిపైన పోలీసుల ద్వారా కేసులు పెట్టి విద్యార్థి యువజన నాయకులను భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అదేవిధంగా విద్యార్థి యువజన సంఘాల నాయకుల పైన పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని విద్యార్థి యువజన సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు బెన్నీ, దినేష్ ,బద్రి, శేఖర్, గౌరీ శంకర్, చింటూ ,నాగేంద్ర, అభిలాష్ ,అణుక్, అర్జున్ ,నందీష్, కార్తీక్ ,మహేష్, అభి ,శివ ,కిరణ్, జస్వంత్ పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం చేయనున్న మార్కెట్ యాడ్ చైర్మన్ గోళ్ళ లక్ష్మ రమేష్

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :-** కందుల సాగు చేసిన రైతులకు మేలు చేకూర్చే విధంగా శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు... మార్కెట్ యార్డ్ ఛైర్ పర్సన్ కీలక నిర్ణయం తీసుకుంది. శనివారం నుండి స్థానిక మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మ రమేష్ అధికారికంగా ప్రకటించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## గర్భిణీలకు అన్నదానం



**అగళి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని అగలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం గర్భిణీలకు జనసేన పార్టీ అగళి మండలం అధ్యక్షుడు ఆలూడి గ్రామానికి చెందిన సి. భాను ప్రకాష్ అన్నదానం చేశారు. ప్రతి నెల 9వ తేదీన ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. ఈ క్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి వచ్చిన గర్భిణీలకు బాలింతలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో రెండోసారి అన్నదానం చేసి అందరికీ ఆయన ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిదానందప్ప,సూపర్వైజర్ జయమ్మ, భూషణ్ నాయక్ ఏ.ఎన్. ఎం.లు,ఎమ్. ఎల్. హెచ్. పి. లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొంకల్లు గ్రామ సమీపంలో వాహనాలు తనిఖీ: గుడిబండ ఎస్ ఐ రాజ్ కుల్లయప్ప

### పోలీస్ హెచ్చరిక హెల్మెట్ తప్పనిసరి



**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం కొంకల్లు గ్రామం సమీపంలో సాయంత్రం వాహనదారులు తనిఖీ నిర్వహించారు ఆటోలు మరియు ద్విచక్ర వాహనము, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలి, వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించారు, ట్రాఫిక్ నిబంధనాలను గౌరవించాలని వాహనదారు లకు హెచ్చరించారు గుడిబండ ఎస్ ఐ రాజ్ కుల్లయప్ప ఏఎస్ఐ రమణ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు.

## అనారోగ్యంతో పాడి ఆవు మృతి

**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండలం లోకోజుపల్లి గ్రామానికి చెందిన ఎస్. బందిగిసాబ్ పాడి ఆవు అనారోగ్యంతో మృతి చెందింది. పాడి ఆవు తోనే సాగుతోందని, డ్వాక్రా సంఘం ద్వారా తీసుకున్న రుణంలో రూ.70వేలు వెచ్చించి 20 రోజుల క్రితం సీమ ఆవు ను కొనుగోలు చేసినట్లు తెలిపారు. 6 రోజుల క్రితం ఆవు కాన్పు సమయంలో దూడ అడ్డం తిరగడంతో వెటర్నరీ డాక్టర్ వచ్చి చికిత్స చేసి కుర్ర దూడ బయటకు తీశారన్నారు. దూడ కూడా కాన్పు అయిన మరుసటి రోజే చనిపోయింది. శుక్రవారం ఉదయం పాడి ఆవు మరణించడం జరిగిందన్నారు. జీవన ఉపాధి కోసం తెచ్చుకున్న ఆవు చనిపోవడంతో బందిగి సాబ్, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ప్రభుత్వం సహాయం చేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## ఆర్డిటికి ఎఫ్ సిఆర్ఏ రెన్యువల్ కు సహకరించండి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ప్రజలకు ప్రాణదానమైన ఆర్డిటి సంస్థకు ఎఫ్ సిఆర్ఏ రెన్యువల్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా సమస్యకు పరిష్కారం చూపాలని టిడిపి జిల్లా అధ్యక్షులు పూల నాగరాజును బుధవారం జిల్లా దళిత సంఘాల నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ కోసం జిల్లాలో పెద్ద ఎత్తున చేపట్టిన ఉద్యమ సమయంలో .. కచ్చితంగా ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయిస్తామని మంత్రి నారా లోకేష్ తెలియజేశారని, ఆయనతో ఈ అంశంపై చర్చించేందుకు అనుమతి ఇవ్వాలని దళిత సంఘాల నాయకులు పూల నాగరాజును కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హెచ్. అక్కులప్ప, ఎల్లన్న, మద్దెల చెరువు మల్లి, చెన్నకేశవులు, బంగి నాగ, బండి ఓబుళపతి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## జేవిఎం ఆర్డిటి పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



**తాడిమర్రి మేజర్ న్యూస్ :-** నారసింపల్లి గ్రామంలోని జేవిఎం ఆర్డిటి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందస్తు సంక్రాంతి సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయాలనే లక్ష్యంతో పాఠశాల ప్రాంగణంలో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు. ముగ్గుల పోటీలను విద్యార్థుల తరగతుల ఆధారంగా నాలుగు విభాగాలుగా నిర్వహించారు. 1, 2, 3 తరగతుల విద్యార్థులు సబ్ జూనియర్స్‌గా, 4, 5, 6 తరగతుల విద్యార్థులు జూనియర్స్‌గా, 6, 7, 8 తరగతుల విద్యార్థులు సీనియర్స్‌గా, 9, 10 తరగతుల విద్యార్థులు సూపర్ సీనియర్స్‌గా పాల్గొన్నారు. విద్యార్థినులు వేసిన రంగురంగుల ముగ్గులు పాఠశాల ప్రాంగణాన్ని పండుగ వాతావరణంతో నింపాయి. సంప్రదాయ రూపకల్పనలు, సంక్రాంతి ప్రత్యేకతను చాటే ప్రతీకలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జోసెఫ్ , నారసింపల్లి ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ రాజశేఖర్ ,పద్మావతి హాజరై విద్యార్థినులు రూపొందించిన ముగ్గులను వీక్షించారు. వారు ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ప్రశంసిస్తూ, మన సంస్కృతి సంప్రదాయాల పట్ల విద్యార్థులకు ఉన్న గౌరవాన్ని అభినందించారు. ముగ్గుల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ విశిష్టతను, తెలుగువారి ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాల గొప్పతనాన్ని వివరించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సంప్రదాయ విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జోసెఫ్ మాట్లాడుతూ, తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శమని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఐక్యతను, సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హజ్ యాత్ర పై అవగాహన కార్యక్రమం

### ఈనెల 11న నగరంలోని ఆయషా మసీదులో కార్యక్రమం

**అనంతపురం, మేజర్ న్యూస్:** జిల్లా నుంచి యాత్రకు వెళ్లే యాత్రికుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఈనెల 11న నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. హజ్ యాత్రలో పాటించాల్సిన నియమాల గురించి వివరిస్తూ పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని గుల్జర్పేట లో ఉన్న ఆయుషా మసీదులో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం జోహార్ నమాజ్ వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా మదరసాలో కార్యక్రమం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి మరిన్ని వివరాల కోసం 9494786622 నంబరు పై సంప్రదించాలని తెలిపారు.

## ఎమ్మెల్యే శ్రావణిశ్రీ ని సన్మానించిన దేగల కృష్ణమూర్తి

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ని రాష్ట్ర పంచాయితీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు దేగల నూతన సంవత్సరంలో నిర్వహించుకునే మొదటి పండుగ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది శింగనమల నియోజకవర్గంలోని రైతులు,ప్రజలు సుఖ, సంతోషాలతో ఆయురారోగ్యలతో గడపాలని మంచి పంటలు పండి రైతన్నలు మంచి దిగుబడి రావాలని ఆదేవుడిని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నిట్టూరు శివాజీ ,బండి ఎర్రిస్వామి, కొయ్యగూర పెద్దన్న,దేగల హరీష్, చాకలి శంకర్ ,ఫీల్డ్ అసిస్టెంట్ దేగల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



## ఐదో రోజు కొనసాగిన క్రికెట్ టోర్నమెంట్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని యస్వీ డిగ్రీ,పిజి కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్కెయూ ఇంటర్ కాలేజిట్ క్రికెట్ టోర్నమెంట్ లో ఐదవ రోజులో భాగంగా ఆర్డీటీ మైదానంలో గురువారం ఉదయం జరిగిన ఆర్ట్స్ కళాశాల మరియు యస్.యస్.బి.యన్ డిగ్రీ కళాశాల మధ్య జరిగిన పోరులో యస్.యస్.బి.యన్ డిగ్రీ కళాశాల జట్టు అత్యుత్తమ ఆటతీరుతో ఆర్ట్స్ కళాశాల జట్టును ఓడించి 8 పరుగుల తేడాతో విజేతగా నిలిచింది. ఇందులో వర్షిత్ 27 బంతులకు గాను 32 పరుగులు సాధించారు. అలాగే విగ్నేష్ 25 బంతులకు గాను 37 పరుగులు సాధించారు. ఎస్వీ డిగ్రీ కళాశాల మరియు ఎస్ ఎస్ జి ఎస్. గుంతకల్లు మధ్య జరిగిన పోరులో ఎస్ ఎస్ జి ఎస్ అత్యుత్తమ ఆటతీరుతో ఎస్వీ డిగ్రీ కళాశాల ను ఓడించి 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇందులో అల్మాస్ రాజా 28 బంతులకు గాను 25 పరుగులు సాధించారు. ఎజాజ్. 44 బంతులకు గాను 36 పరుగులు సాధించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ స్పోర్ట్స్ బోర్డు ఎస్కెయూ డా.బి.జెస్సీ,కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ ఏవో.ఏ.శ్రీనాథ్ ఫిజికల్ డైరెక్టర్లు యం.శ్రీనివాసులు నాయక్,యం.రామ్మోహన్,బి.ఆనంద్,శ్రీరామ్,జయరాం,నరసింహాచారి , క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎత్తైన జల నిల్వ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ



**పరిగి మేజర్ న్యూస్:** పరిగి మండలం కోడిగేనహల్లి ఎస్సీ కాలనీలో శుక్రవారం మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు శుక్రవారం ఓవర్ హెడ్ ట్యాంక్ భూమిపూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తెలుగు యువత జిల్లా ప్రధానకార్యదర్శి ప్రవీణ్ రెడ్డి ఆర్ డబ్ల్యూఎస్ ఇంజనీర్ ప్రత్యూష కన్వీనర్ ఎస్ఎన్ గోవింద్ రెడ్డి ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు బాలాజీ సోమప్ప సంజీవరాయప్ప నాయకులు కార్యకర్తలు బూత్ ఇంచార్జు స్టోర్ డీలర్లు టీడీపీ నాయకులు పాల్గొన్నారు

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని లక్ష్యంతో ఎస్టీయూ రూపొందించిన స్టడీ మెటీరియల్ ను శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తూర్పు నడింపల్లి నందు ఎస్ టి యు సంఘం నాయకులు విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటిన మంచి మార్కులు సాధించాలని తెలిపారు. సబ్జెక్ట్ నిపుణులతో బ్లూప్రింట్ ఆధారంగా రూపొందించిన స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగకరమైన తెలిపారు. ఉపాధ్యాయులకు సర్వీస్ చేస్తూ మంచి పేరు సంపాదించిన ఎస్టి యు సంఘం, సేవా భావంతో పిల్లలకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించడం ఆనందించదగ్గ పరిణామమని అందుకే ఆ సంఘ నాయకులు పాఠశాల తరఫున అభినందిస్తున్నామని తెలిపారు. ఈ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకుని పబ్లిక్ పరీక్షల్లో ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రామాంజినేయులు, మురళి,మాధవాచారి, జయ ప్రతాప్, మహేశ్వర్ రెడ్డి, ఆనంద్, మోహన్, రాణా ప్రతాప్, నజారుద్దీన్, సీతారత్నం, సుహాసిని, శశికళ తదితరులు పాల్గొన్నారు

### అక్షయ ఈటెక్ స్కూల్లో అంబరాన్నంటిన

# సంక్రాంతి సంబరాలు

**చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అమోఘం**

**పాల్గొన్న కరస్పాండెంట్ సుదర్శన్, ప్రిన్సిపాల్ భవాని**

**రామగిరి:( మేజర్ న్యూస్):** మండలంలోని పేరూరు గ్రామంలోని అక్షయ ఈటెక్ స్కూల్ లో సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. సంప్రదాయాలకు ప్రతిబింబంగా పాఠశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణం సంతరించుకుంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ముందస్తు సంక్రాంతి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

**ముగిసిన వేడుకల విశేషాలు:** ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన జానపద నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. హరిదాసు కీర్తనలు, గొబ్బెమ్మలు, భోగి మంటల వంటి ఘట్టాలతో పాఠశాల ప్రాంగణం గ్రామీణ వాతావరణాన్ని తలపించింది. చిన్నారులు వేసిన నాట్యాలను పాఠశాల కరస్పాండెంట్ సుదర్శన్, ప్రిన్సిపాల్ భవాని దంపతులు ఆసక్తిగా తిలకించి, విద్యార్థులను అభినందించారు.



**యాజమాన్యం సందేశం:** ఈ సందర్భంగా కరస్పాండెంట్ సుదర్శన్ మాట్లాడుతూ.. నేటి తరం విద్యార్థులకు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించేందుకే ఇలాంటి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ భవాని మాట్లాడుతూ పండుగలు మన మధ్య ఐక్యతను పెంచుతాయని, విద్యార్థులు చదువుతో పాటు మన ఆచారాలను కూడా గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు మెగా ఉచిత వైద్య శిబిరం



**తాడిమర్రి మేజర్ న్యూస్ :-** విద్యార్థినీ, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తరపున తాడిమర్రి మండలం నారసింపల్లి గ్రామంలోని జేవిఎం ఆర్డిటి ఇంగ్లీష్ మీడియం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరానికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం. హరిత నాయకత్వం వహించగా, పీహెచ్ఎన్ కె. లక్ష్మదేవి సమన్వయంతో వైద్య సేవలు అందించబడాయి. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓవో ఉరుకుందప్ప, ఎం.పి.హెచ్.ఎస్ జె. రాంకుమార్, ఎం.పి.హెచ్.ఎ జానకిరామ్ హర్షవర్ధన్ పాల్గొని శిబిరాన్ని పర్యవేక్షంచారు. తాడిమర్రి మండలంలోని ఎంఎల్హెచ్పీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షల నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో విద్యార్థులకు బీపీ, షుగర్, కంటి పరీక్షలు, రక్తహీనత (అనీమియా), మధుమేహం తదితర ఆరోగ్య సమస్యలకు సంబంధించిన విభిన్న వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి వైద్య సలహాలు, పోషకాహార సూచనలు అందించడంతో పాటు, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. వైద్య అధికారులు మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటేనే వారు విద్యలో మెరుగైన ఫలితాలు సాధించగలరని తెలిపారు. ప్రారంభ దశలోనే ఆరోగ్య సమస్యలను గుర్తించడం ద్వారా భవిష్యత్తులో తీవ్ర సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సి. హరి, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ప్రభుత్వ వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మెగా ఉచిత వైద్య శిబిరం విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ దిశగా ప్రభుత్వం చేపట్టిన అభినందనీయమైన కార్యక్రమంగా నిలిచిందని స్థానికులు ప్రశంసించారు.




## ఎస్ టి యు పదవతరగతి స్టడీ మెటీరియల్ పంపిణీ..

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** ఎస్ టి యు పదవ తరగతి స్టడీ మెటీరియల్ పంపిణీ పదవ తరగతిలో మెరుగైన మార్కులు సాధించడానికి ఎస్ టి యు రాష్ట్ర అకడమిక్ కమిటీ రూపొందించిన పదవ తరగతి విద్యార్థుల కోసం స్టడీ మెటీరియల్ ను నేతాజీ నగరపాలక ఉన్నత పాఠశాల నందు దాత అనురాధ సహకారంతో శుక్రవారం 65 మంది విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ రావు, ఎస్ టి యు నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రకాష్ రావు, ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ ఫణి భూషణ్ మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు 100 శాతం మార్కులు సాధించడానికి నిష్ణాతులచే తయారు చేయబడిన ఈ మెటీరియల్ చక్కగా ఉపయోగపడుతుందని, విద్యార్థులు ఈ మెటీరియల్ ను ఉపయోగించుకుని ఉత్తమ ఫలితాలతో రాష్ట్రంలోనే 10వ తరగతి ఉత్తీర్ణతలో ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు. కార్యక్రమంలో నేతాజీ నగరపాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రకాష్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ ఫణి భూషణ్, మురళీకృష్ణ నాగభూషణం నాయుడు, వన్నూరప్ప,సంజప్ప, మల్లికార్జున,ప్రభాకర్, ఉపాధ్యాయులు ఆదినారాయణ, లక్ష్మ, సాయప్ప, లక్ష్మనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలలో ఎమ్మెల్యే ఫోటో ఏర్పాటు సంతోషకరం..దండు సతీష్



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం తరిమెల,కల్లుమడి గ్రామపంచాయితీ సచివాలయాలకు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఫోటో ని శింగనమల మార్కెట్ యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు కుమారుడు టిడిపి యువ నాయకుడు దండు సతీష్ రాయల్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి సచివాలయంలోను ఎమ్మెల్యే ఫోటో పెట్టడం చాలా సంతోషకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ నూతన డైరీలు, క్యాలెండర్లు ఆవిష్కరించిన మండల విద్యాశాఖ అధికారులు మహమ్మద్ గౌస్, సాయి కృష్ణ




**కూడేరు మేజర్ న్యూస్:-** మండల కేంద్రంలోని ఎమ్మార్సీ సెంటర్ నందు శనివారం యుటిఎఫ్ నూతన డైరీలు క్యాలెండర్లను ఆవిష్కరించిన మండల విద్యాశాఖ అధికారులు మహమ్మద్ గౌస్, సాయి కృష్ణ, ఈ సందర్భంగా యూటీఎఫ్ అధ్యక్షులు సిద్ధన్న మాట్లాడుతూ.. పెండింగ్ డి ఏ లు, ఐ ఆర్ 30% పి ఆర్ సి కమిషన్ వెంటనే నియమించాలని, బోధనేతర పనులు తగ్గించ్చాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్, ఉపాధ్యాయుల సమస్యల పైన రాజి లేని పోరాటం చేస్తుంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిద్దన్న, దస్తగిరి, చంద్రశేఖర్, సంపత్ కుమార్, నారాయణ, కృష్ణప్రసాద్ మొదలైన ఉపాధ్యాయులు పాలొగొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

**– డీఎంఏకు ఏపీ ఎంఈఎఫ్ నాయకుల విజ్ఞప్తి**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గురువారం అమరావతిలోని డిఎంఏ కు ఏపీఎంఈఎఫ్ నాయకులు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డీఎంఏతో మున్సిపల్ కార్మికుల సమస్యలు, రావలసిన బకాయిలు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఈ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమీ ఉదయ్ కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షులు ఈదలముడి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మన్నల అజయ్ , ప్రధాన కార్యదర్శి బందెల రవికుమార్, సోమయ్య, శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

### ఒంగోలు జాతి ఎడ్లు, పాడితో

# మాకు ప్రత్యేక అనుబంధం..

**– ఎమ్మెల్యే పరిటాల సునీత**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఒంగోలు జాతి ఎడ్లు, పాడితో మా కుటుంబానికి ప్రత్యేకమైన అనుబంధం ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం సమీపంలోని ఆకుతోటపల్లి వద్ద పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో 3రోజులుగా సాగుతున్న మేలు జాతి లేగ దూడల ప్రదర్శన, జిల్లాస్థాయి పాల దిగుబడి పోటీలను ఆమె అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మనారాయణతో కలసి వీక్షంచారు. ముందుగా ఎమ్మెల్యే సునీతకు, అంబికా లక్ష్మనారాయణకి స్థానికులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. రంగు రంగుల ముగ్గుల వేసి.. ఎమ్మెల్యేకి, ఎంపికి స్వాగతం పలికారు. అనంతరం అక్కడ ప్రదర్శనలను తిలకించారు, ఆవులు, దూడలు, గేదలను చూస్తూ తన పాత రోజులను గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాత ఎంపీ అంబికా లక్ష్మనారాయణతో పాటు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. రాయలసీమ జిల్లాల్లోనే మొట్టమొదటిసారిగా జిల్లాస్థాయి పాల పోటీలను అనంత పాలధార పేరుతో ఆకుతోటపల్లి నిర్వహించారు. ఈనెల 7, 8 తేదీల్లో పాల పోటీలు అలాగే శుక్రవారం ఉచిత గర్భకోస వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన ఏర్పాటు చేశారు. పాల పోటీలో పాల్గొనే పశువులని మూడు విభాగాలుగా విభజించి మొదటి బహుమతి రూ.15వేలు, 2వ బహుమతి రూ.10వేలు 3వ బహుమతి రూ.5వేల రూపాయలుగా నిర్ణయించారు. విజేతలను బహుమతులు ప్రధానం చేసిన అనంతరం ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ వెంకటాపురంలోని తమ నివాసంలో ఒంగోలు జాతి ఎడ్లు ఉండేవని.. వాటితో నా భర్త పరిటాల రవితో పాటు మాకుటుంబానికి ప్రత్యేకమైన అనుబంధం ఉండేదన్నారు. అప్పట్లో గేదెలు, ఆవులు కూడా చాలా ఉండేవన్నారు. రోజుకు 70 లీటర్ల పాలు ఉత్పత్తి చేసే వారమని గుర్తు చేసుకున్నారు. ఇలాంటి కార్యక్రమం రాప్తాడు నియోజకవర్గంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని.. దీని వలన పాడి రైతులలో పోటీ తత్వం పెరిగి మెరుగైన పశుపోషణ పట్ల ఉత్సాహం చూపిస్తారన్నారు. గతంలో రాష్ట్రస్థాయి పోటీలు మండపేటలో నిర్వహించినప్పుడు ఒక బర్రె 22 లీటర్ల పాల దిగుబడితో రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి సంపాదిస్తే.. ఈసారి అనంతపురం జిల్లా పాల పోటీలలో గేదె 24 లీటర్ల పాల దిగుబడి సాధించి మొదటి స్థానంలో నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అయితే ప్రతి పాడి రైతు తమ పశువులకు కచ్చితంగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. ఒక్కోసారి అనుకోని సంఘటన ఏదైనా జరిగితే నష్టపోకుండా ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. పాల దిగుబడిలో శింగనమల మండలం చక్రాయపేటకు చెందిన మధుసూదన్ అతని భార్య సాఫ్ట్ వేర్ ఉద్యోగాన్ని వదులుకొని వచ్చి పాడిలో విజయం సాధించారన్నారు. ఇలాంటి వారు నేటి తరం యువ రైతులకు ఆదర్శంగా నిలుస్తారన్నారు. చదువుకున్న వారంతా ఉద్యోగాలంటూ వెళ్లిపోవడం ఓ వైపు ఆనందంగా ఉన్నా.. చదువుకున్నప్పటికీ వ్యవసాయం, పాడిని యువత మరవకూడదని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## కానిస్టేబుల్ కు 25వేలు ఆర్థిక సాయం

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కానిస్టేబుల్ రమేష్ కు మహిళా క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం చేశారు. గత కొన్ని నెలలుగా కానిస్టేబుల్ రమేష్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ విషయం మహిళా క్లబ్స్ దృష్టికి రావడంతో వారు వెంటనే స్పందించి రూ. 25వేలుశుక్రవారం రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డికి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు టి సంజీవరెడ్డి, ట్రెజరర్ లక్ష్మనారాయణ రెడ్డి నాగేశ్వర్ రెడ్డి, రాజా నాయుడు, మహమ్మద్ రఫీ, అనురాధ, లక్ష్మ పాల్గొన్నారు.



# ఉత్తమ రైతుగా అతావుల

## వైవి మల్లారెడ్డి చేతులు మీదుగా ప్రశంసాపత్రం

**కుందుర్పి(మేజర్ న్యూస్)** ప్రకృతివ్యవసాయంలో ఆదర్శ రైతుగా ఆపిలేపల్లి అతావులకు ప్రశంసపత్రం దక్కింది.అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలో వ్యవసాయ సాగులో అండగా నిలబడిన యాక్షన్ పెట్రా ఏకాలజీ ఆధ్వర్యంలో అభ్యుదయ రైతులకు ప్రశంస పత్రాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగింది. కళ్యాణదుర్గం నియోజకవర్గం నుండి ఐదు మంది అభ్యుదయ రైతులను ఎంపిక చేయగా అందులో కుందుర్పి మండలానికి ముగ్గురు అభ్యుదయ రైతులు ఎంపిక అయ్యారు.మండల పరిధిలోని అప్పిలేపల్లి గ్రామానికి చెందిన రైతు అతావుల్లా వైవి మల్లారెడ్డి చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అత్యంత వెనుకబడి కరువు కోరలో చిక్కుకున్న జిల్లా ఆపిలేపల్లి రైతులకు గత15 సంవత్సరాలుగా అండగా నిలిచిందన్నారు 15 సంవత్సరాల క్రితం ఏకాలజీ ఆధ్వర్యంలో 100ఎకరాలో మెట్టరైతులు పరస్పరం సహాయసంఘం మరో 60 ఎకరాల్లో భంభం బాబా సేవాసమితి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంతో ఫైవ్ లేయర్ పంటసాగు చేయడం



జరిగిందన్నారు. అందులో భాగంగా మామిడి,జామ, సీతాఫలం,నేరేడు పంటలను పెడుతూ అంతర్ పంటలను పెట్టడం జరిగిందన్నారు. నీటి శాతం తక్కువగా ఉండి ఇబ్బందులు పడుతున్న తాము కేవలం సేంద్రియ ఎరువులతో పండ్లతోటల పండించడమే తమకు జీవనాధారంగా మారిందన్నారు.సేంద్రియ ఎరువులతో పండ్ల తోటలు సాగు చేస్తూ తమ కుటుంబాలను పోషించుకునేందుకు సహాయ సహకారాలు అందిస్తున్న ఏకాలజీ సంస్థకు వైవిమల్లారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఏంటిఎల్ నారాయణస్వామి స్థానిక ఏకాలజీ సిబ్బంది పాల్గొన్నారు.





# రసవత్తరంగా సాగుతున్న జెసి క్రికెట్ టోర్నమెంట్ సీజన్- 4

## - క్రీడలను తిలకించిన ఎమ్మెల్యే జేసీ, మున్సిపల్ చైర్మన్




**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జెసి క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 4 రసవత్రంగా సాగుతుంది. మూడవ రోజు శుక్రవారం ఐదు టీమ్ లు పాల్గొన్నట్లు కమిటీ సభ్యులు కందన్, విజయ్ కుమార్ తెలిపారు. మొదటి మ్యాచ్ కౌన్సిలర్ రేష్మ పర్వీన్ టాస్ వేసి ప్రారంభించారు. మొదటి మ్యాచ్ ప్రొఫెషనల్ లెవెన్ వర్సెస్ వెంకటన్న లయన్స్ మధ్య జరిగింది. టాస్ గెలిచిన వెంకటన్నలయన్స్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ప్రొఫెషనల్ జట్టు నిర్ణీత 8 ఓవర్లలో 93 పరుగులు సాధించింది.జట్టులోని మహేంద్ర 24 బంతుల్లో ఐదు సిక్స్ లు రెండు బౌండరీల తో 55 పరుగులు సాధించాడు. 94 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన వెంకటన్న లయన్స్ జట్టు నిర్ణీత 8 ఓవర్లలో 61 పరుగులు మాత్రమే సాధించి 32 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. జట్టులోని అమృత్ రెండు ఓవర్లో కేవలం 9 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్ల సాధించాడు.అలాగే రెండవ మ్యాచ్ మెజిస్టిక్ హిట్టర్స్ వర్సెస్ లవన్ స్పోర్ట్స్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన మెజిస్టిక్ హీటర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత 8 ఓవర్లో 55 పరుగులు మాత్రమే సాధించింది. 56 పరుగుల విజయ లక్ష్యంతో దిగిన లవన్ స్పోర్ట్స్ జట్టు 6.3 ఓవర్లలో విజయాన్ని సాధించింది. అలాగే మూడో మ్యాచ్లో ఆల్ఫాలెవెన్ వర్సెస్ రఘు లెవెన్ జట్ల మధ్య జరిగింది. మొదట టాస్ గెలిచిన రఘు లెవెన్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేపట్టిన ఆల్ఫా లెవెన్ జట్టు నిర్ణయిత 8 ఓవర్లలో 69 పరుగులు మాత్రమే సాధించింది. 70 పరుగుల విజయ లక్ష్యంతో బర్లోకి దిగిన రఘు లెవెన్ జట్టు నాలుగు ఓవర్లలోనే విజయాన్ని సాధించింది. నాలుగో మ్యాచ్ జూటూరు వర్సెస్ యాడికి లెవెన్ జట్ల మధ్య జరిగింది.టాస్ గెలిచిన జూటూరు జట్టు మొదట బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత 8 ఓవర్లలో 65 పరుగులు సాధించింది. 66 పరుగుల విజయ లక్ష్యంతో బర్లోకి దిగిన యాడికి లెవెన్ జట్టు 61 పరుగులు మాత్రమే సాధించి విజయానికి నాలుగు పరుగుల దూరంలో నిలిచి ఓటమి పాలైంది. ఈ మ్యాచ్లో అద్భుతంగా బ్యాటింగ్ మరియు బౌలింగ్ చేసిన శాషవాలి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలవడం జరిగింది. అలాగే చివరి మ్యాచ్ ఎర్రగుంటపల్లి వర్సెస్ సాయి 11 పెద్దవడుగూరు జట్ల మధ్య జరిగింది.మొదట టాస్ గెలిచిన ఎర్రగుంటపల్లి జట్టు బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత 8 ఓవర్లలో 43 పరుగులు మాత్రమే సాధించింది. 44 పరుగులు విజయ లక్ష్యంతో బర్లోకి దిగిన సాయి లెవెన్ పెద్దవడుగూరు జట్టు ఆరు ఓవర్లలోనే విజయాన్ని సాధించింది. జరుగుతున్న ఈ పోటీలను మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, కౌన్సిలర్లు మరియు పట్టణ ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున తిలకించారు.

# టిడిపి కార్యకర్త మృతికి నివాళులర్పించిన దండు శ్రీనివాసులు

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం కల్లుమడి గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి కార్యకర్త చిన్నకృష్ణ కుమారుడు పత్ర సురేష్ విద్యుత్ షాక్ తో మృతి చెందగా విషయం తెలుసుకున్న శింగనమల నియోజకవర్గ మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు వారి కుటుంబాన్ని పరామర్శించి అనంతరం సురేష్ భౌతికయానికి పూలమాలలు వేసి నివాలర్పించారు.ఈ సందర్భంగా దండు శ్రీనివాసులు మాట్లాడుతూ టిడిపి కార్యకర్తల కుటుంబాలకు అండగా వుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అనిల్ కుమార్ యాదవ్,కల్లుమడి ఆయకట్టు చైర్మన్ ఓబుళ రాజు,టిడిపి సీనియర్ నాయకులు ఓబిరెడ్డి, దాసరి గంగాధర్,నాయకులు శశిధర్ నాయుడు, సుధాకర్ నాయుడు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బెస్త నారాయణ స్వామి,ఎంపీటీసీ నల్లప్ప,నరసప్ప



మల్లికార్జున, చలమయ్య, రంగస్వామి, మల్లేష్, సునీల్, రాజు, కంబగిరి,కుళ్లాయప్ప,గవ్వల సురేష్, గవ్వల శంకర, శేఖరప్ప నాగేంద్ర, మల్లి, పెద్ద క్రిష్ట, తరిమెల బూత్ కన్వినర్ కుమార్, దండు రామదాస్ తదితరులు పాల్గొన్నారు.



# " రైల్వేమంత్రి నుండి జాతీయ ఉత్తమ రైల్వే వర్కషాప్ పురస్కారాన్ని అందుకున్న సి ఆర్ ఎస్ ....."

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** జాతీయ ఉత్తమ రైల్వే వర్క్ షాప్ గా ఎంపికైన రాయలసీమలోని దక్షణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, తిరుపతి క్యారేజీ రిపేర్ వర్క్ షాప్ (సి ఆర్ ఎస్) తరపున జిఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, సి డబ్ల్యూఎం యస్.శ్రీనివాస్ లకు కేంద్ర రైల్వే శాఖామంత్రి అశ్వినీ వైష్ణవ్ జాతీయ ఉత్తమ రైల్వే వర్క్ షాప్ పురస్కార షీల్డును అందజేశారు.
జాతీయ స్థాయిలో 2025 సంవత్సరానికిగాను ఉత్తమ రైల్వే వర్క్ షాప్ గా సి ఆర్ ఎస్ ఎంపికైన విషయం" సూర్య " పాఠకులకు తెలిసిందే. భారతీయ రైల్వే 70వ వారోత్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా మొత్తం 26 ఉత్తమ పురస్కారాలను రైల్వేశాఖ ప్రకటించగా,ఇందులో తిరుపతి రైల్వే క్యారేజి రిపేర్ షాప్ (సి ఆర్ ఎస్) ఉండటం విశేషం. న్యూఢిల్లీలో శుక్రవారం జరిగిన 70వ రైల్వే వారోత్సవాల కార్యక్రమంలో రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్, సహాయ మంత్రి సోమన్నలు దక్షణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, తిరుపతి సి ఆర్ ఎస్ చీఫ్ వర్క్ షాప్ మేనేజర్ యస్. శ్రీనివాస్ లకు ప్రతిష్అంటాత్మకమైన ఈ జాతీయ ఉత్తమ పురస్కారాన్ని అందజేశారు.
వీరితోపాటు దక్షణ మధ్య రైల్వేకి చెందిన మరో ఏడుగురు రైల్వే సిబ్బందికి " అతి విశిష్ట రైల్ సేవ " జాతీయ ఉత్తమ వ్యక్తిగత అవార్డులను రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ నుంచి జాతీయ పురస్కారాలను అందుకున్నారు.

# నిధుల దుర్వినియోగంపై గుంతకల్ మండలం నెలగొండ పంచాయతీ సర్పంచ్‌కు షోకాజు నోటీసు



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** అనంతపురం జిల్లా గుంతకల్ మండలం నెలగొండ గ్రామ పంచాయతీలో 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాల్లో నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లుగా జిల్లా పంచాయతీ అధికారి ప్రాథమిక విచారణ లో గుర్తించారు. గ్రీవెన్స్ లో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు జనవరి 7న నిర్వహించిన తనిఖీలో 15వ ఆర్థిక సంఘం నిధులను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా డ్రా చేసినట్లు ప్రాథమిక విచారణ లో గుర్తించారు. గ్రామ పంచాయతీ తీర్మానాలు, విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ఆమోదం లేకుండానే ఈ నిధులను సర్పంచ్ పాటిల్ భాగ్యమ్మ తన భర్త పాటిల్ జయరామి రెడ్డికి చెల్లింపులు చేసినట్లు తనిఖీలో వెల్లడైంది. ఈ అక్రమాలపై 7 రోజుల్లోగా స్వయంగా హాజరై వ్రాతపూర్వక వివరణ ఇవ్వాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా పంచాయతీ అధికారి టీ.నాగరాజ నాయుడు సర్పంచ్‌ను ఆదేశించారు.

# కొల్లాపూర్ మహాలక్ష్మి ఆలయంలో కుంకుమార్చన

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** అనంతపురం హెచ్. ఎల్ . సి. కాలనీలోని కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో శుక్రవారం సాయంత్రం భగవతి కరుణామయి విజయేశ్వరి దేవి అమ్మ ఆశీస్సులతో లలితా పరమేశ్వరి దేవి కోటి కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లలితా పరమేశ్వరి దేవి కోటి కుంకుమార్చన, భజన, పల్లకి సేవ కార్యక్రమంలో భక్తులందరూ భక్తి శ్రద్ధలతో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## వలసలో వక్క తోటలో
# రైతులకు విజ్ఞాన యాత్రలు

**అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 09:** మండల పరిధిలోని వలస గ్రామంలో వ్యవసాయ సంచాలకులు కృష్ణ మీనన్ మరియు స్థానిక మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ ఆధ్వర్యంలో పెనుగొండ డివిజన్ మరియు మడకశిర డివిజన్లకు సంబంధించిన రైతు సోదరులకు వక్క తోట, తమలపాకు పంటలపై విజ్ఞాన యాత్రల కార్యక్రమం జరిగింది. వలస గ్రామంలోని శివ రుద్రప్ప రైతు పొలం నందు రైతులకు ఒక్క పంట తమలపాకు అలాగే మిరియాలు పంటలపై వాటి సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప అలాగే మడకశిర సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణ మీనన్ మాట్లాడుతూ వక్క పంటలో వచ్చే లోటుపాట్లను అలాగే ఏ విధంగా సేంద్రియ వ్యవసాయం చేయాలి అనే విషయాలను రైతులకు క్షణ్ణంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మడకశిర




డివిజన్ సంబంధించిన వ్యవసాయ సిబ్బందితోపాటు రైతులు అలాగే పెనుగొండ డివిజన్ కు సంబంధించిన వ్యవసాయ సిబ్బందితో పాటు రైతులు రైతు సేవ కేంద్రాల అధికారులు సేంద్రీయ వ్యవసాయ సిబ్బంది(జెడిఎన్ఎఫ్) పాల్గొనడం జరిగింది.

## నూతన ఎస్సై వలిభాష బాధ్యత స్వీకరణ



**అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 09:** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు సబ్ ఇన్స్పెక్టర్ గా ఎస్.కె వలి భాష శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ఎన్ పి కుంట నుంచి బదిలీపై అమరాపురానికి వచ్చినట్లు ఎస్సై వలిబాష తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, మట్కా, పేకాట, అక్రమ మద్యం, గంజాయి, డ్రగ్స్ తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సాధించడమే కాకుండా కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని అందుకు మండలంలోని ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నూతన ఎస్సైకి స్థానిక పోలీస్ సిబ్బంది స్వాగతం పలికి ఆహ్వానించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ ఇషాక్ బాషా వి ఆర్ కు బదిలీపై వెళ్లారు.




## కుంచిటిగా శ్రీగిరి ట్రస్ట్ ఆధ్వర్యంలో
# నూతన కమిటీ ఎన్నిక

### – హాజరైన రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మనారాయణ

**మడకశిర, మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని కర్ణాటక రాష్ట్రం మధుగిరి తాలూకా హొసకెరా సమీపంలోని శ్రీ లక్ష్మదేవి దేవస్థానం ఆవరణంలో శుక్రవారం మధుగిరి నియోజకవర్గ కుంచటిగా శ్రీ గిరి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీ హనుమంత నాథ స్వామీజీ అధ్యక్షతన నూతన కమిటీ ఎన్నిక అదే విధంగా నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మనారాయణ, మధుగిరి, సిరా కుంచిటిగా సంఘం అధ్యక్షులు, నరసిగౌడ్, రాజశేఖర్ లు హాజరయ్యారు.అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన చైర్మన్ లక్ష్మనారాయణకు వారు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కుంచిటిగా వక్కలిగ ల సమస్యలు పైన శ్రీ హనుమంత స్వామీజీ సుదీర్ఘ ఉపన్యాసం అందించారు. ఈ కార్యక్రమానికి మధుగిరి నియోజకవర్గంలోని కుంచిటిగా వక్కలిగ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 37

## ఆర్.జి.పల్లి చింతతోపు బహిరంగ వేలంపాట

**అగళి మేజర్ న్యూస్:** 2025–26 సంవత్సరానికి సంబంధించి మండలంలోని రాగే లింగనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చింత చెట్ల ఫలసాయానికి ఈనెల 13వ తేదీ మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట మధ్యలో బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో పద్మ, పంచాయతీ కార్యదర్శి రాజు నాయక్, గ్రామ సర్పంచ్ సన్నమ్మ రంగప్ప తెలియజేశారు. వేలం పాటలో పాల్గొనదలచినవారు ముందుగా 5000 రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాల్సి ఉంటుందని వారు తెలిపారు. వేలం పాట పాడు వారందరూ తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తమ వెంట తీసుకురావాలన్నారు. వేలంపాట దక్కించుకున్న వారు వేలం పాట పాడిన రోజు సాయంత్రం ఐదు గంటల లోపు పాట పాడిన మొత్తం డబ్బులను గ్రామ పంచాయతీకి చెల్లించాల్సి ఉంటుందని వారు తెలిపారు.

## 25 గొర్రెలు అపహరణ



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** పెద్దవడుగూరు గ్రామానికి చెందిన అనే వ్యక్తివి గొర్రెలను అపహరించారు. ఈ సందర్భంగా బాధితుడు నెటికల్ రామంజి మాట్లాడుతూ రాత్రి ఒకటిన్నర గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి 25 గొర్రెలను అపహరించినట్లు వాటి విలువ సుమారు 3 లక్షల వరకు నష్టపోయినట్టు బాధితుడు తెలియజేశాడు. ఈ విషయంపై బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలియజేశారు.

## ఉపాధ్యాయులకు ఇచ్చిన షోకాజ్ నోటీసులు వెంటనే ఉపసరించుకోవాలి

### ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ డిమాండ్...



**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా నందు 441 మంది ఉపాధ్యాయులకు ఇచ్చిన సోకాజ్ నోటీసులు వెంటనే ఉపసంహరించుకోవాలనీ ఎస్ టి యు నాయకులు డిమాండ్ చేశారు. సత్యసాయి జిల్లాలో 441మంది ఉపాధ్యాయులకు సాంకేతిక లోపాల మధ్య జనవరిలో ఏడో తేదీన ఫేషియల్ అటెండెన్స్ సాయంత్రం అవుట్ టైం వేయలేదని నోటీసులు జారీ చేసి సంజాయిసి కోరడం అత్యంత బాధాకరమని జారీ చేసిన నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ మెంబర్ను సన్మానించిన ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది



**చిలమత్తూరు మేజర్ న్యూస్:** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల ప్రకారం హిందూపురం జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ సహకారం తో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ మెంబెర్ హెచ్ డి ఎస్ గా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి చిలమత్తూరు మండలం కోడూరు ఏ వి రమణ నేడు హిందూపురం ప్రభుత్వ హాస్పిటల్ లో వారి ఛాంబర్ నందు విధులకు హాజరు అయినా సందర్భంగా సూపరేంటెడ్ అన్నపూర్ణ , డాక్టర్ చరణ్ , హాస్పిటల్ లో ఉన్నటువంటి సిబ్బంది కి చిరు సన్మానం చేయడం జరిగింది. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి హిందూపురం ప్రభుత్వం హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ మెంబెర్ చిలమత్తూరు మండలం కోడూరు రమణ మాట్లాడుతూ నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని నా శక్తి మేరకు హాస్పిటల్ మరియు రోగుల బాగు కోసం తోడ్పాడుతాను అని హామీ ఇచ్చారు .ఈ సందర్భంగా హాస్పిటల్ డాక్టర్స్, జనసేన నాయకులు హాస్పిటల్ సిబ్బంది వారికీ సన్మానం చేసి హార్థిక శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు మిత్రులు పాల్గొన్నారు.

## ఏపీ ఎస్పీడీసీఎల్ జోనల్ ఇంజనీర్ గా సంపత్ కుమార్ పదోన్నతి పొందడం హర్షనీయం

### – ఎస్సీ, ఎస్టీ ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ రవి రాజ్ ఆధ్వర్యంలో సన్మానం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఏపీ ఎస్పీడీసీఎల్ రాయలసీమ జోనల్ తొమ్మిది జిల్లాలు కు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా నియమించబడిన కొమ్ము సంపత్ కుమార్ ను ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముకుందాపురం రవిరాజా ఆధ్వర్యంలో దళిత సంఘాల నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. దళిత సామాజిక వర్గానికి చెందిన కొమ్ము సంపత్ కుమార్ భవిష్యత్తులో మరింత ఉన్నత బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నేరమెట్ల ఎల్లన్న , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్న ఆంజనేయులు, టిడిపి హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతి నిధి పాలచర్ల ముత్యాలు, ఆంధ్ర



ప్రదేశ్ పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బంగి ఓబుళపతి, ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్రశేఖర్, అనంతపురం జిల్లా నాయకులు పెద్దరాజు, గోపాల్ జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి విజ్ఞాన్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం మూడవ రోడ్డు సాయి విజ్ఞాన్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ పండుగ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు ఎం.పి శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. లావణ్యరామ్, పండగ యొక్క గొప్పతనాన్ని, సంక్రాంతి విశిష్టతను, రైతుల పండుగగా మనం ఎందుకు జరుపుకుంటామో అనేది, పిల్లలకు మన సంస్కృతి సాంప్రదాయాలను ఎలా గౌరవించాలో తెలియజేశారు. పిల్లలందరూ సాంప్రదాయక దుస్తులతో పాటు సీతారాములు రాధాకృష్ణులు, సత్యభామ, గోపిక, గోదాదేవి.. రంగనాథులుగా, హరిదాసులు పాడిపంటలు పండించే రైతులుగా అలంకరించుకొని రావడం మరింత అందాన్ని చేకూర్చింది. నాలుగు రోజులుగా జరుపుకునే



భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ పండగలను పిల్లలందరూ ఆటపాటలతో భోగిమంటలు, ముగ్గులు, భోగి పళ్ళు, హరిదాసు గంగిరెద్దులతో కొత్త కాంతిని అందించారు. చివరిగా పిల్లల తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని పూజ చేసి ప్రసాదాలు స్వీకరించి హర్షం వ్యక్తం చేస్తూ సాయి విజ్ఞాన్ పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.

## చాందిని మసీద్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో షాదీ తోఫా కార్యక్రమం

**అనంతపురం, మేజర్ న్యూస్:** పేద ముస్లిం కుటుంబంకు మద్దతుగా, చాందిని మసీద్ ట్రస్టు సభ్యులు, హాజీ మునీర్ నేతృత్వంలో సుమారు 300 మంది వ్యక్తుల భోజనాలకు సరిపడ్డ కిరాణా సామాగ్రిని అందించారు. పేద ముస్లింల శుభకార్యాలకు మరియు వారి కష్ట సమయంలో అన్ని విధాలుగా చాందిని మసీదు ట్రస్ట్ ఆదుకుంటుందని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గత కొన్ని సంవత్సరాల నుంచి అనంతపురం నగరంలో తమ ట్రస్ట్ సేవా కార్యక్రమాలతో చేయూతను అందిస్తోందని తెలిపారు. ముస్లింలకు ఆర్థికంగా వెనుకబడిన వారికి తమ ట్రస్ట్ సహాయ సహకారాలను అందిస్తోందని తెలిపారు. పేద ముస్లిం కుటుంబాలలోని వివాహానికి షాదీ తోఫాను అందించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ సలాం మాము, ట్రస్ట్ సభ్యులు సాధిక్ భాయ్, అలీషేర్ ఇసాక్



(కార్పొరేటర్), షబ్బీర్ (5వ రోడ్), సిరాజ్ భాయ్ (క్యాషియర్), షబ్బీర్ (6వ రోడ్), షేక్షవలి, అలీషేర్ అస్లాం, సమీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

# అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో ముగ్గుల పోటీలు..

## లాయర్ పద్మజా చేతులు మీదుగా బహుమతులు అందజేత..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో సాంస్కృతిక కమిటీ మహిళా సాధికారకర కమిటీ ఆద్వర్యంలో సంక్రాంతి పండుగ సంబరాలలో భాగంగా ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని వివిధ రకాల థీమ్స్ పై రంగురంగుల ముగ్గులు వేశారని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా జి. పద్మజ, సీనియర్ అడ్వకేట్ విచ్చేసారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కుటాల శ్రీనివాసులు తెలియజేశారు. ముఖ్య అతిధి పద్మజ ఉత్తమ ముగ్గులను ఎంపిక చేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత, సంప్రదాయం పట్ల అవగాహన పెంపొందుతుందన్నారు.
ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ అనంత రాముడు మాట్లాడుతూ.. భారత దేశంలో ముగ్గులకు ఒక ప్రత్యేక స్థానం ఉందని, దీనిని సాంప్రదాయ కళగా పేర్కొంటారని తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఏటా కళాశాలలో పండుగ వాతావరణంలో రంగోలీ పోటీ లను నిర్వహించడం




జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు కళా నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ భహుమతులు, ప్రోత్సాహిక బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ రమేష్ నాయుడు, రమాదేవి, సరళ, నైపుణ్యాభివృద్ధి సంచాలకులు డాక్టర్ సురేంద్ర నాయుడు, విభాగాధిపతులు, ఆద్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వేణు విద్యా విహార్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు

## విజేతలకు బహుమతులను ప్రదానం చేసిన కరస్పాండెంట్ వేణు గోపాల్



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్** హిందూపురం పట్టణంలోని స్థానిక వేణు విద్యా విహార్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాల సందర్భంగా విద్యార్థిలకు ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంతో పాల్గొన్నారు.వివిధ రంగులతో రంగురంగుల రథ ముగ్గులు, పూల ముగ్గులు, వివిధ ఆకారాల ముగ్గులు వేసి చూపరుల మనసులను ఆకర్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి అంటే సరదాల పండు అని భోగి మంటలు, రంగవల్లులు, హరి దాసు, పిండి వంటలు, వ్యవసాయం, ధార్మికం,సాంప్రదాయాలు కలగలుపు అన్నారు. పోటీలో గెలిచిన విద్యార్థులకు కరస్పాండెంట్ వేణు గోపాల్ బహుమతులు ప్రదానం చేశారు.

# నిర్లక్ష్యనికి బలవుతున్న నిండు ప్రాణాలు

## హైవే అధికారుల వైఫల్యం- కాంట్రాక్టర్ తాత్కాలిక పనుల దారుణం

**పరిగి మేజర్ న్యూస్ :** హైవే అథరిటీ అధికారుల నిర్లక్ష్యం మరోసారి నిండు ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టింది. కొడికొండ--సిరా జాతీయ రహదారి (హైవే 544) పరిగి మండలం ఊటుకూరు సమీపంలోని బ్రిడ్జిపై ఏర్పడిన రెండు భారీ రంధ్రాన్ని కేవలం తాత్కాలిక మరమ్మత్తులతో మూసివేసి చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్ దారుణం, అధికారుల అలసత్వం కలసి గురువారం రాత్రి ఘోర ప్రమాదానికి కారణమయ్యాయి. మరమ్మత్తుల సమయంలో ఏర్పాటు చేసిన బారికేడ్లు రాత్రివేళ ప్రయాణిస్తున్న కారుకు ప్రమాదం తప్పలేదు. ముందస్తు హెచ్చరికలు లేకపోవడం, రిఫ్లెక్టర్లు--బారికేడ్లు కనిపించకపోవడంతో కారు అదుపు తప్పి బ్రిడ్జిపై ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడి ఆసుపత్రికి తరలించబడ్డారు. ప్రమాద స్థలాన్ని చూసిన స్థానికులు ఇది ప్రమాదం కాదూ అధికారుల నిర్లక్ష్యనికి ప్రత్యక్ష ఉదాహరణ అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తాత్కాలిక పనులతో బాధ్యత నుంచి తప్పించుకోవాలని చూసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాల్సిన హైవే అథరిటీ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని విమర్శలు



వెల్లువెత్తుతున్నాయి. రహదారి భద్రత అంటే ప్రాణాలతో చెలగాటమా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా హైవే అథరిటీ అధికారులు మేల్కొని కొడికొండ--సిరా హైవే మొత్తాన్ని నాణ్యత ప్రమాణాలతో సమగ్రంగా పరిశీలించి, ప్రమాదాలకు కారణమైన అధికారులపై, కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మరో ప్రాణం పోయే వరకు అధికారులు వేచి చూస్తారా? అన్న ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఇప్పుడు హైవే అధికారులదే .

# పూలకుంట గ్రామంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**హిందూపురం మేజర్ న్యూస్:-** రూరల్ మండల పరిధిలోని పూలకుంట గ్రామములో సర్పంచ్ ఎస్.మంజునాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గుల పోటీలు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం ఎంతో అంగరంగ వైభవముగా జరిగిందని సర్పంచ్ మంజునాథ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత సలహాదారులు డాక్టర్ సురేంద్ర హాజరయ్యారని తెలిపారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి కాన్సిలేషన్ బహుమతులు అందించడం జరిగిందని తెలిపారు.మొదటి బహుమతి గా ప్రత్యూష కు రూ.5000, రెండవ బహుమతి గా మైత్రి కు రూ.3000, మూడవ బహుమతి గా హారిక కు రూ.2000, బహుమతులు అందించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో పలుచోట్ల మొక్కల నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో రూరల్ మండలం టిడిపి కన్వీనర్ రాము ,వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బెవినహళ్లి ఆనందకుమార్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆదినారాయణ, టిడిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు శివశంకర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ నారాయణరెడ్డి, టిడిపి నాయకులు కే. రామాంజనేయులు, రామకృష్ణారెడ్డి, నాగిరెడ్డి, ఆదినారాయణ, గంగాధర్, శ్రీనివాసులు, జబీవుల, రమేష్ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రతి చేతికి పని - ప్రతి పొలానికి సాగునీరు లక్ష్యం: గంగలకుంట గోపాల్ రెడ్డి

**తాడిమర్రి మేజర్ న్యూస్ :-** మండల కేంద్రంలోని విలేకరుల భవనంలో శుక్రవారం ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జి గంగలకుంట గోపాల్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రైతుల సంక్షమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని, అదే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.ప్రతి చేతికి పని, ప్రతి పొలానికి సాగునీరు అందించడమే వైద్య విద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ యొక్క ప్రధాన ద్యేయమని గంగలకుంట గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా పీఏబీఆర్ కుడి కాలువ ద్వారా చివరి చెరువు వరకు సాగునీరు అందించి నింపాలన్నది మంత్రి సత్య కుమార్ దృఢసంకల్పమని అన్నారు.అయితే పీఏబీఆర్ కుడి కాలువ మార్గమధ్యంలో గేట్ల మరమ్మతులు సాంకేతిక కారణాల వల్ల జరుగుతున్నాయని, దాంతో నీటి విడుదలకు కొంత సమయం పడుతోందని తెలిపారు. ఈ అంశంపై అనవసర రసాభాసలకు తావివ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.హంద్రీనీవా ప్రాజెక్ట్‌లోని నీటిని పీఏబీఆర్‌కు అనుసంధానించి తాడిమర్రి అగ్రహారం, బత్తలపల్లి చెరువులకు అర్ధ టీఎంసీ నీరు అందేలా మంత్రి సత్య కుమార్ యాదవ్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ దిశగా అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.ధర్మవరం



నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా సత్య కుమార్ యాదవ్ నిరంతరం కృషి చేస్తున్నారని, రైతులకు ఆయన నిజమైన వరంగా నిలుస్తున్నారని గోపాల్ రెడ్డి కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకంలో గతంలో 100 రోజులు ఉన్న పని దినాలను 150 రోజులకు పెంచిన ఘనత మోడీ ప్రభుత్వానిదేనని అన్నారు. తాడిమర్రి మండలానికి సంబంధించి సుమారు రూ.40 కోట్ల వ్యయంతో నీటి సంరక్షణ పథకం అమలు చేయడానికి మంత్రి సత్య కుమార్ యాదవ్ కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే మండలానికి ఒక మోడల్ స్కూల్ మంజూరు చేయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇందులో భాగంగా కేజీబీవీలో రూ.1 కోటి 60 లక్షల వ్యయంతో విద్యార్థినుల కోసం డార్మిటరీ నిర్మాణం జరుగుతోందని వెల్లడించారు.భవిష్యత్తులో పీఏబీఆర్ కాలువ వెడల్పు పెంపు కోసం కూడా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ విధంగా రైతులు, ప్రజల సంక్షమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్‌పై వ్యక్తిగత విమర్శలకు తావివ్వకుండా, అందరూ కలిసి అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు దూది జయ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీటీఎఫ్ మరియు యుటిఎఫ్ క్యాలెండర్‌ల ఆవిష్కరణ

**అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 09:** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ( ఏపీటీఎఫ్) రూపొందించిన డైరీ, మరియు క్యాలెండర్లను శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో రామారావు అలాగే జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు రత్నమ్మ కె నరసింహమూర్తి చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు ఎన్ హనుమంతరాయప్ప, ప్రధాన కార్యదర్శి బి అశోక్ వారు మాట్లాడుతూ, పదవ తరగతికి సంబంధించి వందరోజులు కార్యక్రమాన్ని శెలవు రోజులు మినహించాలని, 12 వ పిఆర్సి తక్షణమే అమలు చేయాలని, ఉపాద్యాయుల ఆర్థిక బిల్లులు, పెండింగ్ లో ఉన్న ఆర్జిత శెలవుల బిల్లును మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల తేదేపా ప్రధాన కార్యదర్శి నాగరాజు, సింగల్ విండూ డైరెక్టర్ దాదు, ఏపీటీఎఫ్ -2026 క్యాలెండర్లను ఆవిష్కరింప కార్యక్రమంలో పాల్గొన్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ నాయకులు సీ. తిప్పేస్వామి, గోవిందప్ప, డి.లింగప్ప, సేవేనాయక్, గంగప్ప, జే. కృష్ణమూర్తి, యస్. మంజునాథ్, కె. రఘువీర్, ఆర్. తిప్పేస్వామి, ఈశ్వరప్ప తదితరులు పాల్గోన్నారు.




# 18న ఖమ్మంలో సిపిఐ శత జయంతి ముగింపు ఉత్సవాలకు తరలి రండి

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి .మల్లికార్జున

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఈనెల 18న ఖమ్మం నగరంలో జరిగే సిపిఐ శత వసంతాల ముగింపు బహిరంగ సభ వేడుకలను జయప్రదం చేయాలని అనంతపురం రూరల్ మండల సమితి ఆధ్వర్యంలో అక్కంపల్లి పంచాయతీలోని ఐదుకల్లు సదాశివాన్ కాలనీలో ప్రజల వద్ద నిధి వసూలు, ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా శ్రీ మల్లికార్జున హాజరై మాట్లాడుతూ.. భారత గడ్డపై సిపిఐ కి వందేళ్లు నిండి 101 సంవత్సరం లో అడుగు పెట్టడం గొప్ప శుభపరిణామం అని, జనవరి 18వ తేదీన ఖమ్మం నగరంలో సిపిఐ శత వసంతాల ముగింపు సభ వసంతాలు జరుగుతున్నాయని భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిస్తూ ఏర్పడిన సిపిఐ స్వాతంత్ర పోరాటంలో అనేకమంది నాయకులు ప్రాణాలర్పించడం జరిగిందని సమసమాజ స్థాపనే ధ్యేయంగా కార్మిక రాజ్యం కావాలని అందరికీ కూడా సమానంగా చెందాలని




అనేకమైన పోరాటాలకు పిలుపునివ్వడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా రాప్తాడు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజలు కార్యకర్తలు తరలి రావాలని మల్లికార్జున పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామకృష్ణ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమేష్ సిపిఐ అనంతపురం రూరల్ మండల కార్యదర్శి జి.నరేష్, మండల సహాయ కార్యదర్శి జి. దుర్గాప్రసాద్, సిపిఐ సీనియర్ నాయకులు కె.పోతులయ్య, నియోజకవర్గ నాయకులు జి. శ్రీకాంత్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి జి శారద,అనంతపురం మండల నాయకులు కే నారాయణస్వామి, ఐజినగర్ కుల్లాయప్ప, నాగభూషణ, జీవీ వెంకటేష్, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యకార్మికులపై అన్యాయం

### -- ప్రభుత్వ ఉత్తర్వులు వెంటనే అమలు చేయాలి
### – బీఎస్పీ ఇన్చార్జ్ ధర్మవరం సాకే వినయ్ కుమార్



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: పరిశుద్ధ కార్మికులపై జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు అమలు చేయాలని బిఎస్పి ధర్మవరం ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్ పేర్కొన్నారు. కొత్తచెరువు లోని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని పారిశుధ్య కార్మికుల సమస్యలపై జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సూర్యనారాయణ తో పాటు ధర్మవరం లేబర్ డిపార్ట్మెంట్ నరేష్ కి కూడా బహుజన్ సమాజ్ పార్టీ తరఫున వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు సాకే విజయ్, సాకే హరి, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి, తాడిమర్రి, ధర్మవరం, ముదిగుబ్బ మండలాల్లో గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు రోజూ వీధులు ఊడ్చడం, డ్రైనేజీలు శుభ్రం చేయడం, చెత్త సేకరణ వంటి పూర్తి స్థాయి శారీరక పనులు చేస్తున్నప్పటికీ వారికి కేవలం ఆరు వేల రూపాయలే వేతనంగా చెల్లించడం తీవ్ర అన్యాయమని బీఎస్పీ నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 57 తేదీ 13.02.2024. కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ భారత మిషన్ మార్గదర్శకాలు మరియు పారిశుధ్య కార్మికులకు సంబంధించిన సర్క్యులర్లు స్పష్టంగా ఉన్నప్పటికీ వాటిని అమలు చేయకపోవడం విచారకరమని తెలిపారు. పారిశుధ్య కార్మికులను గ్రీన్ అంబాసిడర్లు అని పేరు మార్చి వేతనాలు తగ్గించడం జరుగుతోందని, అయితే గ్రీన్ అంబాసిడర్లు కేవలం ప్రచారకర్తలే తప్ప వారితో శారీరక పారిశుధ్య పనులు చేయించకూడదని ప్రభుత్వ ఉత్తర్వులు స్పష్టంగా పేర్కొంటున్నాయని గుర్తు చేశారు. అయినప్పటికీ అదే పనులు చేయిస్తూ కొనసాగించడం కార్మికులను మోసం చేయడమే కాకుండా ప్రభుత్వ ఉత్తర్వుల చుట్టూ ఉల్లంఘనగా అభివర్ణించారు.పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులందరూ ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారే కావడం వల్ల ఈ నిర్లక్ష్యం కేవలం పరిపాలనా వైఫల్యం కాకుండా సామాజిక వివక్ష కింద కూడా వస్తుందని బీఎస్పీ నేతలు స్పష్టం చేశారు.కావున లేబర్ కమిషన్ అధికారులు తక్షణమే స్పందించి నాలుగు మండలాల ఎంపీడీవోలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, పారిశుధ్య పనులు చేస్తున్న వారిని కార్మికులుగానే గుర్తించాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు మరియు సర్క్యులర్ల ప్రకారం వేతనాలు కచ్చితంగా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని బీఎస్పీ ఇన్చార్జ్ ధర్మవరం సాకే వినయ్ కుమార్ డిమాండ్ చేశారు.



## భాష్యం పాఠశాలలో సంక్రాంతి వేడుకలు

హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్: హిందూపురం లోని భాష్యం పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం సంక్రాంతి పండుగను చైర్మన్ రామకృష్ణ , వైస్ చైర్మన్ హనుమంత రావు, జెడ్ ఈ ఓ రవి వర్మ ఆదేశాలతో ఘనంగా జరుపుకున్నారు,విద్యార్థులు సాంప్రదాయ సంస్కృతిని ఆవిష్కరించుకున్నారు. భోగి మంటలు, హరిదాసు కీర్తనలు, రంగవల్లులు, చిత్రలేఖన పోటీలతో కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భోగి మంటలను ఉత్సాహంతో విద్యార్థులు వెలిగించి పండుగ శుభాకాంక్షలు తెలిపుకున్నారు. సాంప్రదాయ వేషధారణల్లో నాట్య, సంగీత కార్యక్రమాలు జరిగాయి. పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర సగర వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ దాళవటం మణిప్రియ పాల్గొన్నారు, ఆమెతో పాటు ప్రిన్సిపల్స్ అశోక్ కుమార్, హెచ్ ఎం దీపిక కార్యక్రమాలను ప్రారంభించి సంక్రాంతి ప్రాముఖ్యత, సాంప్రదాయాలు గురించి వివరించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# వేలంగిని మాత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



హిందూపురం మేజర్ న్యూస్:- తెలుగు సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా తెలుగు పండుగలలో భోగి, సంక్రాంతి పండుగలు ముఖ్యమైనవి. ప్రాచీన నాగరికత లలో ప్రస్తుతం యువత తెలుగు పండుగల ప్రాముఖ్యత లను తెలుసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదనీ, హిందూపురం పట్టణంలోని మేలాపురం లోగల వేలంగి మాత విద్యాలయ లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేరుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేరి స్వరూపా రాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని ,విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో అమ్మాయిలు చీరకట్టులతో,అబ్బాయిలు పంచలు కట్టుకొని పై వస్త్రాలను ధరించి. సంక్రాంతి పండుగ ఈ రోజే అన్న విధంగా ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ముఖ్యఅతిథిగా బాల యేసు కళాశాలల కరస్పాండెంట్ శౌరి రెడ్డి పండుగ వేడుకలను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండగ తెలుగు ప్రజలజీవితాల్లో వెలుగులునింపాలని విద్యార్థుల జీవితాలు నూతన కాంతులుగా విరబూయాలని ఆకాంక్షంచారు. సూర్యుడు మకర రాశి లోకి ప్రవేశించే సమయంలో జరుపుకునే ఉత్సవాల్లో భాగంగా నిర్వహించుకుని భోగి, సంక్రాంతి ,కనుమ పండుగల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు ,తెలుగు సాంప్రదాయాలను పరిరక్షంచుకోవాల్సిన బాధ్యత భావిభారత పౌరులైన విద్యార్థులపై ఉన్నదని తెలియజేశారు,పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో నింపారు, బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభా వికాస్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్ పట్టణంలోని కసాపురం రోడ్డులో ఉన్నటువంటి ప్రతిభా వికాస్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సిబ్బంది పాఠశాలలో రంగు రంగులతో ముగ్గులు వేసి ముస్తాబు చేశారు. అనేకమంది విద్యార్థిని విద్యార్థులు గోదాదేవి, హరిదాసు, తెలుగు సాంప్రదాయ దుస్తులతోను, వివిధ వేషధారణలో వచ్చి అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ సెల్ అధ్యక్షురాలు, ఆ పాఠశాల ట్రెజరరీ పత్తి హిమబిందు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పండుగలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, తెలుగుదనం ఉట్టిపడేలా ముస్తాబు అయ్యి అనేకమంది విద్యార్థులు రావడం చాలా సంతోషమని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ ముఖ్యమని, సమయాన్ని వృధా చేయకుండా చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశులు, సెక్రెటరీ జీ.వి రామన్న, హెచ్ఎం భువన్ కుమార్, పాఠశాల టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి సందర్భంగా

# వ్యాసరచన పోటీలు




పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ స్వామి వివేకానంద జయంతి వేడుకలు సందర్భంగా పుట్టపర్తి లోని ట్రిబుల్ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు వేసిన వ్యాసరచన పోటీలను శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లా యువ జన అధ్యక్షులు బిల్లు కుళ్ళాయప్ప యాదవ్ అధ్యక్షతన పుట్టపర్తి పట్టణంలోని ట్రిబుల్ ఎస్ ఇంగ్లీష్ మీడియం కళాశాలలో ఈ వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల కరస్పాండెంట్ పేదరాసు సుబ్రమణ్యం జిల్లా అధికార ప్రతినిధి జ్యోతిప్రసాద్, పాల్గొనీ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 12న స్వామి వివేకానంద 164 వ జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం ప్రతి ఏటా నిర్వహించడం జరుగుతుందని ప్రపంచంలోని అతి గొప్ప సంస్కృతి మన భారతదేశానిదని, మహిళలను, మాతృమూర్తిని, , తాగు నీరిచ్చే నదులకు గంగ, యమున, సరస్వతి, నర్మద అంటూ మహిళల పేర్లు పెట్టాం. సీతారాములు, రాధాకృష్ణులు అంటూ దేవుళ్ళ పేర్లలోనూ ముందుగా దేవతల పేర్లే వచ్చేలా పిలుస్తాం. మన సంస్కృతి గురించి, మన దేశ ఖ్యాతి గురించి 1893లో షికాగోలో జరిగిన సర్వమత సమ్మేళనంలో ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద. 'సోదర సోదరీమణులారా' అంటూ ఆరోజు వివేకానందుడు చేసిన ప్రసంగం చరిత్రాత్మకం. లేవండి, లక్ష్యం నిర్దేశించుకోండి, దాన్ని సాధించేవరకు విశ్రమించకండి' అని చెప్పిన వివేకానందుడు యువతకు ఎంతో ప్రేరణ, మార్గదర్శకుడు. ప్రస్తుత యువత కూడా లక్ష్యన్ని నిర్దేశించుకొని, దాన్ని సాధించేందుకు ప్రయత్నించాలి. దీనికోసం ప్రభుత్వం నుంచి ఎన్నో పథకాలు రూపంలో సాయం అందుతోంది. స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా వంటివి ఉన్నాయి. ఉద్యోగ సాధన, ఉపాధి కల్పనతో పాటు సామాజిక బాధ్యత, సామాజిక సేవ కూడా యువత అలవర్చుకోవాలనీ. అనవసర విషయాలకు ప్రాధాన్యం ఇవ్వకూడదనీ. పుట్టపర్తి పట్టణాన్ని సుందరంగా మార్చడంలో విద్యార్థులు తమ వంతు పాత్ర పోషించాలి. అలాగే బాగా చదువుకొని ఉన్నతంగా స్థిరపడాలి. తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి, దేశానికి మంచిపేరు తేవాలని తెలియజేశారు. వ్యాసరచన పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రమేష్ బాబు పట్టణ ప్రధాన కార్యదర్శి లక్ష్మనారాయణ సత్యమయ్య, జిల్లా కార్యదర్శిలు హరీష్, నరేష్, కార్తీక్, కాచర్ల హరీష్, రామంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ విద్యా సాధనకై పోరాడుదాం

### పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్




గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : అమరవీరుల స్ఫూర్తితో శాస్త్రీయ విద్యాసాధనకై విద్యార్థులు పోరాడాలని, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్ పిలుపునిచ్చారు. గుంతకల్ పట్టణంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో శుక్రవారం డివిజన్ స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి సురేష్, రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్ పీ డీ ఎస్ యూ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు దేశవ్యాప్తంగా 52 సంవత్సరాలుగా పీడీఎస్ యూ రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో పీడీఎస్ యూ ఏర్పడిందని తెలిపారు. జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, రంగవల్లి లాంటి విద్యార్థుల అమరవీరులు అయ్యారని గుర్తు చేశారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్యా కాసాయికరణ, ప్రైవేటీకరణ చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థను ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్పుతుందని తెలిపారు. ఈ నూతన కమిటీ అధ్యక్షులుగా అఖిల్, ప్రధాన కార్యదర్శిగా వినోద్, ఉపాధ్యక్షులుగా మధు, సహాయ కార్యదర్శిగా భరత్, కోశాధికారిగా రోహిత్ తోపాటు 18 మంది సభ్యులతో నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగింది.



## శ్రీవాణి స్కూల్లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

తలుపుల, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని శ్రీవాణి విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం పాఠశాల డైరెక్టర్ చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. నూతన సంవత్సరంలో మొట్ట మొదటిగా వచ్చే పండగ సంక్రాంతి అని, తెలుగును ఒట్టి పడే పండగ సంక్రాంతి అని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో పాఠశాలలో ముగ్గులు ఏర్పాటు చేశారు. విద్యార్థులు హరిదాసు నాటకం పలువురికి ఆకట్టుకుంది సంక్రాంతి సందర్భంగా పాఠశాలలకు సెలవులు ఉండడంతో ముందు గానే పాఠశాలలో ఉత్సవాలు నిర్వహించారు డైరెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.